

జ్యోతి
03-1984
మార్చి 84
రూ.4/-
అత్యధికంగా కొని చదవబడుతున్న ఏకైక తెలుగు మాసపత్రిక

స్థాపకుడు
వి.వి. రాఘవయ్య

జ్యోతి

మేనేజింగ్ ఎడిటర్
లీలావతి రాఘవయ్య

సంపుటి 22 | మార్చి 84 | సంచిక 2

ఇదీ వరస...

ఈ నెల నవలానుబంధం

మాతృత్వం

'స్నేహానంద్'

జ్యోతి. పి.బి.నెం. 1824, హైదరాబాద్-20. ఫోన్. 61180

ప్రతి గృహిణీ తన కలాటి ఓ అన్నయ్య ఉంటే బాగుణ్ణు అనుకుంటుంది.

ప్రతీ యువకుడూ తన కలాటి ఓ స్నేహితుడుంటే బాగుణ్ణు అనుకుంటాడు.

ప్రతీ కన్నెపిల్ల తనకాబాహువుల మధ్య రక్షణ దొరికితే బావుణ్ణు అనుకుంటుంది.

కానీ లోకం మొత్తం కలిసి హోల్ సేల్‌గా అతనికిచ్చిన బిరుదు మాత్రం

రాక్షసుడు

సీరియల్ నవల

యండమూరి వీరేంద్రనాథ్

వచ్చే సంచికనుంచీ ప్రారంభం



హ్యూమరాలజీ-13 మమ్మి ఎంతగానో నవ్వించింది. కొందరు కొద్దిపాటి క్రికెట్ తెలిసినా అంతా తమకే తెలిసినట్లు వాగుతుంటారు. అలాంటివారికి ఇది చక్కని కనువిప్పు. ఈనెల జయదేవ్, చంద్ర, బాబు, మల్లిక్‌ల కార్టూన్లు బాగా హాస్యాన్ని చిందించాయి. "పద బంధ ప్రహేళిక" కు ఇదే మా సుస్వాగతం.

యు. విజయశేఖర్ రెడ్డి,
హైద్రాబాదు-38.


ఫిబ్రవరి జ్యోతి సంచిక ముఖచిత్రం బ్రహ్మాండంగా వున్నది. పాలిట్రిక్స్, పెడర్థాలు చాలా బాగున్నవి. పాఠకలోకాన్ని ఉర్రూతలూగించి, మంత్రముగ్ధులను చేస్తున్న హ్యూమరాలజీ 13 మా ఇంటిల్లిపాదినీ ఆకర్షించింది. కార్టూన్స్ సింప్లీ సూపర్బ్. ఈనెల అనుబంధ నవలగా వెలువడిన 'ఆడబొమ్మ' మాకు నచ్చింది. కథలు కూడా బాగున్నవి.

పులపర్తి నాగవెంకట సత్యనారాయణ,
గొల్లపూడి.

ఎన్నికల రణరంగంలో ఈమధ్యనే చోటుచేసుకుని విలయతాండవం జేసిన 'టేప్' ల గోల 'పాలిట్రిక్స్' శీర్షికలో హాస్యం జోడించి మా కందించిన 'అరణ్య ఘోష్' అభినందనీయులు. 'క్రికెట్? క్రికెట్?," యర్రంశెట్టిశాయి గారు హ్యూమరాలజీ శీర్షికలో మా కందించారు. క్రికెట్ ఆట తెలియనివారు చుట్టూ అందరూ ఆ ఆటను గురించిన మాటలతో ఎంజాయ్ చేస్తూఉంటే, ఎటువంటి 'నరకం' అనుభవిస్తారో తెలియ చేసినా, ముగింపు మరీ ఉధృత ధోరణిలో ఉన్నది. మేనేజర్ ఒక్కసారి అలా మారిపోవడానికి, ఆ క్రికెట్ మాటలపై అసహ్యం కలగడానికి కారణం, కేవలం మన 'హీరో' కి ఆటను గురించి పూర్తిగా తెలియడమేనా? ఇది మినహాయించి క్రికెట్ అభిమానులమైన మాకు చదువుకోడానికి, మధ్యమధ్య నవ్వుకోడానికి అనువుగా ఉన్నది. ఈ సంచికలో ప్రారంభమయిన 'మీరే మంటారు' శీర్షిక వెరైటీగా ఉన్నది. 'శ్రీశ్రీ' తరువాత 'ఆరుద్ర' కలం చిందించబోతున్న 'పదబంధ ప్రహేళిక' కోసం ఆత్రుత.

మా(మీ) జ్యోతి సంస్థనుండి వెలువడనున్న 'పక్షపత్రిక' కు మా స్వాగతాంజలి. పురోగతి చెందాలని మా అభిలాష.

- తోట మురళీకృష్ణ, కృష్ణచైతన్య,
విజయవాడ-13.



'రైల్వే జంక్షన్'

'నువ్వు పిరికివాడివి' అంది తులసి కవ్వింపుగా కొన్నేళ్ళ క్రితం.
అప్పుడు మహీధర్ తల వంచుకున్నాడు సిగ్గుతో.

ఇప్పుడు, మళ్ళీ ఇన్నేళ్ళ తర్వాత అదే తులసి అదే కవ్వింపుతో ఒంటరిగా తారసిల్లింది. తను ధైర్యవంతుడినని ఋజువు చేయాలనుకున్నాడు మహీధర్. ఇంతలోనే సైక్లోన్ ముంచు కొచ్చింది. రైల్వే అధికారి అయిన మహీధర్ తులసిని ఇంట్లో వంటరిగా వదలి స్టేషన్‌కు పరుగెత్తక తప్పలేదు.

ఆ తరువాత— ఈ సంచికలో 105 పేజీలో ప్రారంభమైన

రైల్వే జంక్షన్

సస్పెన్స్ థ్రిల్లర్ చదవండి

అన్నట్టు ఈ సీరియల్ రచన శైలిని బట్టి రచయితని పోల్చుకోండి చూద్దాం!...
(అదీ మేము తెలియబరిచే లోపునే సుమా !)

శ్రీమతి సూర్యకాంతానికి ఘన సత్కారం

శ్రీ మురళీ కళా నిలయం సికింద్రాబాద్ వారు తమ 15వ వార్షికోత్సవ సందర్భాన హైదరబాద్ రవీంద్ర భారతిలో శ్రీమతి సూర్యకాంతానికి సన్మానం జరిపారు. వెండితెర ప్రముఖులెందరో వచ్చి డా॥ సి. నారాయణరెడ్డి అధ్యక్షతన సూర్యకాంతాన్ని ప్రశంసిస్తూ ప్రసంగించారు. సూర్యకాంతానికి 'హాస్యనటశిరోమణి' బిరుదు, మొమెంటోలు, పట్టుచీర, శాలువలు, పూలమాలల సత్కారంతో మహానందంగా జరిగింది. సెక్రటరీ శ్రీ ఎల్ వెంకటేశ్వర్లు, అధ్యక్షులు శ్రీ రాళ్లపల్లి సంస్థ విజయాలని వివరించారు. శ్రీ భరణి 'కృతజ్ఞత'లు తెలిపారు. శ్రీమతి సూర్యకాంతం తన సహజ నిర్మలత్వంతో ప్రసంగించి అందర్నిఆనంద పరిచారు. శ్రీ తల్లావఝ్ఝుల సుందరం దర్శకత్వాన శ్రీ తనికెళ్ల భరణి రచించిన "చల్ చల్ గుర్రం" అనే సరదా 'చలిగాలి మందు' కితకితల నాటిక చక్కగా ప్రదర్శించారు.



"ముక్కుపుడక" శతదినోత్సవం సందర్భంగా నిర్మాత శ్రీ గోషాల్ రెడ్డి పర్యవేక్షణలో లక్ష్మీ ఫిలింస్ శ్రీ లింగమూర్తిగారి నుంచి మొమెంటో అందుకుంటున్న కుమారి విజయశాంతి.

అడ్డ దారి

ఒక రాజుగారికి వేటాడ్డం అంటే ఎంతో ఇష్టం. అందుచేత చాలా ఖరీదైన వేట కుక్కను సంపాదించి, ఒకరోజు వేటకు తీసుకు వెళ్ళారు. అది మొదట పెద్దపులి వాసనను పసిగట్టి అది వెళ్ళిన త్రోవలో కొంత దూరంపోయి, ఆ తర్వాత నేల వాసన చూసి ఆ దారి విడచి వేరేదారి పట్టింది. ఇప్పుడు ఆ కుక్క పెద్దపులిని వెంబడించటం మాని దాని దారిలో అడ్డుగా పరుగెత్తిన జింకను వెంబడిస్తూంది. రాజుగారు ఏదో ఒకటి దొరుకుతుందనే ఆశతో కుక్కను వెంబడిస్తున్నారు. అది మళ్ళీ నేలను వాసన చూచి జింక వెళ్ళిన త్రోవలో అడ్డుగా పరుగెత్తిన కుందేలు వెళ్ళిన త్రోవను వెంబడించింది. తర్వాత ప్రక్కకు పోయి గట్టిగా మొరుగుతుంటే రాజుగారు అదేదో పెద్ద జంతువని ఎంతో జాగ్రత్తతో తుపాకి గురిపెట్టి వడి వడిగా నడచుకుంటూ వస్తే, అది అడవి పిల్లి.

మనలో చాలా మంది ఆ వేట కుక్కను పోలినవారే. ముందు ఎంతో ఆర్భాటంగా ఒక మంచి పనిని మొదలు పెట్టి క్రమంగా చేరవలసిన గమ్యం నుండి దూరంగా పోతూ వ్యర్థమైన విషయాల అన్వేషణలో పడి అడ్డుదారిలో సాగిపోతుంటాము.

చాలా మంది భక్తులు కూడా అంతే. ఇహలోక సంబంధమైన ఆకర్షణలో పడి, వాటిపై ఆసక్తి కలిగి మొదట అనుకొన్న గమ్యం నుండి చూస్తూ చూస్తూండగానే దూరమైపోతుంటారు. ఇలాంటి వారు పరలోక సంబంధమైన విషయాలకు దూరమై ఇహలోక ఆకర్షణలో మునిగిపోతారు.

ఉచితం !!	ఉచితం !!!
కరుణామయుడైన యేసుక్రీస్తు జీవిత చరిత్ర, మానవాళికి ఆయన అందించిన కమనీయ బోధలు తెలియజేసి, మనలను ఉత్తమ మార్గములో నడిపించే ఉపయోగకరమైన పుస్తకం ఉచితంగా కావాలనుకుంటే, ఈ రోజే మీ చిరునామా మాకు వ్రాయండి పోస్టు ఖర్చు మేమే భరించి ఉచితంగా పుస్తకం పంపుతాము.	డా॥ ఎన్. జాన్ డేవిడ్, పోస్టుబాక్సు నెం. 14, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా.

పాలిట్రిక్స్

అర్ధరాత్రి ఫోన్ మోగే సరికి లేచి ఫోన్‌దగ్గరకు ఒక్క దూకుదూకి నోట్ బుక్ పెన్నూ చేతిలోకి తీసుకుని ఫోన్ అందుకున్నాను.

ఎందుకంటే అర్ధరాత్రి ఫోన్‌కాల్స్ మా జర్నలిస్ట్‌లకు చాలా ముఖ్యమయినవి. అర్జెంటైన రాజకీయ ఆర్డినెన్స్‌లూ అర్ధరాత్రుళ్ళే రావడం మనదేశంలో ఆనవాయితీ కదా!

"నేను రాజేశ్వర్రావ్‌ని మాట్లాడుతున్నాను! రేపు పొద్దున్న తొమ్మిదింటికి మా ఇంటి దగ్గర కమ్యూనిటీ హాల్లో మా ఏరియా తెలుగదేశం వింగ్ మీటింగుంది. మీ న్యూస్‌పేపరు తరఫున నువ్వొవస్తే."

"సరే వస్తాన్లే"అన్నాను నిరుత్సాహంతో. ఇంకేదో ఆర్డినెన్స్ తాలూకూ ఫోన్‌కాల్ అని ఎంతో ఆశ పడ్డాను.

ఆమర్నాడు ఎలాగయితేనేం కమ్యూనిటీ హాల్ చేరుకున్నాను.

'మన పార్టీ అధికారంలోకొచ్చాక ప్రజలకేం చేసిందని చాలామంది అడుగుతున్నారు ఒకటేమిటి? ఎన్నో ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టామని నేను మనవి చేస్తున్నాను. పనికిరాని కార్పొరేషన్లు రద్దుచేశాం! కమిటీలు మూసివేశాం! గ్రామాధికారుల పదవులు రద్దు చేశాం! పంచాయితీరాజ్ రద్దుచేశాం! త్వరలో గవర్నర్ పదవులుకూడా రద్దు చేయబోతున్నాం! అయితే ఇంతటితో ఈ రద్దుల కార్యక్రమం ఆగకూడదు. ఈ విషయంలో మీరిచ్చే సూచనలననుసరించి భవిష్యత్తులోరద్దుల కార్యక్రమం జరుగుతుందని హామీఇస్తూ మీసూచనలు ఆహ్వానిస్తున్నాను-" అంటూ ఓ వ్యక్తి మనవి చేశాడు.

అందరూ రణగణ ధ్వనులతో చర్చలకు దిగారు.

ఓ పావుగంట తర్వాత నిశ్శబ్దం అయిపోయారు. మళ్ళీ ఒకతను లేచినిలబడ్డాడు.

"పోలీస్ డిపార్ట్‌మెంట్ రద్దు చేయాలి" అన్నాడతను కోపంగా.

"అవునూ! పోలీస్‌ని రద్దు చేయాలి! వెంటనే రద్దుచేయాలి" అంటూ జనంలో నుంచి కేకలు వినిపించినయ్.

నేను అదిరిపడి "పోలీస్‌ని రద్దుచేస్తే లా అండ్ ఆర్డర్ సంగతేమిటి?" అంటూ మా ఫ్రెండ్ నడిగాను.

"పోలీసులు ఉన్నా, ఇప్పుడు లా అండ్ ఆర్డర్ ఎక్కడేడ్చింది? దొంగతనాలు, దోపిడీలు–పోలీస్‌లే అమాయక ప్రజల్ని హింసించడం, స్త్రీలపై అత్యాచారాలు జరపడంలాంటివి యధేచ్ఛగా జరుగుతూంటే ఇంక–పోలీసెందుకు?"- నాకేం మాట్లాడాలో తెలీలేదు.

"ఐ. ఏ. ఎస్. ఆఫీసర్ల పదవులను రద్దు చేయాలి-" ఇంకెవరో అరచారు.

"అవును! వాళ్ళే లంచాలు తీసుకోవడం, రేప్‌లు చేయడం, ముసోరీ స్కూల్లో తోటి ఐ.ఏ.ఎస్. అమ్మాయిని బలాత్కరించ బోవడం- లాంటివి చేస్తున్నారు. ఇలాంటి ఐ.ఏ.ఎస్.లు ఉండడం కంటె ఊడడమే మంచిది!" అన్నారుకొందరు. ఆ తీర్మానం కూడా పాసయింది.

"కానీ ఐ. ఏ. ఎస్. ఆఫీసర్లు లేక పోతే మరి పరిపాలన ఎలా సాగుతుంది?"

అనుమానంగా అడిగాను మా ఫ్రెండ్‌ని.

"ఇప్పుడు వాళ్ళున్నా మాత్రం ఏం పరిపాలన సాగుతోందని? వాళ్ళ మీద కర్రప్షన్ కేసులు, బదిలీలు, బలవంతంగా శెలవు పెట్టించడాలు, వాళ్ళే భయపడి శెలవు తీసుకోవడాలూ, కేంద్రప్రభుత్వంలోకి పారిపోవడాలు– ఇలాంటిపరిస్థితిలో ఆ పదవులున్నా ఒకటే లేపోయినా ఒకటే-"

"మన రాష్ట్ర అసెంబ్లీని, ప్రజాప్రతినిధులు, మంత్రుల పదవులను రద్దు చేయాలి." ఎవరో అరచారు.

"అవును! రద్దు చేయాలి! అనవసరమైన ఖర్చు! బోలెడు టైమ్‌వేస్ట్."

నేను ఖంగారుగా మళ్ళీ మా ఫ్రెండ్ వేపు చూశాను.

"అవునయ్యా! ఆ మాట నిజమే! అసెంబ్లీ ఏం చేస్తూందిప్పుడు? ఎమ్మెల్యేలు, మంత్రులు ఏం చేస్తున్నారు? ఏమీలేదు! అసలు ఏం జరుగుతోందో కూడా ఎవరికీ ఏమీ తెలీదు. అందుకే పరస్పర విరుద్ధమయిన స్టేట్‌మెంట్లివ్వడం, ఒకరుచెప్పింది మరొకరు కాదనడం ఈ పరిస్థితిలో వీరందరూ ఎందుకు? ఒక్క ముఖ్య మంత్రిగారుచాలు."అన్నాడతను.

"సరే నేను వెళ్తాను–" అన్నాను అర్జంటుగా నిలబడి.

"ఎక్కడికి?"

"మా న్యూస్ పేపర్లుకూడా రద్దు కాకముందే– మా ఆఫీస్‌కెళ్ళాలి–" అన్నాను పరుగెడుతూ.

అరణ్యఘోష్

ఉత్తరాళ్ళు

పెమ్మరాజు సంధ్యారాణి

(కథామాలిక-1)

హైద్రాబాద్
14-10-80

గురువుగారూ ...

నేనెన్ని కథలు రాసినా తిరిగొచ్చేస్తున్నాయి. కారణం అర్థంకావడంలేదు అందుకని ఓ నాల్గు తిరిగొచ్చిన కథల్ని మీకు పంపుతున్నాను. వాటిని దిద్ది త్వరలోనే పంపుతారుకదూ! నన్నో రచయితగా తీర్చిదిద్దే బాధ్యత మీ భుజ స్కంధాలమీద పెడుతున్నాను.

మీ మిత్రుడు
కన్నుగవ్వ కనకారావు

హైద్రాబాద్
6-3-81

'రగిలేజ్వాల' సంపాదకులకు ...

నమస్కారాలు.

నా మొదటి కథ 'తీరని జ్వాల'ని ప్రచురించినందుకు కృతజ్ఞతలు. రచయిత కావాలనే తాపత్రయం నాది ఈనాటిది కాదు. ఏనాటిదో! అది మీ దయవల్ల ఈనాటికి తీరింది. మీనుండి నాకెప్పుడూ ఇటువంటి ప్రోత్సాహమే సదా లభించాలని కోరుతూ ....

కన్నుగవ్వ కనకారావు

విజయవాడ
7-10-82

ప్రముఖ రచయితగారికి -

దాదాపు సంవత్సరంనరనుండి పుంఖాను పుంఖాలుగా వస్తున్న మీ కథలన్నింటినీ వరుసబెట్టి చదువుతున్నాను. మీరు రాసిన కథలన్నీ ప్రచురణార్హతపొందితీరతాయి అనుకుంటున్నాను. ఎవరయినా రచయితగా నిలబడాలంటే కనీసం ఒక్క సంపాదకుడయినా ప్రోత్సాహాన్నివ్వాలి. మీరదృష్టవంతులు కాబట్టి మీకా ప్రోత్సాహం 'రగిలేజ్వాల' సంపాదకుడినుండి దొరికింది. కానీ నాకు ఏ సంపాదకుడి ప్రోత్సాహం లభించడంలేదు. అందుకని నా అభిమాన రచయిత్రైన మిమ్మల్ని ఆశ్రయిస్తున్నాను. నా కథ 'కన్నీటి కాలువ' మీకు పంపుతున్నాను. దిద్ది పంపారంటే మీరు సూచించిన పత్రికకి పంపుతాను. నన్ను రచయితగా తీర్చిదిద్ది పుణ్యం కట్టుకోండి.

- చంటి చంద్రశేఖర్

హైద్రాబాద్
12-10-82

ప్రముఖ దర్శకులు రంగనాథరావుగారికి

నమస్కారాలు.

'కన్నీటి కాలువ' అనే కథ సినాప్సిస్‌ని మీకు పంపుతున్నాను. ఇది మంచి సినిమా కథ. తప్పకుండా ప్రజాదరణ పొందుతుంది. కథా రచయితగా పేరుని సంపాదించుకున్న నన్ను సినీ రచయితగాకూడా చేస్తారని ఆశిస్తున్నాను.

పి.ఎస్.: మొదట కొన్నాళ్ళపాటు ఘోస్ట్ రైటర్‌గాకూడాపనిచేయగలవాడను

భవదీయుడు
కన్నుగవ్వ కనకారావు

✱

మేష్టారు : ఒకడు ఒక పనిని 20 రోజులలో చేస్తే అదే పనిని 15 మంది ఎన్ని రోజుల్లో చేస్తారు?

విద్యార్థి : ఇంతకీ ఆపని గవర్నమెంటుదా! ప్రైవేటుదా?

డి. సత్యమూర్తి, అమలాపురం.

కన్స్యూమర్ కష్టాలు

అట్టి చింపి వేస్తే ఏ మాస పత్రికయినాఒకటే అన్న అపవాదు తరుచుగా వినబడేది అదివరలో.

'జ్యోతి' ఆ అపవాదు కేవలం అపవాదే అని ఋజువు చేసేందుకు గాను ఇటీవల ఎంతో భిన్నత్వంతో రూపుదిద్దుకోవడం అనేక మంది పాఠకులు హర్షించారు.


ఏప్రిల్ సంచిక నుంచీ ప్రారంభించబోతున్న 'కన్స్యూమర్ కష్టాలు' కేవలం జ్యోతి పాఠకుల ఉపయోగం కోసం ఉద్దేశింపబడ్డ వేదిక ! మార్కెట్లో మనం వివిధ రకాలయిన వస్తువులు కొంటూంటాం. అయితే ఈ వస్తువులు కొన్న వెంటనే పాడయిపోవడం, లేక కొలతలు, తూకాల తేడాలు రావడం, లేకమరింకే అవకతవకలో జరిగినప్పుడు మనం ఏం చేయాలో తెలిని పరిస్తితిలో పడి పోతాం !

ఇదిగో ఈ మీ అసహాయ స్థితినే 'జ్యోతి' కి పూర్తి వివరాలతో తెలియ జేస్తే మేము ఆయా కంపెనీ, లేదా ఆయా ప్రభుత్వాధికారులకు గానీ తెలియ జేసి మీకు వారిసూచనలు సలహాలు అందేలా ఏర్పాటు చేసే వేదిక "కన్స్యూమర్ కష్టాలు."

ఈ వేదిక మీది ! ఉపయోగించుకోండి.

యర్రంశెట్టిశాయి హ్యూమరాలజీ... 14

ది బస్ జర్నీ



నేనూ, రెడ్డీ, శాయిరాం, గోపాల్రావ్-మా కాలనీ తాలూకా ఓ ఫ్రెండ్ తమ్ముడి పెళ్ళికని ఆ ఊరు వచ్చాం. పెళ్ళి బ్రహ్మాండంగా జరిగిపోయింది. పెళ్ళి అయిపోయిన తక్షణం మనం పెళ్ళి వారింటి నుంచి తిరుగు ముఖం పట్టటం చాలా ఆరోగ్యకరం అన్న విషయం అందరికీ అనుభవ పూర్వకంగా తెలుసు కదా!

ఒకవేళ ఏ కారణం చేతనయినా మనం వెంటనే పెళ్ళి వారిల్లు వదల్లేదను కోండి, వ్యవహారం చాలా తమాషాగా ఉంటుంది. వాళ్ళు కాసేపయాక మనని చూసి చిరునవ్వు నవ్వుతారు. పైకి అలా చిరునవ్వు లాగానే కనబడుతుంది గానీ నిజానికది ఎదుటి వాళ్ళను చిత్ర వధ చేసేందుకు ఉద్దేశించబడిన దన్న మాట!

సరే మనం కూడా చిరునవ్వు నవ్వుతాం. సరిగ్గా పదకొండు నిమిషాలాగి "హు" అంటారు వాళ్లు. అప్పుడు మనకేం చేయాలో తెలీదు కదా! అంచేత బయట ఎండవంక చూసి "ప్చ్" అంటాం.

"హమ్మయ్య! బంధువులంతా వెళ్ళిపోవడం ఇప్పటికి పూర్తయింది..." అంటారు వాళ్ళు మనను గుచ్చి గుచ్చి చూస్తూ.

మనం కాలెండరు వంక చూస్తూ "హబ్బ! నిన్నిపాటికి భలే సందడిగా ఉంది- అహ్హ హ్హ-"అంటాం.

"ఇక పనులన్నీ త్వర త్వరగా చేసుకోవాలి.." అంటారు వాళ్లు అద్దెకు తెచ్చిన షామియానాలు,కుర్చీలు చూస్తూ.

"అవునవును! నిజానికి పెళ్ళి ముందు కంటే పెళ్ళయాకే ఎక్కువ పని-" అంటాం మనం.

"బంధువులు నిలవుండిపోతే ఒకటే హడావుడి! ఊపిరి సలపదు-"అంటారు వాళ్ళు

"అవును! మా పిన్నికొడుకు పెళ్ళికీ అంతే! హఠాత్తుగా సైక్లోన్ పట్టుకునే సరికి బంధువులంతా నాలుగురోజులుండిపోయారు. అప్పుడు భలే హడావుడి అయిపోయింది.." అంటాం మనం.

వాళ్ళు చిరాకుగా లేచి వెళ్ళిపోయి ఓ గంట తర్వాత తిరిగి వస్తారు.

మనెదురుగ్గా ఎవరో పిల్లల్ని కేకలేస్తారు.

"వెధవ మూక! అలా ఎక్కడికక్కడ కాళ్ళ కడ్డు పడుతోంటే పనులేం అవుతాయ్?" అని మనవంక చూసి "ఇహీ" అని నవ్వుతారు.

"హు!" అంటారు మళ్ళీ.

"ప్చ్!" అంటూ ఎండ వేపు చూస్తాం మనం.

"మీరు మధ్యాహ్నం భోజనం చేసి వెళ్ళండి! మీక్కూడా వంట చేయిస్తున్నాం" అంటారు.

"ఎందుకులెండి! వెళ్లిపోతాం" అంటాం మొహమాటంగా.

అదే అదనని "సరే మీఇష్టం! తప్పదంటే వెళ్ళండి! ఎవరి కయినా ఎన్నో పనులుంటాయ్ కదా!" అంటారు వాళ్ళు.

ఇదీ తమాషా-

కనుక ఆ పరిస్థితి రాకుండానే మేమంతా బస్ స్టాండ్ చేరుకున్నాం.


హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ కౌంటర్ ముందు 'క్యూ' చాలా పొడుగ్గానే ఉంది.

అందరూ క్యూలో నిలబడ్డాం.

"క్యూ'లో నిలబడ్డం ఎందుకు? మనాడొకడు ఇక్కడే బుకింగ్ ఆఫీసులో. ఉన్నాడు పద-టికెట్లు తెచ్చుకుందాం" అన్న డైలాగ్ వినిపించి పక్కకుచూసే సరికి ఓ సిల్కు లాల్చీ, మరోమామూలు లాల్చీ మాట్లాడుకుని బుకింగ్ ఆఫీస్‌లోకి వెళ్తూ కనిపించారు.

"పదండి! మనమూ అక్కడే తీసు తీసుకుందాం" అంటూ వాళ్ళని వెంబడించాడు శాయిరామ్. మేమూ అతని వెనుకే లోపలకెళ్ళాం.

మమ్మల్ని చూసి సిల్కులాల్చీ దగ్గర టిక్కెట్లు డబ్బు తీసుకుంటున్న కండక్టర్ "ఏం కావాలి?" అన్నాడు చిరాకుగా.



"ఆ సిల్కు లాల్చీగారిచ్చినట్లే మా కూ హైదరాబాద్ టిక్కెట్లుకావాలి" అన్నాడు రెడ్డి.

"బయట క్యూలో నిలబడండి!" కోపంగా అన్నాడతను.

"అందుకే సిల్కు లాల్చీ గారికిచ్చినట్లే అన్న పదం వాడాం!" అన్నాడు రెడ్డి

"ముందు బయటికెళ్ళండి! అంటూ మీద కొచ్చాడు కండక్టరు.

శాయిరామ్ "అహ్హ హ్హ" అంటూ నవ్వాడు.

"చాలా రోజులయింది ఫైటింగ్ చేసి! అయినా ట్రై చేద్దాం!" అంటూ చొక్కా చేతులు మడిచాడు.

"నేను మంచి తయార్లోనేఉన్నా! మొన్నేగా మా చిన్నిగాడుచదివే పబ్లిక్‌స్కూల్ ప్రిన్సిపాల్తో అరగంట సేపు కుస్తీ పట్టింది..." అన్నాడు రెడ్డి.

దాంతో కండక్టర్ తగ్గిపోయాడు.

"సరే, అందరూ బయటకు పదండి" అన్నాడు కోపం అణచుకుంటూ. సిల్కు లాల్చీ బయటకొచ్చాకే మేమూ బయటి కొచ్చి క్యూలో నిలబడ్డాం

సిల్కు లాల్చీ బయటి కొచ్చాక కండక్టర్ కూడా బయటి కొచ్చి అతనిని పక్కకు తీసుకెళ్ళి ఏదో గుస గుసలాడి వెళ్ళిపోయాడు.

హఠాత్తుగా, కౌంటర్‌లో నుంచి "టిక్కెట్లు బస్‌లోనే ఇస్తారు వెళ్ళండి" అన్నకేక వినిపించింది.

మరుక్షణం 'క్యూ' అంతా చెల్లా చెదరయిపోయింది. అందరూ ప్లాట్‌ఫారం మీద కొచ్చి బస్ కోసం ఎదురు చూస్తూ నిలబడ్డారు. సిల్కు లాల్చీ మాత్రం పరుగుతో వెళ్ళి కౌంటర్ దగ్గర నిలబడ్డాడు. తక్కున బుకింగ్ విండో తెరుచుకోవటం—సిల్కు లాల్చీ చిరు నవ్వుతో టిక్కెట్లు తీసుకునిమమ్మల్ని "కార్నా" అనే పురుగుల్ని చూచినట్లు చూశాడు. మేమూ పరుగెత్తుకెళ్ళి టిక్కెట్లు తీసుకున్నాం.

"టికెట్స్ బస్‌లో ఇస్తారని మళ్లీ ఇదేమిటి?" ఓ లావుపాటి శాల్తీ భీకరంగా గద్దించి అడిగాడు.

"బస్‌లో ఇస్తారని ఎవరన్నారు?" అడిగాడు కండక్టర్ ఆశ్చర్యం నటిస్తూ,

"నువ్వే"

"నేనసలు ఇప్పుడేగా వచ్చింది"

"నువ్వు కాపోతే ఇంకెవరో అన్నారు-"

"వాళ్ళ సంగతి నా కనవసరం-"

జరిగిన మోసం మాకు అర్ధమయిపోయింది. గానీ ఇంక చేసేందు కేముంది?

అదీగాక మాకు టిక్కెట్లు ఎలాగూ దొరికాయ్.

అందరం బస్‌కోసం ఎదుర్చూస్తూ నిలబడ్డాం. పదకొండు నలభై అయిదుకి స్టార్టవాల్సిన బస్ పన్నెండయినా ప్లాట్‌ఫారం దగ్గరకు రాకపోయే సరికి మేము కంట్రోలర్ దగ్గరకెళ్ళాం. అతను చాలా బిజీగా ఉన్నాడు. చుట్టూ ఎవరో ఆర్టీసీ ఉద్యోగులు గుమి కూడి ఉన్నారు.

"లక్ష్మణరావ్ ఏడీ?" అడిగాడతను.

"రాలేదు!" ఎవరో చెప్పారు.

"రాపోతే ఎలా? అసలు రాపోవటం ఏమిటి? ఇదేం ఉద్యోగమా, మజాకానా?"

"మజాకా!" అన్నాడు ఇంకో అతను నవ్వుతూ.

"పోనీ శంకర్రావ్ వచ్చాడా?"

"వచ్చాడు!"

"వస్తేమరి కాకినాడ పోడేం? పాసింజర్స్ బస్‌లో కూర్చుని గంటవుతోంది."

అలా నిలబడి ఉంటే తెల్లారే వరకూ డిపోవాళ్ళ అందరి పేర్లూ పిలచేటట్లున్నారని నేనూ రెడ్డి అందరినీ తోసుకుంటూ ముందుకెళ్ళాం

"హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ ఇంకా డిపో నుంచి బయటకు రాలేదేమిటి?" అనడిగాను.

కంట్రోలర్ టైమ్ చూసుకున్నాడు.

"ఇంకా రాలేదా?" అన్నాడు చిరాకుగా.

"రాలేదు!"

"ఎందుకని?"

"ఏడ్చినట్లుంది-" అన్నాడు రెడ్డి

"ఏమిటి ఏడ్చినట్లుంది?" కోపంగా అన్నాడు కంట్రోలరు.

"ఎందుకు రాలేదు అనే మేము అడగ డానికొస్తే-మీరు మమ్మల్నే అడిగితే ఎలా?"

"నేనడిగేది మిమ్మల్ని కాదయ్యా! మా వాళ్ళని! ఏమోయ్ నరసింహా? ఏమయింది హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్"....

"డిపోలో ఉంది!"

"ఎందుకు రాలేదు?"

"ఏమో-"

సరిగ్గా అప్పుడే బంటుమిల్లి బస్సుహారన్ ఆగకుండా మోగసాగింది.

కంట్రోలర్‌కి చిరాకు ఎక్కువయిపోయింది.

"ఏమిటి? ఏమిటామోత?" అరిచాడు గట్టిగా అటువేపు చూస్తూ,



బంటుమిల్లి బస్ డ్రైవరు అద్దంలోనుంచి (హారన్ ఆపకుండానే) ఏదో సైగ చేశాడు.

"ఇదిగో కామేశ్వర్రావ్ ఎక్కడికి పోయాడో చూడండి! పొద్దున్న ఎనిమిదింటికి వెళ్ళాల్సిన బస్సది-ఇంతవరకూ కదల్లేదు." అంటూ ఎవరికో ఫని పురమాయించాడు.

"నాన్‌స్టాప్ ఏమయిందిసార్?" ఇంకెవరో పాసింజర్లు వచ్చి అడిగారు.

"ఏ నాన్‌స్టాప్?"

"వల్లకాట్లో నాన్‌స్టాపయ్యా-గంట సేపట్నించీ అడుగుతున్నాం - వస్తుంది వస్తుందంటావ్ రాదు-ఇప్పుడేమో మళ్ళీ 'ఏ నాన్‌స్టాప్' అంటున్నావ్-"

"అవునయ్యా! నాకిదే పనేంటి — అందరి ఇన్‌ఫర్మేషనూ గుర్తుపెట్టుకోవడం-"

"ముందు మా హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ సంగతి చెప్పండి-" గట్టిగా అరిచాడు రెడ్డి.

ఆ అరుపుతో అదిరిపడి కోపంగా డిపోలో కెళ్ళాడు కంట్రోలర్. వెళ్ళి పావుగంట గడిచినా బయటకు రాలేదు.

"అట్నుంచి అటే ఇంటికి పారిపోయుంటాడు" అన్నాడు సాయిరామ్.

ఈసారి ఇంకొంతమంది హైద్రాబాద్ బస్ బాధితులు మాతో కలిశారు అప్పటికప్పుడే జాయింట్ యాక్షన్ కమిటీ సెటప్ చేశారు అందరూ కలసి. నేనూ రెడ్డి, ఆ లావుపాటి వస్తాదూ ఆ కమిటీ మెంబర్లు!

ముగ్గురు మిగతా సైన్యాన్ని వెంటేసుకుని డిపో గేటుదగ్గర కెళ్ళాం! సెక్యూరిటీ గార్డ్ మమ్మల్ని చూసి భయపడిపోయాడు.

"ఏంకావాలండీ?"

"హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్-"

"ఇంతా లోపలే ఉందనుకుంటానండీ!"

"ఆ సంగతి మాకూ తెలుసయ్యా! ఇంకెప్పుడు బయటికొస్తుందీ అని! ఇప్పటికే గంటన్నర లేటయిపోయింది—" అన్నాడు రెడ్డి.

"నేను కనుక్కొస్తాను. మీ రిక్కడే ఉండండి! లోపలకు రావద్దు"- అన్నాడతను.

"రాములే! వెళ్ళిరా!"

అతను లోపలికెళ్ళి బస్‌ల మధ్యనుంచి తిరిగి వచ్చాడు

"ఎక్కడా కనపడటంలేదండీ! కంట్రోలర్ గారిని అడగండి-"

"కంట్రోలర్‌గారు కూడా అరగంట నుంచీ కనిపించటం లేదయ్యా!"

"ఇంతకుముందే డిపోలోనుంచి వచ్చి ఆఫీస్‌వేపు వెళ్ళారు కదండీ!...."

మళ్ళీ అందరం కంట్రోలర్ గది దగ్గరకు నడిచాము.

అక్కడో అమ్మాయి బస్ టికెట్ బుక్ చార్ట్‌తో కూర్చుని ఉంది.

"కంట్రోలర్‌గారేరీ?" అడిగాను.

"కాంటీన్లో ఉన్నారు—"

అందరం కాంటీన్ కెళ్ళాం! అక్కడ టీ తాగుతూ ఎవర్నో బ్రతిమాలుతున్నాడు కంట్రోలరు.

"బాబ్బాబు! నా పరువు పోతుంది. ఈ ఒక్కసారికీ కాకినాడకొట్టు! రేపు ఆఫ్ ఇచ్చేస్తాను—"

"మా హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ ఏమయింది?" కంట్రోలర్‌కి అతి సమీపంగా నిలబడి అడిగాడు లావుపాటి వస్తాదు భీకరంగా.

అతని వాలకంచూసి కంట్రోలర్ ఖంగారుపడ్డాడు.

"వస్తుందండీ! ఇంకో పావుగంటలో వస్తుంది-"

"ఏమిటసలు ఇంత ఆలస్యం?" అడిగాడు రెడ్డి.

'జనవరిఫస్ట్ కదండీ! న్యూఇయర్స్‌డే—'

"న్యూ ఇయర్స్‌డే అయితే ఆలస్యంగా వెళ్ళాలా?" అడిగాను ఆశ్చర్యంగా.

"న్యూ ఇయర్స్‌డే అన్నాక ఆమాత్రం ఆలీసెం అవదేంటండీ!"

కోపం అణచుకుంటూ అన్నాడు కంట్రోలర్.

"ఎందుకవుతుందయ్యా! ఎందుకవుతుంది? న్యూఇయర్స్‌డే కీ బస్సులు ఆలస్యం అవడానికి ఏమిటి సంబంధం?" విరుచుకుపడ్డాడు వస్తాదు.

"డిపోలో టీ పార్టీ ఉంటుందండీ! ఆ తరువాత గ్రూఫ్ ఫోటో! మరి వీటన్నిటికీ ఆమాత్రం ఆలీసెం అవదేమిటి?"

"అయితే ఇలాంటి ముఖ్యమయిన బస్సుల్నికూడా ఆపేసి మీరు పార్టీతో గ్రూప్ ఫోటోలూ దిగుతారన్నమాట! మీకేమయినా బుద్ధుందా?" అన్నాడు రెడ్డి.

"ఇదిగో మాటలు తిన్నగారానీండి!" అన్నాడు కంట్రోలరు.

"నీ బస్సు తిన్నగా ఏడిస్తే మాటలూ తిన్నగానే వస్తాయ్" అన్నాడు వస్తాదు కంట్రోలర్ మీదకు నడుస్తూ.

కంట్రోలర్ పక్కకు తప్పుకుని ఆ పక్కనే నిలబడ్డ మరోవ్యక్తిమీద మండిపడ్డాడు.

"శ్రీరాములూ! నువ్వెళ్ళి ముందా హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌ని తీసుకొచ్చి ఇక్కడ పెట్టమనవయ్యా! నా ప్రాణం తీసేస్తున్నారు జనం"

ఆ శ్రీరాములు అనే వ్యక్తి పరుగుతో డిపోలోకి వెళ్ళి అయిదు నిముషాల్లో తిరిగివచ్చాడు మళ్ళీ.

"హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ ఎప్పుడో వెళ్ళిపోయిందంటండీ!"

అందరం అదిరిపడ్డాం.

"ఆ! వెళ్ళిపోయిందా?"

కంట్రోలర్ మొఖంలో ఆనందం, కసి తీర్చుకున్న తృప్తి కనబడుతున్నాయ్.

"అవునండీ! వెళ్ళిపోతుంది! ఇంతసేపెందుకుంటుందీ, బస్సేమయింది బస్సేమయిందని నావెంటపడితే ఎలా? బస్ వచ్చే ప్లాట్‌ఫారంమీదే నిలబడి ఎదురుచూస్తే దొరుకుతుంది! అంత ఓపికెక్కడిదీ మనాళ్ళకు?" అంటూ మామీద విరుచుకు పడ్డాడు.

మేమంతా మొఖమొఖాలు చూచుకున్నాం.

"మేమంతా బస్‌కోసం వెతుకుతుంటే బస్ వెళ్ళిపోయిందా? అలాఎలా వెళ్తుందండీ! మాకిచ్చిన టిక్కట్లమాటేమిటి?" అరిచాడు రెడ్డి.

ఈలోగా ఓ కళ్ళజోడావిడ ముందుకు దూసుకొచ్చింది.

"నేను ఇందాకటినుంచీ ప్లాట్‌ఫారంమీదే ఉన్నానుకదండీ! ఆ బస్ అసలు రానే లేదు-"

ఆమె మాటతో మా కందరికీ ధైర్యం

సెనగపిండి వాడినా, పసుపు వంటికి రాసినా శరీరం తెల్లబడేనా—ఏమంటావు ఓ మనసా!

పసిమి చాయ ఎందులో వుంది? సెనగపిండి, నిమ్మరసం-గ్లిసరీన్, పసుపు, పాల మీగడ, దోసరసం.... ఈ పారంపరిక చిట్కాలు మహాయిస్తే చర్మానికి కాస్త నిగారింపు ఇస్తాయి అంతే. కాని వంటి చాయని నిజంగా తెల్లబరుస్తాయా?



మీ చర్మం రంగును నిర్ణయించేది ఏమిటి?

మీ చర్మం లోపల మెలానిన్ అనే నల్లని రంగు పదార్థం వుంది. ఇది చర్మంలో ఎంత ఎక్కువగా వ్యాపిస్తే మనుషులు అంత నల్లగా కనబడతారు. మీ చర్మం రంగు మీద ప్రభావం చూపే బయటి కారణాలు కూడా ఉన్నాయి. ఎండలో మీరు బయటికి వెళ్లినప్పుడు సూర్యరశ్మిలోని అల్ట్రా వయొలెట్ కిరణాలు మిమ్మల్ని మరింత నల్లబరుస్తాయి.

వంటి చాయను పెంచడానికి సరియైన పద్ధతి ఏదైనా ఉందా?

ఉంది: మొట్ట మొదటిసారిగా సాధించిన ఓ వైజ్ఞానిక విజయం ఫెయిర్ అండ్ లవ్‌లీ—నల్ల చర్మాన్ని తెల్లపరిచే క్రీమ్. ఇది మీ చర్మం నల్లబడటాన్ని అరికట్టి తిరిగి ఎర్రగా రంగు తేలేలా చేస్తుంది.

ఫెయిర్ అండ్ లవ్‌లీ ఎలా పనిచేస్తుంది?

లోపలా, బయటా 2 విధాలుగా.

<u>చర్మం లోపల</u>: ఫెయిర్ అండ్ లవ్‌లీ క్రీము చర్మం అడుగున మృదువుగా, సురక్షితంగా పనిచేసి, నల్లబడుతున్న చర్మం తిరిగి రంగు తేలేలాగ చేస్తుంది.

<u>చర్మం బయట</u>: ఫెయిర్ అండ్ లవ్‌లీలో గల 'సూర్యరశ్మిని వడబోసే' ప్రత్యేక పదార్థాలు, అల్ట్రావయొలెట్ కిరణాలు మీ చర్మాన్ని నల్లబరచకుండా అడ్డగిస్తాయి. అయినప్పటికీ, సూర్యరశ్మిలోని ఆరోగ్యమంతటినీ మీరు పూర్తిగా పొందగలుగుతారు.

రంగు తేలడానికి కేవలం 6 వారాలు!

ఫెయిర్ అండ్ లవ్‌లీని ఆరు వారాలపాటు క్రమం తప్పకుండా రోజుకు రెండుసార్లు రాసుకోండి. మొదట చర్మమీద కాస్త జిమజిమలాడవచ్చు. ఫెయిర్ అండ్ లవ్‌లీ పనిచేస్తున్నదనడానికి అది నిదర్శనం. ఆరు వారాల్లో నిశ్చితమైన తేడా మీకు కన్పిస్తుంది, ఇతర్లకీ కన్పిస్తుంది. క్రమం తప్పకుండా వాడుతూ ఉండండి, ఫెయిర్ అండ్ లవ్‌లీ శరీర చాయతో అలాగే వుంటారు.

ఫెయిర్ అండ్ లవ్‌లీ గురించి మీరు మరిన్ని వివరాలు తెలుసుకోవాలనుకుంటే ఈ చిరునామాకు వ్రాయండి.

FAIR & LOVELY ADVISER
P. O. BOX 758, BOMBAY 400 021.



హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

ఫెయిర్ అండ్ లవ్‌లీ
నల్ల చర్మాన్ని ఎర్రపరిచే క్రీమ్

ఇది సహజంగా, మృదువుగా మీ వంటి చాయను పెంపొందిస్తుంది.

ముంచుకొచ్చింది.

"ఏమిటయ్యా ఈ నాటకాలు? ఇవి ఆర్టీసి బస్సులా– వెంకాయమ్మా ట్రాన్స్‌పోర్ట్ సర్వీసా? న్యూఇయర్స్‌డే అని ఒకడూ, గ్రూప్ ఫోటో అని ఒకడూ టీ పార్టీ అని ఒక**డు** – బస్సు వెళ్ళిపోయ్యిందని ఒకడూ-వస్తుందని ఒకడూ–థూ!" ఎవరో పాసింజరు క**డుపు**మంట కొద్దీ అరిచా**డు.**

కంట్రోలర్ ఆ అవ**మా**నం భరించలేక మళ్ళీ డిపో**లో**కి వెళ్ళిపోయాడు.

మరో పావుగంట గడిచిపోయింది. బస్సుజాడే లేదు.

మళ్ళీ అందరం ఘొ**ల్లో**మని డిపో దగ్గర కెళ్ళాం.

సెక్యూరిటిగార్డ్ మమ్మల్ని చూసి మళ్ళీ భయప**డ్డాడు.**

"అయిపోవచ్చిందండీ! ఫోటోగ్రాఫర్ ఇంకో పదినిముషాల్లో **వస్తు**న్నానని కబురుచేశా**డు** ...." అన్నా**డు** సర్ది చెప్తూ.

దూరం**గా** బస్సులన్నీ లైన్లు కనిపించి నయ్. వాటిముందు గ్రూ**ప్** ఫోటో కోసం కుర్చీలూ, సోఫాలూ, అమర్చారు.

అందరికీ ఆ దృశ్యంచూస్తూంటే ఆవేశం పెరిగిపోతోంది.

"దీనికంటె ప్రైవేట్ సర్వీస్ నయం." అన్నారొకరు.

"నయమేమిటండీ? **టాప్** క్లాస్!" అన్నాడింకొకతను.

హఠాత్తుగా ఓ మూలనుంచీ పాతడొక్కు బస్సొకటి కిటికీ అద్దాలు లేకుండా వెలిసిపోయిన రంగుతో, టాప్ ఓ పక్కకు వొరిగిపోయి పెద్దరేకుల షెడ్డులా శబ్దం చేసుకుంటూ గేటు దగ్గర కొచ్చింది.

సెక్యూరిటీ చెక్ అయ్యాక అది బయటి కొస్తూంటే దాని వెనుకే పరుగుతో కంట్రోలర్ వచ్చాడు.

"ఆ! హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్–హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ అని కలవరించారుగా ఎక్కండి! కాస్త ఆలస్యం అయితేచాలు! కొంపలు మునిగిపోయినట్లు గొడవ–" అన్నాడు కసిగా.

అందరం ప్లాట్‌ఫారం దగ్గరకు నడిచి ఆ బస్ వంక చూశాం భయంగా

"ఏమిటి ?- ఇది హైద్రాబాద్ సూపర్ ఎక్స్‌ప్రెస్సా ?" అడిగాడు శాయిరామ్ ఆశ్చర్యంగా.

"అవునూ! ఏం? దీనికేమయింది?" అడిగాడు కంట్రోలరు.


"ఏమవటమేమిటయ్యా! కండెమ్డ్ బస్ తీసుకొచ్చి లాంగ్‌డిస్టెన్స్ వేస్తారా? అదీ ఎక్స్‌ప్రెస్సా? మేము టిక్కెట్లు కొని ప్రయాణం చేస్తున్నామయ్యా! ఫ్రీసర్వీస్ కాదు!" అన్నాడు నస్తాదు.

"మీకు ఫలానా బస్సు వేస్తామని మేమేం చెప్పలేదయ్యా! ఏ బ**స్** ఇస్తే దాని మీదే వెళ్ళాలి" కంట్రోలర్ పక్కనున్న మరో తెల్లడ్రస్సు తను అన్నాడు.

"వీళ్ళతోమాట్లాడేదేమిటి? పదండి! డిపో మేనేజర్‌తో మాట్లాడదాం-" అన్నాడు ఓ స్టూడెంట్.

"**అ**వును! మనం ఎప్పుడూ ఇలాంటి విషయాలు హైయ్యర్ ఆఫీషియల్స్‌తోనే **డీల్ చేయాలి**" అంది **కళ్ళజో**డావిడ.

అందరం **మళ్ళీ** డిపోఆఫీస్‌లోకి వెళ్ళాం. డి. ఎమ్. గది తెరచే ఉందిగానీ లో**ప**లెవరూ లేరు.



ఆ పక్కనున్న కిటికీ దగ్గర ఓ వ్యక్తి కూర్చుని చిల్లర లెక్క పెడుతున్నాడు.

''డి ఎమ్ గారేరండీ?''

''వర్క్‌షాప్ దగ్గరున్నారు'' అన్నాడతను తలెత్తకుండనే

"అర్జంటుగా ఆయన్తో మాట్లాడాలి''

''మాట్లాడండి!'' అన్నాడు అదే పొజిషన్లో కూర్చుని.

''ఎటువెళ్ళాలి వర్క్‌షాప్‌కు?''

''ఫొటోగ్రాఫరొచ్చాడు–రావయ్యా!"అరిచారెవరో వరండా చివరనిలబడి.

ఆవ్యక్తి అమాంతం చిల్లరంతా సేఫ్‌లో పెట్టి, గదికి తాళం వేసి పరుగుతో వెళ్ళిపోయాడు.

అందరం ఉసూరు మంటూ మళ్ళీప్లాట్ దగ్గర వెళ్ళాం! ఆ డొక్కుబస్ అక్కడే ఉంది. దాని మొఖం మీద చాక్‌పీస్‌తో "హైద్రాబాద్" అని రాశారు తెలుగులో.

"సరే! ఏదొకటి! ఏం చేస్తాం! ఇందులోనే వెళ్దాం పదండి!" అన్నాడు ఓ ముసలాయన.

అంతకంటె మార్గం కూడా లేదనిపించింది మాకు.

అందరం బస్ ఎక్కాం! కొన్ని సీట్లు చిరిగి పోయాయ్. మరి కొన్నిటికి వెనుక ఆనుకోడానికి ఏమీ లేదు. కుదుపొస్తే వెనుక సీట్లో వారి వళ్ళో వాలిపోవడమే! మరో అరగంటయింది కానీ డ్రైవర్ రాలేదు.

మళ్ళీ యాక్షన్ కమిటీ మెంబర్లు ముగ్గరం దిగి కంట్రోలర్స్ గది దగ్గరకు వెళ్ళాం.

"ఇదిగో చూడండి ! ఇందాక మీకు బుద్ధుందా అని అన్నాను గుర్తుందా? అలా అడిగినందుకు క్షమించండి! మీకు బుద్ధే కాదు! జ్ఞానం, తెలివీ కూడా లేవు" అన్నాడు మా వస్తాదు.

"ఏమిటయ్యా ! మళ్ళీ ఏమిటి గొడవ! బస్సువచ్చిందిగా?"

"అంటే మేము సరదాగా నీ బస్సులో గంటల కొద్దీ కూర్చోడానికి టిక్కెట్టు కొన్నా మనుకున్నావా ? బస్ ఎప్పుడు కదుల్తుంది? డ్రైవరేడీదానికి?" అరిచాడు రెడ్డి.

కంట్రోలర్ కోపంగా లేచాడు.

"ఛా! వెధవుద్యోగం! అడ్డమైనాడితో మాటలు పడాల్సివస్తోంది–"

అంటూ బయటికొచ్చి సైకిల్ మీద కూరగాయల సంచీతో పోతున్న వ్యక్తిని "ఏయ్ ఈశ్వరయ్యా! మాట!" అంటూ పరుగుతో వెళ్ళి సైకిల్ ఆపాడు,

ఇద్దరూ పావుగంట సేపు ఏమిటేమిటో వాదించుకున్నారు.

ఆతర్వాత ఆ సన్నటి వ్యక్తి సైకిలూ, కూరగాయల సంచీ కంట్రోలర్ కిచ్చి తను వచ్చి గొణుక్కుంటూ మా బస్ డ్రైవర్ సీట్లో కూర్చున్నాడు.


ఓ కండక్టర్ వచ్చి చార్ట్ డ్రైవర్ కిచ్చాడు.

"ఇదేమిటి? ఇదినాకెందుకు?" అడిగాడు.

డ్రైవర్ గొణుగుడు ఆపి-"కండక్టర్ రావటం లేదు–"

"ఏమిటి ! కండక్టర్ రావటం లేదా? ఎందుకని? బెజవాడ వరకూ కండక్టరుండాలిగా?"

"ఉండాలనుకోండి! కానీ ఇంకా గ్రూప్ ఫోటో తీయలేదుకదా–ఆయనే ఎరేంజ్‌మెంట్సన్నీ చూస్తున్నాడు"



"అంటే?–మీరందరూ టీ పార్టీలు తిని గ్రూప్ ఫోటోలు దిగతూంటే నేను–ఆఫ్ డ్యూటీలో ఇంటికి కాయగూరలు తీసుకెళ్తున్నా వాడిని బస్సెక్కాలా ? నేను వెళ్ళనయ్యా! ఎవడికి చెప్పుకుంటావో చెప్కో" అంటూ బస్‌దిగి కింద నిలబడ్డాడు.

కండక్టర్ వెళ్ళి మళ్ళీ కంట్రోలర్‌నీ, మరో ఇన్‌స్పెక్టర్‌నీ తీసుకొచ్చాడు. ఇద్దరూ కలసి డ్రైవర్ గడ్డం పట్టుకుని బ్రతిమాలారు చాలా సేపు. చివరకు మళ్ళీ సీట్లో కూర్చున్నాడతను.

కూర్చుని ఓసారి బస్సంతాచూశాడు.

"ఇదెవరిదండీ ?" అన్నాడు ఇంజన్ పక్కనె ఉన్న గోనె సంచి చూస్తూ.

"ఏది?" అడిగాడు రెడ్డి.

"ఈ గోనెసంచి సామాను!"

"నాది!" అంది ఓ బొంగురు గొంతు వెనుకనుంచి.

"దీనికి లగేజి కొట్టాలి!"

"లగేజి కొట్టాలా? ఎందుకు?"

"ఎందుకేంటండీ ! ఇంతసామానుంది ! లగేజికొట్టాల్సిందే!"

"ఎంతుందయ్యా ! ఆ సంచి ఒక్కటేగా ?"

'అయినా సరేనండీ!లగేజి కొట్టాల్సిందే!'

"దాని బరువంతా కలిపి పాతిక్కేజీలుండదయ్యా!"

"అయినా సరేనండీ ! లగేజి కొట్టాల్సిందే!"

"నేను కొట్టను–"

"కొట్టక పోతే బస్ పోదు!" అంటూ బస్ దిగిపోయాడతను.

మా యాక్షన్ కమిటీ మళ్ళీ రంగంలోకి దిగక తప్పలేదు,

"ఇదిగో మాష్టారూ! లగేజి కొట్టేయండి! గొడవెందుకు?" అంటూ ఆయనకు నచ్చజెప్పాం!

"సరే కానీండి!" అన్నాడాయన.

డ్రైవర్ వెళ్ళి కండక్టర్‌ని తీసుకొచ్చాడు

"ఎంత కట్టాలి?" అడిగాడు బొంగురు గొంతుకాయన.


కండక్టర్ ఓసారి గోనే సంచీ వంక చూశాడు.

ఆ తరువాత గాలిలోకి చూచి లెక్కలు వేశాడు.

"పంధొమ్మిదిన్నర కట్టండి!" అన్నాడు.

"ఆ! పంధొమ్మిదిన్నరా? ఏమిటయ్యా ఇది! ఆ సంచిలోని పాతబట్టలన్నీ కలిపి పదిరూపాయల వాల్యూ వుండదు-"

"అదంతా మాకనవసరమండీ! త్వరగా డబ్బు కట్టండి!"



"నేను కట్టను–"

"కట్టకపోతే కింద పారేస్తాం!"

"దాంతోపాటు మీరూ పడతారు!"

"సరేచూద్దాం!"

"ఊ! రెడీ! చూద్దాం!" అంటూ బొంగురు గొంతు కాయన లేచి కండక్టర్ దగ్గరకెళ్ళి నిలబడ్డాడు.

మా యాక్షన్ కమిటీ వెంటనే రంగంలోకి దూకింది. ఇద్దరిని విడదీశాం.

"ఇదిగో చూడండి కండక్టరు గారూ! మీరు ఆగోనె సంచికి పంధొమ్మిదిన్నర అని ఎలా లెక్క గట్టారు?"

"ఎలాగేమిటండీ! మీకు తలీదాఏమిటి?"

"అదేనండీ మేమడిగేది? లగేజి ఛార్జెస్‌కి మీ దగ్గరేమయినా పద్ధతుండాలి గదా! ఇంత బరువుంటే ఇంతచార్జీ అనిగానీ–, కొలతలకు ఇంత చార్జీ అని గానీ–"

"అదంతా మా కనవసరమండీ! మా దగ్గర లాంటివేం లేవు. మాఆర్టీసీ చాలా కాలం కిందటే సిల్వర్ జూబ్లీ జరుపుకుంది గానీ ఇన్నేళ్ళ నుంచీ ఎవరూ ఇలా పిచ్చి ప్రశ్నలు, అర్ధంలేని వాదనలు చేయలేదు-"

"కానీ రైల్వేలో లగేజి తూచటం, దానిని బట్టి ఇంత ఛార్జీ అని ఓ పద్ధతి ఉంది."

అంటూ ఏదో చెప్పబోయాడు శాయిరామ్.

"ఇప్పుడు డబ్బు కడుతున్నారా లేదా?" బొంగురు గొంతు కాయనను దబాయించి అడిగాడు కండక్టర్.

"నేను కట్టను!" అన్నాడు బొంగురు గొంతుకాయన.

అప్పటికే మరో అరగంటగడచిపోయింది

"సరే పోనీ-కట్టిపారేయండి మాస్టారూ! ఇప్పటికే బోలెడాలస్యం అయింది.." అన్నాడు గోపాల్రావ్ ఆయనకు సర్ది చెప్తూ.

ఆయన బండ బూతులు తిడుతూ డబ్బు కట్టేశాడు.

కండక్టరు లగేజ్ టికెట్ కొట్టి దిగబోతూంటే శాయిరామ్ ఆయన దగ్గరకు నడిచాడు.

"చూడండి కండక్టరు గారూ! లగేజి ఎలాగో కొట్టారు కదా! సరిగ్గా పంధొమ్మిదిన్నరే ఛార్జి చేయాలని ఎలా అనుకున్నారు? జస్ట్-మనలోమసం తెలుసుకోడానికి!"

అనడిగాడు నెమ్మదిగా.

"ఎలాగేముందండీ! ఎవరిరేటు వాళ్ళది. దానికి ఫలానా లెక్కని ఏంలేదు. నేనె

ప్పుడూ పంథోమ్మిదిన్నరే కొడుతుంటాను. మా బంటు మిల్లి కండక్టర్ భాస్కర్రావ్ ఉన్నాడనుకోండి! వాడి లగేజ్ రేటు అయిదూ ముప్పావలా. ఇలా ఒక్కో కండక్టర్‌కీ ఒక్కో రేటుంటుంది'' అనేసి దిగిపోయాడతను.

డ్రైవర్ మళ్ళీ బసెక్కాడు.

రెండు మూడు సార్లు స్టార్ట్ చేయడానికి ప్రయత్నించాడు గానీ కుదర్లేదు.

''కొంచెం తొయ్యాలండీ!'' అన్నాడు వెనక్కి తిరిగి

''ఏమిటయ్యా ఇది మీకేమయినా తెలివుందా? ఇలా మొదట్లోనే తోపుడు మొదలెడితే ఇంక హైద్రాబాద్ వరకూ ఎలా వెళ్తుంది?'' అంటూ విరుచుకు పడ్డాడు వస్తాదు.

''ఇలా అయితే నేను డ్రైవ్ చేయను- ఏం చేసుకుంటారో చేసుకోండి!'' అనేసి బస్ దిగి కంట్రోల్ రూమ్ దగ్గరకెళ్ళి సైకిలుకి కూరగాయల సంచీ తగిలించుకుని వాళ్ళింటికి బయల్దేరాడు.

మేమందరం వస్తామని కేకవేసి పరుగుతో వెళ్ళి సైకిల్‌ని చుట్టుముట్టి ఆపేశాం!

''మాదే పొరబాటు! ఇంకోసారి అలా మాట్లాడదులెండి! రండి!'' అన్నాడు రెడ్డి.

ఈలోగా కంట్రోలర్ వచ్చి మళ్ళీ డ్రైవర్‌కి సర్దిచెప్పి బస్ ఎక్కించాడు. అందరం బస్‌ని వెనక్కి తోసి, ఆ తరువాత పావుకిలోమీటరు దూరం ముందుకి తోశాక అది స్టార్టయింది. అది చేసే శబ్దాలకు మాకు వణుకు పుట్టుకొస్తోంది.

రెండు గంటల తర్వాత విజయవాడ పటమట దగ్గర ఆగిపోయింది.

డోర్ తెరచుకుని ఆర్టీవో-అతగాడి అసిస్టెంటూ-బస్ ఎక్కేశారు.

''ఎంతమంది పాసింజెర్స్?'' ఆర్టీవో డ్రైవర్ని అడిగాడు.

డ్రైవర్ చెప్పాడు.

ఆర్టీవో అసిస్టెంట్ అందరినీ లెఖ్ఖపెట్టాడు.

''ఓవర్‌లోడ్!'' అనరిచాడు ఆర్టీవో.

మేమంతా అదిరిపడ్డాం. ఆ అరుపుకి ఓ చిన్నపిల్లాడు నిద్రలేచి కెవ్వున ఏడుపు మొదలెట్టాడు.

''బస్ కదల్డానికి వీల్లేదు. కేస్ రాయాల్సిందే!'' అన్నాడు ఆర్టీవో మళ్ళీ అరుస్తూ.

''రాసుకుంటే రాసుకో!'' అన్నాడు డ్రైవర్ నిర్లక్ష్యంగా.

''ఓహో అంతదూరం వచ్చిందన్నమాట!'' అన్నాడు ఆర్టీవో కోపంగా.

''దూరంలేదు, గీరంలేదు—నీ ఇష్టమొచ్చినట్లు రాసుకో! త్వరగా వెళ్ళాలి—'' అన్నాడు డ్రైవర్ ఇంకా చిరాకుగా.

ఈలోగా ఇంకో అసిస్టెంట్ పరుగుతో వచ్చాడు.

''సార్ ఏలూరుసైడు రెండు బస్‌లు ఆపేశాం!''

''ఓవర్‌లోడేనా''

''అవున్సార్-''

''బస్సులు కదలనీయద్దు! కేసులు రాసి పారేయాల్సిందే. వెళ్ళు!'' అన్నాడు.

అతను పరుగుతో వెళ్ళాడు. ఆర్టీవో అక్కడే కూర్చుని కేస్ రాయటం మొదలుపెట్టాడు.

''ఈ ప్రొసీజర్ పూర్తవడానికి ఎంతసేపు పడుతుందండి?'' అడిగాడు గోపాల్రావ్ వినయంగా ఆర్టీవోని.

''మీకనవసరం!'' అన్నాడు ఆర్టీవో.

''అనవసరమే అనుకోండి! కానీ దురదృష్టవశాత్తు మేమీ బస్‌లోనే ప్రయాణం చేస్తున్నాంకాబట్టి...''

''మైండ్ యువర్ బిజినెస్-'' అన్నాడు ఆర్టీవో చిరాకుగా ''ఏమిటీ? మైండ్ యువర్ బిజినెస్సా? నీయవ్వ - ఇంగ్లీష్ మాకూ వచ్చోయ్ - బోడింగ్లీషు!'' అంటూ తిరగబడ్డాడు గోపాల్రావ్.

మేమంతా లేచి గోపాల్రావ్‌ని చల్లార్చేశాం! లేపోతే బస్ మరో రెండు గంటల వరకూ అక్కడినుంచీ కదలదని తెలుసు.

''నువ్ ఇక్కడే ఉండు! నేను వెళ్ళి ఆ ఏలూరు బస్‌ల సంగతి తేల్చుకొస్తాను-'' అన్నాడు ఆర్టీవో అతని అసిస్టెంట్‌తో.

అసిస్టెంట్ సెల్యూట్ కొట్టి ''అలాగే సార్'' అన్నాడు.

ఆర్టీవో వెళ్ళిపోయాడు

''ఎంతసేపయ్యా ఇక్కడ?'' అడిగాడు శాయిరామ్ అతనిని.

''అరగంటలో వదలేస్తాంసార్!'' అన్నాడతను చిరునవ్వుతో.

''అయినా ఈ బస్సులూ గవర్నమెంటువే, మీరూ గవర్నమెంటోళ్ళే! మరి గవర్నమెంట్ మీద అదే గవర్నమెంట్ కేస్ పెట్టటం ఏమిటి?'' అడిగాడు రెడ్డి

''దేన్దారి దాన్దేనండీ! కేసులు పెట్టటానికీ, ప్రైవేట్‌వాళ్ళు ఎవ్వరూ దొరక్కపోతే ఏంచేస్తామండీ! ఇలా గవర్నమెంట్ మీదే పెట్టేస్తామండీ! అయినా మా దొరగారు ఇదంతా చేస్తోంది ఎవరికోసం అనుకున్నారు?'' అడిగాడతను.

''ఎవరికోసం?''

''మీకోసమేనండీ!''

''మాకోసమా?''

''అవునండీ! ఆర్టీసీ వాళ్ళు మిమ్మల్ని మోసంచేస్తున్నారు. మీకు తెలీదా?'' అడిగాడతను.

''ఏంమోసం?'' అందరూ ఆత్రుతగా అడిగారు

రేట్లు ఎక్కువ వసూలు చేస్తున్నారు - అందుకే ప్రయాణీకులందరికీ సహాయం చేయాలని ఆర్టీవోగారు కేసులు పెడుతున్నారు. ఎల్లుండి మార్నింగ్ పేపరు చూడండి! ఆర్టీసీ ఛార్జీలు దెబ్బకు తగ్గిపోతాయ్-''

చాలామంది అతని మాటలు నమ్మాలా వద్దా అని పక్కవాళ్ళతో కన్సల్ట్ చేయసాగారు.

మరో అరగంట తర్వాత ఆర్టీవో వచ్చి కేసంతా రాసి డ్రైవర్‌తో సంతకం పెట్టించుకున్నాడు. అతగాడు బస్ దిగాక ''హమ్మయ్య'' అన్నాడు గోపాల్రావ్.

---

16 క్రిమినల్ కేసులు - 12 నాన్‌బెయిలబుల్ వారెంట్లు, 114 సివిల్ కేసులు — అయినా పోలీస్ కమీషనర్ అతడితో ఒక డిన్నర్ కోసం ఉవ్విళ్ళూరుతాడు.

అతడు **రాక్షసుడు**

యండమూరి వీరేంద్రనాథ్ సీరియల్ నవల

వచ్చే సంచికనుండీ ప్రారంభం.

"బస్ తోయండి!" అరచాడు డ్రైవర్.

అందరం బస్ దిగి చాలాదూరం తోశాక స్టార్టయ్యింది మళ్ళీ.

విజయవాడ డిపోకెళ్ళేసరికి సాయంత్రం నాలుగయిపోయింది.

అక్కడ మళ్ళీ కండక్టర్‌కీ డ్రైవర్‌కీ భీషణ సంగ్రామం జరిగింది.

డ్రైవర్ అలిగి మళ్ళీ బస్‌దిగి రోడ్డు మీదున్న మలబార్ టీ సెంటర్ కెళ్ళి కూర్చున్నాడు.

మేమంతా బస్‌దిగి వెళ్ళి బ్రతిమాలి తీసుకొచ్చాం! సాయంత్రం అయిదింటికి బస్ మళ్ళీ తోశాక స్టార్టయింది.

రాత్రి తొమ్మిదింటికి సూర్యాపేట చేరుకున్నాం.

అక్కడ బిలబిలమంటూ చాలామంది బస్ ఎక్కేశారు

కండక్టర్‌కూడా ఎక్కి టిక్కెట్లు ఇచ్చి దిగిపోయాడు.

డ్రైవర్ మళ్ళీ అందరి దగ్గరా టిక్కెట్లు చెక్ చేయటం ప్రారంభించాడు.

"స్టాఫ్!" అన్నాడు ఒకతను.

"స్టాఫ్ అంటే?"

"స్టాఫంటే తెలీదా! పాస్!"

"ఏదీ పాస్ చూపించు–"

అతను పాస్ తీసి చూపించాడు.

"ఈ పాస్ చెల్లదు-"

"ఎందుకు చెల్లదు?"

"నేను చెల్లదంటున్నాను కనుక–"

"నేను చెల్లుతుందంటున్నాను కనుక-"

"నేను చెల్లదంటున్నాను–"

ఇంక వ్యవహారం ముదిరి పోయేట్లుందని నేను కల్పించు కున్నాను.

"మీ డిపార్ట్‌మెంట్ మనిషే కదా–పోనీండి డ్రైవర్‌గారూ?" డ్రైవర్ని బ్రతిమాలాను.

"నీ సంగతి నువ్వు చూసుకోవయ్యా! ఈ పాస్ ఈ రూట్‌ది కాదు! ఎవరైనా పట్టుకుంటే మాటొచ్చేది నాకా మీకా?"

"మీకేలెండి!" అన్నాడు శాయిరామ్.

"మరి మీరుమాట్లాడతారెందుకు?"

"మా ఖర్మకాలి మీబస్‌ఎక్కాం కనుక"

"ఎవరి కోసం ఎక్కారు? నా తాత కోసమా?"

"కాదు మాతాత కోసం!"

"చాల్చాల్లే! పెద్ద చెప్పొచ్చావ్–"

"వెధవ్వాగుడువాగకుండా ముందు బస్ పోనీ!"

డ్రైవరు మీదకు వెళ్ళాడు గోపాల్రావ్.

అందరం లేచి గోపాల్రావ్‌ని వెనక్కులాక్కొచ్చాం.


ఆ డిపోలోని ఆర్టీసీ ఉద్యోగులు చాలామంది పోగయి పోయారప్పటికే!

అందరూ కలసి డ్రైవర్‌కి సర్ది చెప్పి.... ఆ పాస్ తెచ్చిన ఉద్యోగిని దింపేశారు.

బస్‌ని మళ్ళీ మేమంతా కలిసి తోశాక స్టార్టయింది.

"నాయాళ్ళు! ఒక్కడూ ఒక్కపైస విదిల్చడు. ఇన్‌సెంటివ్ డబ్బులన్నా దొరుకుతాయంటే ఈ బేవర్స్ పాస్ లొకటి నా ప్రాణానికి, ఆ లగేజికి పంథొమ్మిదిన్నర కడతారుగానీ డ్రైవర్‌కి పది రూపాయలివ్వడానికి ఈ పాసింజెర్స్ ఏడుస్తారు–ఛూ!" అంటూ అందర్నీ తిడుతూ బస్ నడప సాగాడతను.

ఎప్పటికయినా హైద్రాబాద్ చేరగలమన్న ఆశతో అందరం నిశ్శబ్దంగా కూర్చున్నాం బస్ చేసే వింత శబ్దాలు వింటూ*



దీపశిఖ

శ్యామలారాణి

"నేను హార్ట్ గురించి చదువుకుని హార్ట్ స్పెషలిస్ట్ అయ్యాను. దీని బదులు..మనసు గురించే చదువుకునిఉంటే బాగుండేదేమో కదూ!"

"........."

"నీ మనసులో ఏముందో తొంగి చూడగలిగేవాడినేమో!"

నా శరీరం సన్నగా వణుకుతూంది.

"సారీ! నిన్ను బాధించాలని కాదు."

"............."

"ఫ్లైట్ టైమవుతూంది. వస్తామరి. ఈ పదిరోజులూ ఒంటరిగా ఎలా గడుపుతావో!"

కారు జుర్రున సాగిపోయింది.

మనసు!

ఆ మనసేమిటో తెలుసుకున్ననాడు ఇతని నిర్ణయమేమిటి?

నేను రాసుకున్న నా గాథను మొదటినుండీ తిరిగి చదువుకోవటం ప్రారంభించాను.

♦ ♦ ♦

నేను బెనారస్ వెళ్ళి ఉండకపోతే ముకుల్ చక్రవర్తి ఎవరో! నేనెవరో!


అసలు నేనక్కడికి ఎలా వెళ్ళవలసివచ్చిందో తలచుకుంటే ఆరోజు...ఆరోజు....

నా పుట్టినరోజున జరిగిన సంఘటనలన్నీ గుర్తుకొస్తాయి.


నా పేరు దీపశిఖ.

....

కొత్త సీరియల్ సరికొత్త సీరియల్



ఏదో వ్రత కథలు చెప్పినట్లుగా కనీసం సంవత్సరానికోమారైనా అమ్మకో, నాన్నగారికో నాకాపేరెందుకు పెట్టేరో చెప్తూండటం పరిపాటి అయిపోయింది.
మా నాన్నగారు రాజశేఖరశాస్త్రి. పేరుపడ్డ వకీలు. ఆయన ఏంమాటాడినా ఏపని చేసినా పాయింటుండాలనే వ్యక్తి
నేను పుట్టిన వేళకి కొత్తగా ఇల్లు కట్టేరట ఇంటికి అన్ని సుస్తాబులూ అయ్యేయి కాని కరెంటు మాత్రం రాలేదట.
అలాంటి ఇంట్లో ఓ అర్ధరాత్రివేళ నేను పుట్టానట. ఇంట్లో ఎన్ని నూనె దీపాలు వెలిగించినా అవన్నీ నన్నుచూసి తలలువాల్చుకున్నాయని పోయెటిక్‌గా చెప్పిందట. మా అమ్మమ్మ తన కవితా ధోరణిలో.
అంతవరకూ ఇంటికి కరెంటు రాలేదని దిగులుచెందుతున్న నాన్నగారు ఆనందంగా ఆవేశంగా అన్నారట. 'మరే నా ఇంట్లోనే పుట్టింది దీపశిఖ' అని. మా అమ్మ రాజ్యలక్ష్మి నాన్నాగారి అడుగుజాడల్లో నడచుకునే అనుకూలవతి. ఆయన నోటంట ఆమాట రాగానే 'ఈ దీపానికి నామకరణం జరిగిపోయింది' అందట సంతోషంగా.
అంతే-నాకదే పేరు స్థిరపడిపోయింది.
నాకొక్కతే చెల్లెలు. పేరు ఇందుమతి. నా తర్వాత మూడేళ్ళకి పుట్టింది అబ్బాయి పుట్టలేదని నాన్నాగారు అసంతృప్తి చెందుతారేమోనని. భయపడిన అమ్మ అదేమీ పైకి కనిపించనీయకుండా నవ్వుతూ
'మీ కూతురు దీపశిఖ అయితే నా కూతురు అందాల చందమామ, అందట. 'మరేం అయితే! ఆపేరే పెట్టుకో' అని సంతృప్తిగా ఎత్తుకున్నారట
వాళ్ళిద్దరి అన్యోన్యత అలాంటిది మరి!
అది నా ఇరవై ఒకటవ పుట్టినరోజు-ఆరోజుకో ప్రత్యేకత ఉంది.
నేను బి.ఎ. ఫైనల్ పరీక్షలు రాసి ఫలితాలకోసం ఎదురుచూస్తున్నాను తప్పక ఫస్ట్‌క్లాస్ వస్తుందని తెలుసు. ఎమ్.ఎ చదవాలని నా పట్టుదల పెళ్ళి చేయాలని అమ్మ సహజమైన ఆరాటం-మా ఇద్దరి వాదులాటల మధ్య నాన్నగారి తీర్పు. గెలుపు నాదే.
"మీ అమ్మ మాటలకేం, హాయిగా చదువుకోరా దీపూ!" కొంటెగా నాన్నగారు ఎప్పుడు తనవేపై వేయి అన్నా అమ్మ చిన్న బుచ్చుకోదు. రవంత అలక నటిస్తుంది. తాను నాకు ప్రతిగా మాట్లాడుతూన్నప్పుడు నాన్నగారి సమర్థింపు నాకే రావాలని నేనే గెలవాలని ఆమెకు అంతర్గతంగా కోరిక-నేనెంత అదృష్టవంతురాలిని?
అందుకే ఆ పుట్టినరోజు నాకు చాలా వేడుకగా ఉంది. ఎమ్.ఎ. లో చేరటానికి అప్లికేషన్‌ఫారం నింపుతున్నాను. నాన్నగార్ని అమ్మనింకా ఏదో అంటూ ఉడికిస్తున్నారు.
"ఆగర్వం కాస్త దాచుకోండి. ఆడపిల్లల తండ్రి మీరు!" అమ్మ నవ్వుతూనే అంటిస్తూంది.
"అందుకే మరింత గర్వం నాకు, ఏరా దీపూ! మీ అమ్మ మరీ పాతకాలం మనిషి కదూ!" అంటే నేనొక చిరునవ్వుతోనే నాన్నగారి పక్షం.



"అవును బాబూ! మీ తండ్రీ కూతుళ్ళిద్దరూ ఎప్పుడూ ఒకటే. ఒప్పుకున్నాను కదా" ఫోన్ మోగింది.
పామిస్ట్ మామయ్య! ఆయనకలా పిలవడమే అలవాటు. నాన్నగారి చిన్ననాటి స్నేహితుడు. హస్త సాముద్రికంలో అందెవేసిన చేయని పేరు. ఒక్కొక్కరోజు ఒక్కొక్కఊరిలో ఉంటాడు. ప్రోగ్రాం ముందుగానే పేపర్లలో వస్తుంది ఎన్నిలక్షల చేతులు చూసాడో తెలియదు కాని లక్షాధికారి మాత్రం అయ్యేడు.
ఒక గంట మా యింట్లో గడపటానికి వస్తానంటే నాన్నగారాయన్ని భోజనానికి రమ్మన్నారు. ఆయన సరదా మనిషి. నా పుట్టినరోజు ఆనందం రెట్టింపయింది.
అసలే భోజన ప్రియుడు. అందులో విందుభోజనం, తాంబూలం బిగించిన మీదట మనిషి మంచి ఖులాసాగా నిండుగా ఉన్నాడు.
ఎప్పుడూ లేనిది అమ్మకలాంటి కోరిక ఎందుకు కలిగిందో తెలియదు. "అన్నయ్యా! మా దీపూ చెయ్యి చూసి పెళ్లెప్పుడవుతుందో కాస్త చెపుదూ!" అంది.
నమ్మకం లేని నాన్నగారు చిన్నవెటకారంగా నవ్వేరు.
"అందరికీ అయితే ఏభై వీడికయితే వంద-నాఫీజు సంగతి తేల్చుముందు. అప్పుడు చూస్తాను దీపూ చెయ్యి" అన్నాడాయన.
"అయినా పోనిస్తూ నాకూ, నాకూతురికీ అలాంటి నమ్మకాలేమీ లేవు." అనేసారు నాన్నగారు.
"అదేం కాదు, వందరూపాయలడిగినందుకు అసలు భయం!" కవ్వించి వదలిపెడితే పౌరుషం వచ్చింది నాన్నగారికి.

"వందేం ఖర్మరా? ఐదువందలు తీసుకో! నువ్వు చెప్పింది. చెప్పినట్టు జరక్కపోతే మాత్రం నీ ముక్కుపిండి మూతువేలు వసూలు చేస్తాను ఏమనుకున్నావో. ఆఁ ఇప్పుడు చూడి " అన్నారు.

నమ్మకాల మాట ఎలా ఉన్నా అంత పేరున్న పామిస్ట్ మామయ్య నా చేయి చూసి ఏంచేప్తాడోనని నాకు కుతూహలంగా ఉన్నమాట మాత్రం నిజం.

నాచేయి పట్టుకు చూసి "ఊఁ, ఏంచెప్పాలి నీకు?" నవ్వుతూ అడిగాడాయన.

"చదువెలా సాగుతుందో చెప్తేచాలు" అన్నాను. ఇంగ్లీష్ లిటరేచర్‌తో 'డాక్టరేట్' తీసుకోవాలని నా కోరిక.

ఆయన నాచేతిని పదేపదే పరిశీలనగా చూస్తున్నాడే కాని వెంటనే జవాబు చెప్పలేదు.

"ఆ ప్రశ్న అడిగే అవసరం లేదురా దీపూ! లక్షణంగా సాగుతుంది. చదవడానికి నువ్వు, చదివించడానికి నేను సిద్ధంగా ఉన్నప్పుడు సాగకేం చేస్తు ంది?" నాన్నగారు సగర్వంగా సవాల్ చేస్తున్నట్టే అన్నారు.

"బ్రహ్మాండమైన చెయ్యిరా బాబూ నీ కూతురిది! గొప్ప అదృష్టవంతురాలు ఇక ఈ చదువులూ-సాములూ అంటావా వాటిసంగతికేమిలే!" వందోమాట తేలిగ్గా అన్నాడాయన.

"అంటే? దీపుకీ చదువింక అబ్బదంటావా?" నావంతు కంగారుకూడా నాన్నగారే పడిపోయారు.

"చూసావా అన్నయ్యా! వీళ్ళిద్దరూ సాముద్రికంమీద నమ్మకంలేని తండ్రీ కూతుళ్ళట పాపం!" సమయంచూసి ఓ చురక వేసింది అమ్మ సున్నితంగానే.

"నేననుకున్నది జరగదా అయితే!" నేను డీలాపడిపోయాను.

"అనుకున్నవన్నీ ఎప్పుడూ జరగవు తల్లీ!"

నా ముఖం చిన్నబోవటం నాన్నగారు సహించలేకపోయారు.

"ఇక చాల్లేరా బాబూ నీ జోస్యం. ఇవన్నీ ఎవడు నమ్మమన్నాడు? నీ ఫీజు తీసుకుని మమ్మల్నిలా వదిలిపెట్టు!" అని నాన్నగారంటే "నోరు ముయ్యరా ముందు!" అంటూ తన జేబులోంచి వందరూపాయలు తీసి నాచేతిలోపెట్టి నన్ను దీవించి ఎప్పటిలా హాయిగా నవ్వుకుంటూ వెళ్ళిపోయాడాయన.

అంతవరకూ అతి ఉత్సాహంగా ఉన్న నన్ను అదొకరకమైన నీరసం ఆవరించింది. ఇదివరలో పామిస్ట్ మామయ్య తప్పుడు జోస్యాలు చెప్పిన కథలు నాన్నగారిచేత మళ్ళీ చెప్పించుకుని సంతృప్తి పడ్డాను.

పుట్టినరోజున దైవదర్శనం చేయాలని అమ్మ నన్ను తీసుకుని గుడికి బయలు దేరింది కార్లో.

సన్నని వానపడి రోడ్లు తడిగా ఉన్నాయి.

ఉన్నట్టుండి గిర్రున తిరిగినట్టయింది.

మా కారు స్కిడ్ అయి చెట్టుకు ఢీకొంది. (సశేషం)

మీరేమంటారు?

మాలతీచందూర్

తెలుగు పాఠకులు కొత్త శీర్షికలని, రచనలలో కొత్త ప్రయోగాలని నిండు మనసుతో ఆహ్వానిస్తున్నారన్నది మరొక సారి రుజువయింది. 'మీరేమంటారు?' అన్న యీ శీర్షికకు-మేము అనుకున్న దానికంటే ఎక్కువ ఆదరణ కలిగింది. అసలు యిటువంటి శీర్షిక గూర్చి మొదట 'జ్యోతి' ఎడిటరు శ్రీ రావతి గారితో చర్చిస్తున్నప్పుడు- ఆమె నాకంటే ఎక్కువ వుత్సాహమూ, పాఠకులమీద అమిత నమ్మకమూ వుంచి, ఇది తప్పకుండా విజయవంతం అవుతుంది. ఇటువంటి అభిప్రాయ వేదికని పాఠకులు తప్పక ఆదరిస్తారు-అని భరోసా యిచ్చారు.

నాడు ఆమె నమ్మకం సరి అయినది, నాలోని సందేహాలు అనవసరమైనవి-అన్న విషయం పోస్టులో వచ్చిన అభిప్రాయాల సంఖ్య రుజువుచేసింది. మేము అనుకొన్న దానికంటే పాఠకులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. స్థలాభావం వల్లనూ- కొన్ని అభిప్రాయాలు మరీ పేలవంగా వుండటం చేతనూ అన్ని పత్త్రాలూ ప్రచురించలేదు. మిగతా అభిప్రాయాలు వచ్చే సంచికలో ప్రచురిస్తాము. ఆ అభిప్రాయాల్తోపాటు పై నెలలో, మరో ప్రముఖ రచయిత నవల చెప్పబోతున్నాము. చలం ఎంతటి విశృంఖలత-ఆధునికత కావాలన్నారో-యీ రచయిత అంత సనాతనత్వాన్నీ, కట్టుబాట్లనీ గురించి చెప్పారు. ఆయన నవలలోని కొన్ని వివాదాస్పదమైన భాగాలు రాబోవు నెలలో చెబుతాము పాఠకుల అభిప్రాయాలపై చర్చా వేదికగా!

ఉద్దేశ్యం మీ శీర్షిక ప్రకటించిన అంశాలు, ఉటంకించిన విషయాలు పూర్తిగా తప్పుదారి పట్టించేవిగా ఉన్నాయి.

నా విశ్లేషణ ప్రకారం; చలంగారు ధ్వజమెత్తినది ఆ రోజుల్లోని భార్యాభర్తల దాంపత్య సంబంధాల మీద. భర్త కేవలం తన కామ తృష్ణ తీర్చుకునే సాధనంగానే భార్యని చూస్తున్నాడని ఆ రోజుల్లో చలం వాపోయారు ఆయన విశ్లేషణ నిజానికి చాలా శాస్త్రబద్ధమైనది, సమ్మతమైనది. భార్యాభర్తలు ప్రేమికులుగా గడపాలన్నారు. స్త్రీ మాత్రమేకాదు, పురుషుడు కూడా తత్సమానమైన ప్రేమామృతాన్ని తన స్త్రీ మీద కురిపించాలన్నారు. అది పొందలేని స్త్రీకి, పొందే అవకాశం వస్తే, తప్పకుండా దానిని అందుకునే "స్వేచ్ఛ" ఉండాలన్నారు. అయితే ఆ స్వేచ్ఛని నిర్వచించుకోడంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతుంటాయి. ఎవరి అభిప్రాయాలేమైనా, మొట్టమొదట

స్త్రీకి తన భాగస్వామిని ఎన్నుకోడంలో స్వేచ్ఛ ఉండాలి. అదే చలంగారు చెప్ప కయే చెప్పింది. స్త్రీ గానీ పురుషుడుగానీ ఆరోగ్యవంతమైన మనఃప్రవృత్తి ప్రకారం పరస్పరావగాహనతో, ప్రేమతో జీవితంలో ఒకరితో గడపటానికి యిష్టపడతారు. అయితే ఒకవేళ వారిరువురూ పూర్తిగా దాంపత్యజీవితంపట్ల సంతృప్తి చెందుతూ కూడా, ఇంకా మరొకరితో సంబంధాలకోసం ప్రయత్నిస్తేమాత్రం అది పూర్తిగా వ్యభిచారమే. ఒక విధమైన మానసిక బలహీనత. పరిపూర్ణ ప్రేమికులు కారు. రాజేశ్వరి అమీర్‌ని, ఎంత బాధపడినప్పటికీ ఆ విషయంలో అతని బలహీనతని మన్నించినా,అమీర్ మాత్రం తట్టుకోలేక ఆత్మార్పణ గావించుకున్నాడు. అంటే పురుషుడుతన మనః ప్రవృత్తి ప్రకారం తనదైన స్త్రీని మరొకరితో చూసి తట్టుకోలేనంత బలహీనుడు అని తెలుస్తుంది. అయితే యిప్పుడు స్పందననుభవించలేని భార్యాభర్తలు విడిపోయే స్వేచ్ఛ ఉన్నది.

ప్రేమించే స్త్రీ పురుషుల్లో పిల్లల మీద కోర్కె ఉండక పోవచ్చునేమో కానీ, ప్రేమించుకునే భార్యాభర్తలు మాత్రం పిల్లల్ని తప్పకుండా కోరుకుంటారు. వారిలో తమ అనురాగ ఆప్యాయతల్ని చూసుకుంటారు.

త.వెం. నరసింహం, రాజమండ్రి—3

ప్రేమార్పణ: గుడిపాటి వెంకట చలంగారి 'మైదానం' నవల మీద, నవల లోనుంచి ప్రచురించిన కొన్ని యధాతథమైన భాగాల మీద మాత్రమే 'నా' అభిప్రాయం. ఈ అయిదు సన్నివేశాలూ చాలు చలంపాత్ర పోషణ గురించి తెలుసుకొనటానికి. స్త్రీ పురుష స్వభావాల నిర్వచనం తెలుసుకొనటానికి ఈ ఒక్క నవల చదివితే చాలు అనిపిస్తుంది.

1) చాలామంది ప్రేమ మనసుకు సంబంధించినది, సెక్స్ శరీరానికి సంబంధించినది అని అంటారు. కాని మనసు లేని సెక్స్‌లో ఆనందము లేదు.అలాంటి శరీరాల ఐక్యతవలన మనసులో కలిగే 'ఫ్రస్ట్రేషన్'కి భాష వుండదు. అందుకే రాజేశ్వరి అలా బాధపడ్డంలో అసహజం ఏమీ లేదు. సంఘం ఆమెకి ఇచ్చిన గృహిణి అనే 'స్టాటస్' వలన భర్త సన్నిధిలో సుఖపడలేక పోవచ్చు. కానీ ఈ విషయం ఒప్పుకునే ధైర్యం చాలామంది మహిళలకు లేకపోవడం వలనే, ఒకరకమైన 'హిపొక్రెటిక్' జీవితానికి అలవాటు పడిపోతున్నాము. చలం చెప్పిన మానసిక ధైర్యం మనకు కూడా ఉన్నపుడు అవకాశం వస్తే ఆమెలానే మనమూ చేస్తాం. ఎందుకంటే ప్రతి స్త్రీ తనకు ఇష్టమయిన పురుషుని స్నేహంలో, జీవితంలో ఒక్క క్షణం గడిపితే చాలని మనసులో అనుకుని తీరుతుంది. అంత మాత్రాన ఆమె పతిత కాదు. పతితకు కూడా ప్రేమించే మనసువుంటుంది, కాని ఈ సమాజపు కట్టుబాట్లు ఏ స్త్రీని అలా మానసికంగా కూడా పరిణతి చెందటానికి దోహదం చెయ్యవు.

2) రాజేశ్వరి మానసిక సంఘర్షణ నిజమయిన ఆడమనసుకి ప్రతీక. అమీరు ప్రవర్తన కూడా మగవాడి స్వభావాన్ని గుర్తు చెయ్యటం సహజం.అతడు పరాయి

ఆడదాన్ని తన ఎదురుగా ముద్దుచేస్తోంటే ఒక్క క్షణం మామూలు ఆడదాని లాగే బాధపడటం **కూడా సహజం**. కానీ ఆ ప్రేమ మానసికమయినదీ, సరిహద్దులు లేనిదీ అవడం వల్లనే, అమీర్ పురుష ప్రవృత్తిని అంత తేలిగ్గా క్షమించి, అతని కోసం ఏమైనా చెయ్యాలనీ, అసలు తనేం చెయ్యగలననీ ఆలోచించింది. ఇది నిజానికి ప్రతిఫలం ఆశించకుండా ప్రేమించే **మనసుకు మాత్రమే వచ్చే ఆలోచన**. అందుకే చలం సృష్టించిన రాజేశ్వరి, అమీర్ పాత్రలు చిరస్మరణీయం. ఈ రెండు పాత్రలూ కూడా 'హిపాక్రసీ' లేని స్త్రీ పురుష సంబంధం సర్తు చేస్తాయి.

3). **అతి సహజంగానే**-ప్రతి స్త్రీలానే-మాతృత్వాన్ని ఆహ్వానించిందామె. కానీ ఆమె ప్రతి స్త్రీ లాంటి**ది** కాదు. ఆమే రాజేశ్వరి. అందుకనే ఆత్మార్పణం, దేహార్పణ**తో** పాటు మాతృత్వాన్ని కూడా అర్పించుకుంటుంది. అమీరు కూడా ఆమెను అలా కోరటం**లో తప్పులేదు**. అతను **పురుష** స్వభావానికి ప్రతీక. ఆమె ప్రేమని ఎవరికీ **పంచ**డానికి ఇష్టపడదు.

4) చలం రాజేశ్వరి ఒక్క ప్రేయసే **కాదు**- ఆమెలో సహజమైన మాతృత్వం **వుం**ది. ఎందుకంటే **అమ్మ** మాత్రమే తన పిల్లల ఆకలి తెలిసి అన్నం పెట్టగలదు. అందుకే ఆమె మీరాకి, అమీర్‌కి అన్నం పెట్టి ఆకలి తీర్చాలని చూస్తుంది. **గానీ** అమీర్ మనస్తత్వం గురించికానీ అందుబాటులోలేనివాటిగురించికానీ ఆమెకి **ఆలో**చనరాదు. **అతి**మామూలుగా వాళ్ళిద్దరికీ ఒకే ముద్దు**కు**లో **అ**న్నం కలిపి, ముద్దలు పెట్టబోయింది- అమీర్ ఆమెని కసురుకోటంలో, తిరిగి ఆమెని అన్నం తినమని **అ**డగడంలో అతని సహజ ప్రవృత్తి బయట**ప**డింది. నిజానికి అతను ఎన్నడూ తనలోని రాగద్వేషాలని దాచుకొందుకు ప్రయత్నించలేదు. రాజేశ్వరే ఇద్దరికీ కలిపి అన్నం పెట్టడము **సహజ**మనుకుంది. ఎందుకంటే ఆమె **మానసి**కంగా పరిణతి చెందిన స్త్రీ. రెండు విరుద్ధ పురుష ప్రవృత్తుల మధ్య తాను నిలబడి**వు**న్నానన్న సంగతి మరిచిపోయింది. మీరా వారిద్దరినీ, మీఇద్దరూ ఒకటే **సుమా**, అన్నట్లు చూడడం సహజమే. ఎంతయినా అతనిది చిన్న పిల్లవాని స్వభావము. అమీర్ పాత్రలో, యీ చిన్న సన్నివేశంలో. అమ్మ ప్రేమంతా తనది కావాలని మారాముచేసే పసిపిల్లల మనస్తత్వం కనిపించింది.

5) రాజేశ్వరి, ప్రేమ విషయంలో అందరికంటే **మానసికంగా** చాలా ఎత్తుకు ఎదిగిపోయింది. ఆమె ప్రేమకు భేదాలు **లేవు**. ఆమె తన ప్రేమని అమీర్‌కేకాదు, మీరాకు, బహుశా వాళ్ళలాంటి ఇంకో వ్యక్తికికూడా **పం**చి పెట్టగలదు. అయితే ఆమెను **మా**నసిక వ్యభిచారిగా భావించకూడదు. ఆమె **ఒక** అలంబన. అందుకనే అమీర్‌లాంటి సహజ పురుషప్రవృత్తిగల మగవా**డు మానసికంగా** ఆమెలాగా అంత ఎత్తుకు ఎదగలేక పోవటం సహజం. తను ఎలాంటి వాడయినా, తన ప్రేమ**లో** ఎవరికి **భా**గం పెట్టడము ఇష్టంలేక, ఆమెకు యిష్టమైన మీరాకు కానీ, ఆమెకి కానీ కొంచెమయినా**హా**ని చేయకుండా తనని తానే హత్యచేసుకున్న



పిచ్చిప్రేమికు**డు**. నాకెందుకో రాజేశ్వరి అతని 'లెవెల్' దిగివచ్చి అతన్ని రక్షించుకోవలసినదని నిపించింది. నేను నా **పరిధి**లో ఇంకా చ**లా**న్ని సరిగ్గా అర్థం చేసుకోలేదేమో! ఏది ఏమైనా చలం సృష్టించిన రాజేశ్వరి, అమీర్ పాత్రలు శాశ్వతమైనవి. **అ**వి రెండు మనస్తత్వాల **ప్ర**తిరూపాలు. ప్రేమ కోసం పుట్టి, ప్రేమనుపంచి, ప్రేమను అనుభవించి, ప్రేమ కోసం చస్తే కానీ నాకు అర్థమవవు **అ**ని అనుకొంటున్నాను.

- జి. భానుమతి, హైదరాబాదు.

స్వాతంత్ర్యం 'మైదానం' నవల శీర్షికలో వివరించిన (1) లేచిపోయిన రాజేశ్వరి తలంపు యొక్క భావం (2) డబ్బుకోసమూ లేక చంద్రుడితో సహవాసమనా- అనుకునే నిర్ణయమనో భావం (3) చూడు, ఆ పొట్ట గ్గర వ్యవహారం బాగుండలేదని ఎట్లాననా్న వదిలించుకో అనే అవివేక మనస్సు ప్రాద్బలం (4) **మీ**రాని అన్నానికి రమ్మని అనుకునే తప్పుసవరించు వివేకం. ఈనాల గు భావాలూ పాఠకులు తనవూహలు అనుకరించాలని రచయిత వుద్దేశ్యం గల వాడై నట్టు, మహిళలను చదవకుండా, ఒకవేళ చదివి**తే**, మహిళల మనస్సు**లో** కోరిక కలుగునేమోయని, కలుగకుండా శీర్షికలో తెలియచేసిన భావం మహిళాలోకం అనుసరించుటకే మైదానం నవల ముఖ్యోద్దేశ్యమని పాఠకులు అను**కు**నేట్లు **ర**చయిత గార్ని అట్టి అభిప్రాయం యాభై సంవత్సరాల క్రితం నిజంగా **వుం**టే, కేవలం మహిళలు అనుకరించగల **అ**ప్పటి ఆదర్శ స్వభావాలకు, మహిళామేధా శక్తికి, అప్పట్లో పాఠకులకు గల భారతదేశ స్వాతంత్ర్య వాంఛకు రచయిత అసూయ **పడి**, పాఠకులను హీనాతిహీనులుగా, మానసిక వ్యథ కలిగించుటకు శీర్షికలు వ్రాసే వాడికి దారి చూపించారను కుంటాను.

(5) శీర్షికలోని భావం (మైదానం నవల ఆధారంగా) "ఆరాత్రి నీళ్ళలో, యిసక

రిపబ్లిక్ దినోత్సవ శుభాకాంక్షలు
ప్రజా సంక్షేమానికి పథకాలు

శ్రీ ఎన్. టి. రామారావు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక ఏడాది పాలన పూర్తిచేసిన సందర్భాన్ని పురస్కరించుకుని అనేక పాలనా సంస్కరణలను సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రకటించింది.

పాలనా సంస్కరణలు :

- మండలుల ఏర్పాటు

  ప్రభుత్వ పరిపాలనను ప్రజలకు మరింత సన్నిహితంగా తీసుకు వెళ్ళే ప్రయత్నంగా 1,200 మండలుల ఏర్పాటు.

  ప్రతి 35,000 నుంచి 55,000 జనాభాకు గ్రామాలన్నిటికీ అభివృద్ధి కేంద్రంగా తోడ్పడే ఒక మండల్ ఏర్పాటు.

  ఈ కొత్త పాలనా విధానంలో రెవిన్యూ, వ్యవసాయం, పశుపోషణ, సహకారం, వైద్యం, ఆరోగ్యం, పోలీసు శాఖల కార్యాలయాలన్నీ ఒకే చోట వుంటాయి.

- గ్రామాధికారులు

  రాచరిక పాలనకు అవశేషంగా మిగిలిన గ్రామాధికారుల పదవులన్నీ రద్దు. వారి స్థానంలో గ్రామ సహాయకుల నియమకం.

బలహీనవర్గాలకు చేయూత :

- 1,800 రూ. ల కన్న తక్కువ వార్షికాదాయంగల వితంతువులకు నెలకు రూ. 50 లు పింఛను.

  ఈ ఏడాది సుమారు 50,000 మంది వితంతువులకు ఈ సహాయం.

- అనాథలకు సేవ

  అనాథల కోసం ఇంకా కొన్ని ఆశ్రయ గృహాలు.

- మండల్ కమీషన్ నివేదిక

  వెనుకబడిన తరగతులకు సంబంధించి మండల్ కమిషన్ సిఫారసులు అమలు.

ప్రజాభ్యుదయానికి పాలనా సంస్కరణలు

అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం :

- అల్ప సంఖ్యాక వర్గాల ఆర్థిక సహాయ సంస్థ

  అల్ప సంఖ్యాక వర్గాల కోసం ప్రత్యేకంగా ఒక సంస్థ ఏర్పాటు.

- అల్ప సంఖ్యాక భాషా వర్గాల వారి పిల్లలకు

  వారి మాతృభాష బోధనకు సౌకర్యాలు.

ఇతర సంక్షేమ చర్యలు :

- విద్యార్థులకు ఉచితంగా బస్సు ప్రయాణం

  12 సంవత్సరాల లోపు విద్యార్థులు పాఠశాలకు వెళ్లి రావడానికి రోడ్డు రవాణా సంస్థ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం.

- భూమి శిస్తు రద్దు

- పారిశ్రామిక కార్మికులకు ఆయా యాజమాన్యాల భాగస్వామ్యంతోనూ, మధ్య తరహా, లఘు పరిశ్రమల్లోని కార్మికులకు ప్రభుత్వ సహాయంతోనూ గృహ వసతి కల్పన.

- కుటుంబ సంక్షేమం

  రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కూడా కేంద్ర ప్రభుత్వోద్యోగుల మాదిరిగా కుటుంబ సంక్షేమ ప్రోత్సాహకాలు వర్తింపు.

సంస్కృతీ వికాసం, సినీ పరిశ్రమాభివృద్ధి :

- జిల్లా సాంస్కృతిక కేంద్రాలు

  ప్రతి జిల్లాలో క్రీడలు సంస్కృతిక కార్యక్రమాలు, యువజన సంక్షేమ కార్యకలాపాల అభివృద్ధికి ఒక్కొక్క సాంస్కృతిక కేంద్రం ఏర్పాటు.

  సినీ పరిశ్రమకు ప్రోత్సాహం

  ఆంధ్రప్రదేశ్‌లో సినీ పరిశ్రమాభివృద్ధికి మరిన్ని ప్రోత్సాహకాలు ప్రకటన.

ప్రజాభ్యుదయానికి ప్రభుత్వ దీక్ష — అదే ప్రజలకు శ్రీరామరక్ష.

డి. ఐ. పి. ఆర్. ఆంధ్ర ప్రదేశ్. LR.2/PDL/ADVT/C4/84 D/19-1-84

లో, చికట్లో మిరా తనదాన్ని చేసుకున్నాడు." అని తెల్పే రూపకల్పన పాఠకుల పురుషత్వాన్ని కించపరిచి మహిళలను చరిత్ర హీనులుగా చేయు, శృంగార వూహలుగా పాఠకులకు అనిపించాలనే రచయిత కల్పించిన స్వభావం ఆయియు, అందువల్ల పాఠకులకు తమ మనోభావాలకు గర్వించదగు జీవితం సాగించు తలంపులు లేనివారని, శీర్షికల ద్వారా మైదానం శృంగార నవలగా వర్ణించినతీరు, ఆత్మతృప్తినీయవనీ శీర్షిక రాసినవారు అర్థం చేసుకోవాలి.

నేను మాత్రం మానసిక స్వాతంత్రం శృంగార జ్ఞానంకోసం రచయిత అభిప్రాయాలను అంగీకరించను.

– పి. నాగేశ్వరరావు, విజయవాడ-2

నేనిలా అంటాను

తాజ్‌మహల్ చూడ్డంలో ఆకర్షణ ఉంది. అవకాశం ఉన్న వాళ్ళెవరయినా పోయి చూడవచ్చు. లేకపోవడంలోనూ ఆకర్షణవుంది. అవకాశం ఉన్నా, పరిస్థితులు అనుకూలించినా అందరూ చేయలేని పని అది. అందుకు ధైర్యం కావాలి. తెగింపు రావాలి.

'మైదానం'లో ఓ విధంగా రాజేశ్వరే ఎక్కువ నష్టపోయింది. అమీర్ కోసం ఎన్నో త్యాగాలు చేసింది. మరో స్త్రీని స్వయంగానే అతని వద్దకు చేర్చింది. అతని అనురాగం కోసం తన గర్భంలోని శిశువుని పోగొట్టుకుంది. 'నీ బిడ్డ అమీర్, అని తన ఆవేదనను వ్యక్తం చేస్తూనే అతడు గొప్ప వ్యక్తిత్వం ఉన్న మనిషిగా ఊహించుకుంది.

అమీర్ మీరాల మధ్య నలిగి పోయింది. ఒకరు గలగలపారే సెలయేరయితే మరొకరు నిశ్చలమైననది. ఇద్దరూ తనకిష్టమే. అదే అమీర్‌కి ప్రాణ సంకటమైంది. రాజేశ్వరికి కఠిన శిక్ష అయింది.

అమీర్ మొదటినుండి స్వార్థంతో ప్రవర్తిస్తున్నట్లు కనిపిస్తాడు. పరాయిస్త్రీ కోసం పరితపించడం, మీరాతో భోజనం చేయడానికి వ్యతిరేకించడం, రాజేశ్వరి గర్భాన్ని విచ్ఛిన్నం చేయించడం, తన అసూయను బహిరంగంగా వ్యక్తం చేయడం ఇందుకు కొన్ని ఉదాహరణలు.

కాని అతని ఆత్మహత్య సంఘటనతో ఆమె మీద అతనికున్న అపారమైన ప్రేమ వ్యక్తమౌతుంది. అది రాజేశ్వరి త్యాగాలకంటే వున్నతమైనది. ఆమెను పరాయివాళ్ళు పంచుకోవడం తాను భరించలేకపోయాడు. ఆమెలా సర్దుకుపోయే హృదయం తనకిలేదు. ఐనప్పటికీ, ఆమెకే ప్రమాదమూ తలపెట్టకుండా, తనకుతానే ఆత్మార్పణ చేసుకున్నాడు.

అమీర్‌ది చంటి బిడ్డలా, తాను కోరుకుంది కావాలని మారాం చేసే మనస్తత్వం. రాజేశ్వరిది తన బిడ్డలను పక్షపాతం లేకుండా సమాన దృష్టితో చూసే తల్లి మనస్తత్వం. ఇది అసమంజసమేమీకాదు. అసంభవం అసలేకాదు.

– జె డబ్ల్యు ఓ. పి. యస్. రెడ్డి

అభిప్రాయాలు పంపవలసిన అడ్రస్ :
మాలతీ చందూర్,
పోస్ట్ బాక్స్ నం. 2922,
మద్రాసు-4.

ప్రణయ వీచికలు

మూలం: బార్బరా కార్ట్‌లాండ్
అనువాదం: వాసిరెడ్డి సీతాదేవి

సీత త్రుళ్ళిపడి తలుపుకేసి చూసింది.

తలుపు చిన్నగా శబ్దం చేస్తూ కదులుతోంది. అది పాతకాలపు బరువైన తలుపు సీత భయం భయంగా చూడసాగింది.

వాళ్ళు ఇంతత్వరగా వచ్చేశారా? సీత లేవాలనుకొన్నది. శరీరంలోని శక్తి అంతా భూమి లాగేసినట్టుగా లేవలేక అలాగే చతికిలబడి కూర్చుండిపోయింది

తలుపు తెరుచుకొంటున్నది. వాళ్ళు కాదు!

అతను వచ్చాడు! తన ఫ్రెండ్ వచ్చాడు! తన మెసేజ్ అందుకొని వచ్చాడు!

తలుపు పూర్తిగా తెరుచుకొన్నది

సీత చివ్వున లేచింది. ఒక్కసారిగా అతని దగ్గరకు పరుగు తీసింది.

"నువ్వు వచ్చావా! వస్తావని తెలుసు! వచ్చావు-ఇక నాకు భయంలేదు. నువ్వు... నువ్వేనా ... ఆ అవును నువ్వే..." పిచ్చి దానిలా మాట్లాడుతోంది సీత.

అతను ఆమెను తన రెండుచేతులతో పొదివి పట్టుకొన్నాడు. గుండెలకు హత్తుకొన్నాడు. తల్లినుండి విడిపోయిన బిడ్డ ఒక్కసారిగా తల్లిని చూసి, ఆమె గుండెలకు హత్తుకుపోయినట్టుగా సీత అతని గుండెలకు హత్తుకుపోయింది.

ఆమెకు ఆనందంగా ఉంది. ఏడుపువస్తోంది అది కల అన్పిస్తోంది. వాస్తవం అని కూడా అన్పిస్తోంది.

* జరిగిన కథ *

తనని బంధించిన వాళ్ళే ఇంగ్లీషువాళ్ళనని తెలిసింది చీకటి గదిలోని సీతకు. వైస్రాయ్‌ని తన బాబాయి మార్చాలిట- ఇంగ్లీషువారి ఇష్టానుసారం బిల్‌పాస్ అవ్వాలిట-అందాకా తనకి బంధనం తప్పదట. తన అజ్ఞాత మిత్రుడికోసం ప్రార్థించింది- ఈలోగా ఆమెని బలత్కరించే వుద్దేశంలో వున్నారు కాపలావున్న ఆంగ్ల సైనికులు.

"నువ్వు నిజంగా వచ్చావా? ఇది వాస్తవమా? అయితే మరి మాట్లాడవేం? ప్లీజ్ మాట్లాడు" సీత పసిబిడ్డలా అంటున్నది. ఏడుస్తున్నది. ఆమె తలను అతని గుండెల మీద అశాంతిగా కదిలిస్తున్నది.

"నేను వచ్చాను సీతా! ఇది కలకాదు. పద! త్వరగా వెళ్ళిపోవాలి. వాళ్ళు వచ్చేస్తే కష్టం!"

"వాళ్ళు నన్ను ముద్దు పెట్టుకొంటారట. నాతో స్నేహం చేస్తారట. నన్ను... నన్ను..."

"పిచ్చి పిల్లా! ఇంకా ఎందుకు భయం? నేను వచ్చాగా?" అంటూ సీతను బయటకు లాక్కొచ్చాడు. తలుపు గడియవేశాడు ఎవరికీ అనుమానం రాకుండా లాంతరు ఆర్పేశాడు.

ఆమె చెయ్యి పట్టుకొని గబగబ మెట్లు దిగసాగాడు.

ఆమె ఏదో అనబోయింది. అతను మాట్లాడవద్దని వారించాడు. అతికష్టం మీద అతని చెయ్యిపట్టుకొని ఆ కొండ రాళ్ళ మెట్లు దిగుతోంది సీత. పరుగు లాంటి నడకతో ఇద్దరూ మైదానం చేరారు.

అప్పుడు సీత ముఖం ఎత్తి అతని ముఖంలోకి చూసింది. అప్పుడే వెన్నెల వస్తోంది.

"నువ్వు వచ్చావు. వస్తావని తెలుసు. అబ్బ ఎన్నిసార్లు నిన్ను పిలిచానో? నీకు నా పిలుపు వినిపించింది కదూ?" అన్నది సీత.

అతను చిరునవ్వు నవ్వాడు. సమాధానం ఇవ్వలేదు


ఆమె కళ్ళలో నీరు తిరిగింది. అతను ఆమె కన్నీరు తుడిచాడు.

ఒక్కసారిగా ఉద్రేకంతో ఆమెను రెండు చేతులతో బిగి కౌగిలిలో బంధించాడు. మరుక్షణం అతని పెదవులు ఆమె పెదవులను తాకేయి. ఆమెకు నక్షత్రాలు నవ్వినట్టూ, చంద్రుడు ఈర్ష్య పడినట్టూ, సమస్త సృష్టి ఆగి దిగ్భ్రాంతితో తననే చూస్తున్నట్టూ అనిపించింది.

తను మొదటి సారిగా ఒక పురుషుడి కౌగిలిలో బంధించబడింది. ఇంతకాలం తను వేచి ఉన్నది ఈ క్షణం కోసమే అన్నట్టుగా ఆమెకు అనిపించింది.

ఆమె కరిగి పోతున్నది. కరిగి అతనిలో కలిసిపోతు ది. రెండు అస్తిత్వాలు ఏకం అయినట్టుగా అనిపించింది.

అతను ఆమెను ఎత్తి గుర్రం మీద కూర్చో బెట్టాడు. తను కూర్చున్నాడు. ఒక చెయ్యి ఆమె నడుంచుట్టి ఉన్నది. రెండో చేత్తో కళ్ళెం లాగాడు.
గుర్రం దౌడు తీస్తున్నది. సీత మనసు కూడా ఉద్వేగంతో ఎగిరెగిరి పడుతోంది



గుర్రంతో పాటు. ఆమెకు మాట్లాడాలనిపించడంలేదు. అంతకుముందు అనుభవించిన ఆ మధురానుభూతిని మననం చేసుకుంటూ కూర్చుంది. ఆ అనుభూతిని శాశ్వితం చేసుకోవాలని ఉంది.

నిముషాల్లో నరకం నుంచి రక్షించి స్వర్గం చూపించాడు తన నేస్తం!

"ఇంకా అనుమానమేనా?" అతని కంఠం మృదువుగా ఉన్నది.

"నేను ఎక్కడున్నానో ఎలా తెలుసుకున్నావ్?" ఆమె కలలో మాట్లాడినట్లుగా అడిగింది.

"అదిసరే! నిన్ను ఒంటరిగా టూంబ్స్‌లోకి వెళ్ళొద్దని చెప్పాను. ఎందుకు వెళ్ళావు?"

"అవును! చెప్పావు! నిన్ను చూడాలనే ఆత్రంలో నీ హెచ్చరికను మర్చిపోయాను. ఆ ముందు రాత్రంతా నా ఆలోచనల్ని నీకు వ పిస్తూనే ఉన్నాను. అవి నీకు అంవలేదా?"

అతను సమాధానం ఇవ్వలేదు. సీత అతని ముఖంలోకి చూసింది. అతని ముఖం గంభీరంగా ఉంది.

"నామీద కోపం వచ్చిందా?" బెంగగా అడిగింది సీత.

"అవును కోపంగానే ఉంది. నీమీద కాదు. రెసిడెన్సీలో ఉన్న సెక్యూరిటీ సిబ్బందిమీద!"

"పాపం వాళ్ళతప్పేమీ లేదు. నన్ను కిడ్నాప్ చేస్తారని బెర్నెస్ అనుకొని ఉండడు".

అతను మాట్లాడలేదు.

"ఎవరు, ఎందుకు నన్ను అపహరించారో నీకు తెలుసా?"

"మీ బాబాయిని బెదిరిస్తూ ఉత్తరం వచ్చింది." ఆమె ప్రశ్నకు అతను సూటిగా సమాధానం ఇవ్వలేదు.

"నీకు ఆ విషయం ఎలా తెలిసింది?"

అతను సమాధానం ఇవ్వలేదు.

"నేను తెల్లవారి సమాధుల దగ్గరకు వెళ్తున్నానని ఎవరికి తెలుసు? అదీ నిన్ను చూడటానికే వెళ్తున్నట్టుకూడా తెలుసా?"

అతనిచెయ్యి ఆమె నడుముమీద బిగిసింది.

"ఇండియాలో అన్నీ అందరికీ తెలుస్తూనే ఉంటాయి. గాలిలో, ఆకాశంలో భూమిమీద-ఏది జరిగినా అందరికీ ఇట్టే తెలిసి పోగలదు."

"అంటే నన్ను ఇంగ్లీషు వాళ్లు కిడ్నాప్ చేసినట్టు నీకు వెంటనే తెలిసిపోయిందన్నమాట!"

"అకస్మాత్తుగా నువ్వు నా సహాయం కొరకు నన్ను పిలుస్తున్నట్టుగా అనిపించింది."

"అవును! రాత్రంతా నిన్ను తల్చుకున్నాను. ఆ కారణం వేరు. అసలు నేను బంధించబడినట్లు ఎలా తెలిసింది?"

అతను చిరునవ్వు నవ్వాడు. అతని నవ్వులో ఆమెకు ఎన్నో విషయాలు బోధపడినట్టే అన్పించి ఏమీ బాధ పడదు.


"నిన్ను అపహరించారని తెలిసింది అలా టూంబ్స్ దగ్గర అపహరించి నిన్ను ఎక్కడ బంధిస్తారో ఊహించగలను. నా ఊహ నిజమే అయింది. నేను ఊహించిన చోటునే నిన్ను బంధించారు."

"రెసిడెన్సీలో వారికి ఇలా జరిగిందని చెప్పారా?"

"లేదు. వెదుక్కుంటూ వచ్చాను."

అతని మాటలవల్ల సీత, అతనికీ ఈ విషయం రెసిడెన్సీలో చెప్పడం ఇష్టం లేదని అర్థం చేసుకొన్నది. అతను రెసిడెన్సీకి దూరంగా ఉంటాడనికూడా అన్పించింది. అతను ఏదో రహస్యం దాస్తున్నాడని కూడా అర్థం అయింది. అతను మారు వేషంలో ఉన్నాడని మొదటిరోజే ఆమెకు తెలిసిపోయింది. ఆమె ఎన్నో అడగాలని ఉంది.

"నిన్నరాత్రి బజార్లో అల్లర్లు జరిగాయనీ కొందరు చచ్చిపోయారనీవిన్నాను. అప్పుడు నువ్వే గుర్తొచ్చావు ఒకవేళ నువ్వే చచ్చిపోయావేమోనని హడలిపోయాను ఎంత భయపడ్డానో తెలుసా? అందుకే రాత్రంతా నిన్ను పిలుస్తూనే ఉన్నాను.



ఉదయం టూంబ్స్ దగ్గర కలుసుకోవలసిందిగా మెసేజ్ పంపిస్తూనే ఉన్నాను." పసిపిల్లలా చెప్పుకుపోతున్నది.

"నేను చచ్చిపోతే నీకు తెలుస్తుంది. రాత్రి నువ్వు పిలిచావు. నీ పిలుపునాకు అందింది."

"నేను సమాధుల దగ్గరకు వస్తున్నానని కూడా తెలుసుకున్నావా?"

"తెలుసుకొన్నాను"

"మరెందుకు రాలేదు?" టీజింగ్‌గా అడిగింది.

"వచ్చాను. కొంచెం ఆలస్యంగా వచ్చాను. నేను వచ్చేసరికే అంతా జరిగిపోయింది."

"ఆలస్యం ఎందుకు అయింది?"-అడగాలనుకొన్నది. కాని అడగలేకపోయింది. అడిగినా సరయిన సమాధానం తనకు రాదని ఆమెకు తెలుసు.

తను ఎన్ని ప్రశ్నలు వేసినా అతను చెప్పదల్చుకున్నంతవరకే చెబుతాడని ఆమెకు తెలుసు

ఇప్పుడవన్నీ అనవసరం. తను ఇప్పుడు అతని రక్షణలో ఉన్నది.

తనను రక్షించాడు. తనను గుండెలకు మరీ హత్తుకున్నాడు. ముద్దు పెట్టుకున్నాడు. అంటే అతను తనను ప్రేమిస్తున్నాడు. ఆ భావం మనసులోకి వచ్చీ రాక ముందే బుగ్గల్లో వెచ్చటిరక్తం పారాడింది ఆమె తలెత్తి అతని ముఖంలోకి చూసింది.

"నేను......"

"ఊం! నువ్వు......"

"నేను... నిన్ను ప్రేమిస్తున్నాను." గబుక్కున అని తల వంచుకున్నది సీత. అతను గుర్రాన్ని ఆపాడు. తలవంచి ఆమె కళ్ళల్లోకి చూశాడు. సీతకు అతను

కళ్ళల్లోనుంచి తన మనసులోకి చూస్తున్నట్టుగా అన్పించింది. ఆ చూపులు ఎంతో తీవ్రంగా ఉన్నాయి. మనిషి గుండెల్ని అవలీలగా కొలవగల శక్తి ఆ చూపులకు ఉన్నది.

"ఆమాట బాగా ఆలోచించే అన్నావా?"

"ప్రేమించానని చెప్పడానికి కూడా బాగా ఆలోచి చాలా?"

"అది ప్రేమా లేక వయసులో సహజంగా ఏర్పడే ఆకర్షణా..."

"కాదు... నేను నిన్ను ప్రేమిస్తున్నాను." మధ్యలో అందుకొని అన్నది.

"నేనుకూడా నిన్ను ప్రేమిస్తున్నానంటే నమ్ముతావా" అతను గుర్రాన్ని నడిపిస్తూ అన్నాడు. సీత మనసులో వెన్నెల పరచుకొన్నది. మల్లెలు గుబాళించాయి.

అవును తను అతన్ని ప్రేమిస్తున్నది. అతను ఎవరో తనకుతెలియదు. అయినా తను ఆ విషయాల గురించి తెలుసుకో వలసిన అవసరము లేదు. అతను చాలా బీద వాడయినా- మురికి వాడలోని గుడిసెలో వుండే వాడయినా- తను అతనితోనే శేష జీవితాన్ని గడపడానికి నిర్ణయించుకొన్నది. తనకు అతను కావాలి. అంతే! అతడితో జీవించడమే ఒక థ్రిల్!

"ఏమిటి సీతా ఆలోచిస్తున్నావ్?"

"నీ గురించే!"

"నా గురించా? ఏమిటి?"

"నిన్ను నేను మనసారా ప్రేమిస్తున్నాను నీతో నరకంలోనయినా జీవించడానికి సిద్ధంగా ఉన్నాను. నువ్వు నా ప్రక్కన ఉండాలి. అంతే! అంతే!" ఉద్వేగంతో చెప్పింది సీత.

"నువ్వు నన్ను ప్రేమిస్తున్నావు గదూ?"

"అవును!"

"నాకు చెప్పకుండా ఇలా ఎక్కడికీ వెళ్ళకు! నీ అపహరణ గురించి విని ఎంత గాభరా పడి పోయానో తెలుసా? రెసిడెన్సీలో ఎవరికీ నిన్ను ఎక్కడ బంధించారో తెలియదు. ఎవరూ ఊహించలేరని నాకు తెలుసు."

"రెసిడెన్సీ సిబ్బంది ఏంచేశారు?"

"పోలీసులకు రిపోర్టు ఇచ్చారు. రెసిడెన్సీ రక్షణ సిబ్బందినికూడా నిన్ను వెదకడానికి పంపించారు."

"అతని పేరు సిమ్‌ప్సన్. ఏమన్నాడో తెలుసా? మా బాబాయి వాళ్ళు చెప్పినట్టు వినకపోతే నేను ఆ జైల్లో తిండీ, నీళ్ళూ లేకుండా చచ్చిపోవాల్సిందేనన్నాడు."

అతను తల పంకిచాడు ఆ విషయం తనకు తెలుసునన్నట్టు.

"బాగా ఆకలిగా ఉందా స్వీట్?"

"అవును!"

"నిన్ను బెరాక్స్ దగ్గిర వదిలేస్తాను. వాళ్ళు నిన్ను వెంటనే రెసిడెన్సీకి చేరుస్తారు."

"ఉహూ! నేను వెళ్ళను. నీతోనే ఉంటాను."

"తప్పకుండా నాతోనే ఉంటావు. కాని ఇప్పుడుకాదు. ఆసమయం త్వరలోనే వస్తుంది. అంతవరకు నువ్వు నేను చెప్పినట్టు వినాలి. నన్ను నమ్మాలి."

"మళ్ళీ ఎప్పుడు..."

"వీలయినంత త్వరగా."

"నిన్ను వదిలి వెళ్ళాలని పించడంలేదు."

"నాకు మాత్రం వుందా?"

"నిన్ను పోగొట్టుకుంటానేమోనని భయంగా వుంది. మళ్ళీ మనం కలుసుకోలేక పోతే"

"తప్పక కలుసుకుంటాం. నేను చెప్పానుగా? నువ్వు కర్మను నమ్మాలి."

"ఒక విషయం..."

"ఏమిటి?"

"రాత్రి విల్‌ఫ్రెడ్ బ్లంట్ నన్ను భయపెట్టాడు. నా ఆలోచనల్ని నీకు అందించడానికి రాత్రంతా ప్రయత్నించాను."

"బ్లంట్ భయపెట్టాడా." ఆశ్చర్యంగా అడిగాడు.

"అవును! అతను నన్ను డ్యాన్సు రూంనుంచి బయటికి తీసుకెళ్ళి ముద్దుపెట్టుకోవడానికి ప్రయత్నించాడు. అతన్ని ఎలాగో తప్పించుకొన్నాను. కానీ భలే భయం వేసింది. అందుకే నిన్ను తల్చుకొన్నాను మరి నా మెసేజ్ నీకు అందలేదా?"

"నేను వేరే చాలా ముఖ్యమైన సమస్య గురించి ఆలోచనల్లో ఉన్నాను. నా ఆలోచనలు మధ్య మధ్య ఏదో అడ్డుకొన్నట్టు ఆగిపోయేవి. నువ్వు నన్ను తల్చుకొన్నట్టు లీలగా తోచింది. నా అవసరం నీకు ఉన్నట్టుగా, నన్ను నీవు పిలుస్తున్నట్టుగా అన్పించింది. కాని నువ్వు భయపడ్డ కారణం తెలియలేదు. టెలిపతీలో అన్ని విషయాలు స్పష్టంగా తెలియవు. కొన్నిసార్లు మరీవేగ్‌గా తెలుస్తుంది. కొన్నిసార్లు అసలు తెలియక పోవచ్చుకూడా!"

"బ్లంట్ ఎలాంటి వాడు?"

"వాడా? వట్టి మోసగాడు. రెసిడెన్సీలలో ఒక పెద్ద న్యూసెన్సుగా తయారయ్యాడు."

"బాబాయి కూడా ఇదేమాట అన్నాడు."

అతను మాట్లాడలేదు.

ప్రగతి పథంలో ఒక ఏడాది

శ్రీ ఎన్. టి. రామారావు సారథ్యంలో అధికారంలోకి వచ్చిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక ఏడాదిలోనే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అనేక క్రియాత్మక కార్యక్రమాలను చేపట్టి అమలు పరిచింది

• **15 అంశాల ప్రగతి పథం :** అన్ని రంగాలలో అభివృద్ధికి సమగ్ర పథకం – ప్రణాళికా మొత్తంలో 60 శాతానికిపైగా కేటాయింపు – రాష్ట్ర అభివృద్ధి మండలి ఏర్పాటు

2 రూ. లకు కిలో బియ్యం : – 108 లక్షల పేద కుటుంబాలకి ప్రయోజనం – రూ. 108 కోట్ల మేరకు సబ్సిడీ – 80 శాతం జనాభాకు 15.89 లక్షల టన్నుల బియ్యం పంపిణీ... రాష్ట్రంలో పౌరసరఫరాల చరిత్రలోనే కొత్త రికార్డు.

రైతులకు తోడ్పాటు : – ధాన్యం, వేరుశెనగ, చెరుకులకు గిట్టుబాటు ధరలు.

గ్రామీణాభివృద్ధి : – బయోగ్యాస్ ప్లాంటులకై – 6,5 0 కుటుంబాలకు రూ. 1.31 కోట్లు సబ్సిడీగా రూ. 2 62 కోట్లు రుణాలుగా పంపిణీ – పారిశుద్ధ్యపు పనివారికి ఆ వృత్తినుంచి విముక్తి కలిగించడానికి, సామాజిక మరుగుదొడ్ల నిర్మాణానికై రూ. 2 26 కోట్ల ఖర్చయ్యే 'విముక్తి' కార్యక్రమం ప్రారంభం.

బలహీన వర్గాల సంక్షేమం : – షెడ్యూలు కులాలకు – 2.5 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చే రూ. 173 కోట్ల పథకం – షెడ్యూలు జాతులకు-50,000 కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చే రూ 52 కోట్ల ప్రణాళికలు -వెనుకబడిన తరగతులకు 2.88 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చే రూ. 14.81 కోట్లమేరకు మార్జిన్ మనీ.

పేదలకు ఇళ్లు: -పూరిపాకల బదులు పక్కా ఇళ్ళ నిర్మాణం.- వివిధ పథకాల క్రింద 66,489 పక్కా ఇళ్ళ నిర్మాణం పూర్తి. పేదకుటుంబాలవారికి లక్ష ఇళ్ళ స్థలాల పంపిణీ.

మహిళాభ్యుదయం: -మహిళలకోసం ప్రత్యేకంగా తిరుపతిలో ఒక విశ్వ

నవశకోదయానికి నాంది

విద్యాలయం.–మహిళలకోసం ఆస్తిలో సమానహక్కు కల్పించడానికి శాసనపరంగా కృషి.

విద్య : -వృత్తివిద్యా కళాశాలల్లో కేపిటేషను ఫీజు రద్దు. -37.45 లక్షల పేద విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చే మధ్యాహ్న భోజనం. –అదనంగా 46 ప్రభుత్వ కళాశాలలు 18 డిగ్రీ కళాశాలలు, 28 జూనియర్ కళాశాలలు.

విద్యుచ్ఛక్తి : -విద్యుచ్ఛక్తి రంగంలో రాష్ట్రం స్వయం సమృద్ధి. స్థాపిత విద్యుదుత్పాదనా శక్తి 2.901 మెగా వాట్లకు పెంపు –1,500 గ్రామాలకు, కుగ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యం

నీటిపారుదల : – రూ. 637 కోట్ల తెలుగుగంగ ప్రాజెక్టు... తెలుగు తమిళుల మధ్య స్నేహవారధి.... రాయలసీమలో అనావృష్టి ప్రాంతాలకు సేద్యపు నీటి కల్పనకు ఉద్దేశించినది – నల్గొండ జిల్లాలో 1.2 ఎకరాలకు ప్రయోజనం చేకూర్చే రూ. 314 కోట్ల శ్రీశైలం ఎడమ గట్టు కాలువ. – తెలంగాణలో 9.5 లక్షలఎకరాలకు సేద్యపునీటిని అందించే రూ. 203 కోట్ల శ్రీరాంసాగర్ రెండవదశ.

పరిశ్రమలకు ప్రోత్సాహం : – 'గ్రామోదయ' – యూనిటుకు రూ. 22,000 చొప్పున రుణ సౌకర్యంతో స్వయం ఉపాధి పథకాలను చేపట్టడానికి గ్రామీణ విద్యావంతులయిన నిరుద్యోగ యువకులకోసం (కేంద్రపథకం) కార్యక్రమం. –'దీప – యువకుల జీవితంలో స్థిరపడేవరకు శిక్షణ, మార్గదర్శకత్వం కల్పించే కార్యక్రమం -'యువశక్తి'- జాతీయ నిర్మాణ కార్యకలాపాలవైపు యువకుల శక్తి సామర్థ్యాలను మళ్ళించే కార్యక్రమం.

అధికార భాష: –అన్ని స్థాయిల్లో తెలుగు అధికారభాషగా ప్రోత్సాహం.

అవినీతి నిర్మూలన: -అవినీతి నిరోధానికి లోకాయుక్త.-రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో ఫిర్యాదుల పరిష్కారానికి విభాగాలు.

ప్రజలకు సన్నిహితమైన ప్రజాప్రభుత్వం.

డి.ఐ.పి.ఆర్. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. LR.NO. 30740/ ADVT/C4/83. 29.12.83

"ఇప్పుడు నాకు భయం లేదు. కాని నువ్వువీలయినంత త్వరగా నాకు కన్పించాలి." గోముగా అన్నది సీత.

సీత తలను అతని ఛాతీకి ఆనించింది.

ప్రపంచంలో ఏశక్తీతనను భయపెట్టలేదని ఆక్షణంలో ఆమెకు అనిపించింది.

"ఒక ప్రామిస్ చెయ్యాలి?" సీత ఊహా లోకంలో తేలిపోతూ అన్నది.

"ఏమిటి?"

"నువ్వు ఎంత బీదవాడివయినా పర్వాలేదు. నువ్వు ఇండియన్‌వి అయినా పర్వాలేదు. నాకు నువ్వే కావాలి. మాబాబాయి అందుకు వ్యతిరేకించ వచ్చు. ఇంగ్లీషు జాతి వ్యతిరేకించవచ్చు అయినా నువ్వు మాత్రం నన్ను విడిచి వెళ్ళకూడదు. నువ్వు నాకు కావాలి. నీ ప్రేమ కావాలి. ఇక నాకేమీ అక్కర్లేదు." ఈమాటలు సీతపైకి అనలేదు. మనసులో అనుకొన్నది.

"నీ ఆలోచనలు నాకు తెలుసు. ఎన్ని ఆడ్డంకులనైనా ఎదిరించగలను నీ కోసం!" అన్నాడతను.

"నీ కోసమే జీవిస్తాను. నీ జీవితం అంతా నాతోనే గడుస్తుంది. సరేనా?" మళ్లీ అతను అన్నాడు. ఆమె అతనికి మరికొంతదగ్గిరగా జరిగింది. గుర్రం చాలాచిన్నగా వెళుతున్నది.

"నన్ను ప్రేమిస్తున్నానన్నావు. ఇప్పుడయినా నీ పేరు తెలియకుండా పిలవడం, తల్చుకోవడం, మెసేజెస్ పంపించడం ఎంత కష్టమో తెలుసా?"

"నాకు తెలుసు. కాని నాపేరు బయటికి వస్తే ప్రమాదం."

"ప్రమాదమా? ఎవరికి?"

"నాకే! చెప్పమంటే చెబుతాను. కాని అందువల్ల నేను సాధించాలనుకొన్న కార్యం సాధించకుండానే పోతానేమోనని భయం... అందుకే..."

"వద్దు! వద్దు! నీకు ప్రమాదం కలిగించేది ఏదీ చెయ్యమని నేను కోరుకోను. నీపేరు చెప్పవద్దు! నీకు ప్రమాదం జరిగితే నేను బ్రతకను!"


గుర్రం ఆగింది. అతను గుర్రం దిగాడు. సీతను గాజుబొమ్మను దించినట్టు అతి సున్నితంగా రెండు చేతులతో కిందకు దించాడు.

ఆమెను గాఢంగా గుండెలకు హత్తుకున్నాడు. అతని పెదవులు ఆమె పెదవుల్ని తాకాయి అతి సుతారంగా. ఆమె ఈలోకాన్నే మర్చిపోయింది.

"ఐలవ్‌యు! నేను ప్రేమిస్తున్నాను. నువ్వు నాకుకావాలి. నాకు ప్రపంచంలో ఇంకేమీ అక్కర్లేదు." ఆమె కళ్ళు మూసుకుని తన్మయత్వంలో చెప్పసాగింది.

అతను ఆమె చూస్తూ ఉండిపోయాడు.

"డియర్! ఇక్కడే సెలవు తీసుకుంటాను. అదుగో! ఆకూడలిలో, సెంట్రీలు



ఉంటారు. వెళ్ళి వాళ్ళకు నీగురించి చెప్పు. కమాండింగ్ ఆఫీసరు దగ్గిరకు తీసుకెళ్ళమని అడుగు."

సీత ముఖం చూస్తే అతన్ని అలా వదలడం ఇష్టంలేనట్టు కన్పిస్తూనే వుంది.

"భయపడకు నిన్ను వాళ్ళు జాగ్రత్తగా బెరాక్సుకు తీసుకెళ్ళంత వరకూ ఇక్కడే ఉంటాను."

"ప్రామిస్?"

"నేను చెప్పేదాన్ని నమ్మాలని చాలాసార్లు చెప్పాను."

"సారీ! నేను నిన్ను నమ్ముతున్నానని నీకు తెలియదా?"

అతను ఆమె చేతిని అందుకొని సున్నితంగా నొక్కి వదిలేశాడు. ఆమె ముందుకు కదిలింది. అతను చూస్తూ నిల్చున్నాడు. ఆమె సెంట్రీతో మాట్లాడటం చూశాడు. సెంట్రీ ఆమెను కమాండింగ్ ఆఫీసర్ దగ్గిరకు తీసుకెళ్ళడం చూశాడు.

సీత వెనక్కి చూసింది అతను కన్పించలేదు. ఓక్షణం గుండెఝల్లుమన్నది. అంతలోకే తన అనుమానానికి నవ్వు వచ్చింది.

8

సీత రెసిడెన్సీకి చేరింది. రెసిడెన్సీలో కలకలం బయలుదేరింది. ఆమె గురించి అందరూ ఆశ్చర్యంగా చెప్పుకోసాగారు.

మిస్టర్ హార్వే కోపంతో ఊగిపోయాడు. ఇంగ్లీషు వాళ్ళు, తమ జాతి పిల్లను అపహరించడం మరీ కోపాన్ని కలిగించింది అతనికి. రెసిడెంటు ఆమెను కలిసి ఏం జరిగిందో తెలుసు కోవాలనుకొన్నాడు. ఆమె అడిగిన వాళ్ళందరికీ ఆమె స్నేహి

తుడు చెప్పమన్నట్టుగా చెప్పింది. తనకు ఎక్కడ బంధించింది సరిగా తెలియలేదనీ, ఎలాగో తప్పించుకొని పారిపోయి బెరాక్సు దగ్గరకు చేరాననీ చెప్పింది. గోల్కొండ ఫోర్టులో బంధించారని కూడా చెప్పింది.

"నీ సాహసాన్ని మెచ్చుకోకుండా ఉండలేము. అంత దూరం ఎలాపారిపోయి వచ్చావ్? రియల్లీ యుఆర్ వెరీ బ్రేవ్?" అన్నాడు బెన్నెస్ ఆమె సాహసాన్ని పొగుడుతూ.

"అంతకంటే ఏం చెయ్యగలను? ప్రాణభయంతో అంత సాహసం చెయ్యగలిగాను" సీత తాపీగా చెప్పింది.

సీత సంభాషణను మరో వైపుకు మళ్ళించడానికి ప్రయత్నించింది. కమాండింగ్ ఛీఫ్ సిపాయిల్ని ఆమెను బంధించిన వారి కోసం వెదకమని పంపించాడు. ఆమె తనకు నిద్రవస్తుందని తన గదిలోకి వెళ్ళి పడుకొన్నది. ఆమె మనసంతా మధురానుభూతితో నిండిపోయి ఉంది. అతని స్పర్శ ఇంకా తన శరీరాన్ని అంటుకొని ఉన్నట్టే అన్పిస్తున్నది.

తనను ఒకరు మనస్ఫూర్తిగా, ముఖ్యంగా తను ఇష్టపడే వ్యక్తి ప్రేమించడం, కొత్త జీవితానికి నాందిగా అన్పిస్తున్నది. అయినా అతని పేరు ఇంకా తనకు తెలియదు. అతను తన పేరు చెప్పడం లేదు. అలా చెబితే అపాయం అట- ఏమిటో ఆ అపాయం? తను అతని పక్కన ఉన్నంత సేపూ అతని మీద ఎలాంటి అనుమానం కలగదు. అందుకు కారణం తను అతని ప్రేమించడమేనా? తను అతనికి థ్యాంక్స్ కూడా చెప్పలేదు. అసలు ఆ ఆలోచనే రాలేదు. అతన్ని గురించి ఆలోచిస్తూనే నిద్రలోకి జారిపోయింది.

ఉదయం మెలకువతో పాటు అతని ఆలోచనే బుర్రలో మేల్కొన్నది. చాలా మంది అంటారు. నిద్రపోయే ముందు ఎవర్ని తల్చుకుంటూ నిద్రపోతామో నిద్ర మేల్కొనేప్పుడు కూడా వారి ఆలోచనలే బుర్రలో మెదులుతాయని. అది నిజమే

అతను తనను వివాహం చేసుకోనంటి? ఆమెకు సందేహం వచ్చింది. మనసులో ఏదో గుబులు ప్రారంభం అయింది. కాదు! అలా ఎన్నటికీ కాదు! తమ ప్రేమ-జాతి, మతాలకు అతీతమైంది. అతని మాటల్లో అదే ధ్వనించింది. తనను అతను భార్యగా స్వీకరిస్తాడు.

"నేను అతన్ని ప్రేమిస్తున్నాను. అతను తనను ప్రేమిస్తున్నాడు. ప్రపంచంలోని ఏశక్తీ తమను విడదీయ లేదు" కిటికీలో నుంచి పడుతున్న ఉదయభానుడి నులివెచ్చని కిరణాలు ఆమె శరీరాన్ని తాకుతున్నాయి. ఆ వెలుగును చూస్తూ అనుకొన్నది.

అతనికి అన్ని విషయాలూ ఎలా తెలుస్తున్నాయి?

సరిగ్గా సమయానికి వచ్చి తనను ఎలా రక్షించ గలిగాడు?

బహుశా అతనికి కావాల్సిన వాళ్ళెవరో రెసిడెన్సీలో ఉండి ఉండాలి, వాళ్లే ఈ విషయంతో అతనితో చెప్పి ఉండాలి. ఇండియాలో జరిగే ప్రతి విషయం గాలిలో అన్ని వైపులకూ ప్రసరిస్తుందని చెప్పాడు. అంటే? అతనికి ఎక్కడ ఏం జరిగినా తెలుస్తుందన్న మాట. ఏది ఏమైనా అతను సమయానికి తనను రక్షించాడు. ఎన్ని పనుల్లో ఉన్నా తన యోగక్షేమాలు తెలుసుకొంటున్నాడు.

మిస్టర్ కార్ధరీకి చాలా కోపం వచ్చింది. అతను మిస్టర్ బర్నెస్‌తో, "మిస్ ఆరాన్‌ను సరైన రక్షణ కల్పించ కుండా ఎందుకు పంపించావు?" అని అడిగాడు.

బర్నెస్ తడబడ్డాడు.

"సారీ సర్! నిన్న నేను చాలా బిజీగా ఉన్నాను. చాలా దూరం కాదు కదా అని ఇద్దరు భటులతో పంపించాను. ఇంత పని జరుగుతుందని ఊహించలేదు" పశ్చాత్తాప పడుతూ చెప్పాడు బర్నెస్.

"సీత అపహరణకూ—ప్రవేశ పెట్టబోయే బిల్లుకూ సంబంధం ఉన్నదన్న విషయం ధృవపడింది "ఈ పని ఎవరుచేసి ఉంటారను కొంటున్నారు" మిస్టర్ హార్వే అడిగాడు. రెసిడెంట్ మిస్టర్ హార్వే ముఖంలో ప్రాణభయాన్ని గమనించాడు.

"మిస్టర్ హార్వే, మీరు ఆ విధంగా ఆలోచించ వద్దు. ఆదే నిజమైతే, ఈ రియాక్షన్ నిప్పులా దేశం అంతటా వ్యాపించే ప్రమాదం ఉన్నది. దీనివల్ల దేశంలో మొరేల్ దెబ్బతినే అవకాశం ఉన్నది"

"అవును! మీ అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. మిస్టర్ బ్లంట్ వైస్ రాయ్‌తో ఈ సంఘటనకు కలర్‌వేసి చెప్పి ప్రెజిడిస్ చేసే ముందుగా మీరు ఆయనతో మాట్లాడటం మంచిదని నా అభిప్రాయం!"

"నేనూ అదే ఆలోచిస్తున్నాను." అని రెసిడెంటు మిస్టర్ బర్నెస్ వైపు తిరిగాడు,

"మిస్టర్ బర్నెస్ ఈ విషయంగురించి బ్లంట్‌తో చర్చించవద్దు. అతను కలుగ జేసుకోవడం నాకుఇష్టంలేదు " అన్నాడు.


"అలాగే సర్"

సీత అలసటగా కుర్చీలో వెనక్కివాలి కళ్ళు మూసుకొన్నది.

"సీతా! నువ్వెళ్ళి పడుకో!" అన్నాడు మిస్టర్ హార్వే. సీత లేచింది.

"మిస్ ఆరాన్! నీ ధైర్యాన్ని మెచ్చుకుంటున్నాను. అంత అపాయం నుంచి తప్పించుకొని వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది." అన్నాడు రెసిడెంటు సీతను చూస్తూ. అతని కంఠంలో ఆశ్చర్యం ద్యోతకమైంది.

సీత రాత్రి విషయాలను మననం చేసుకొంటూ బెడ్‌మీదనుంచి దిగింది ఆమె



మనసుచాలా తేలిగ్గా ఉంది. కళ్ళలో ఏదోకొత్త వెలుగు కొట్టవచ్చినట్టు కన్పిస్తున్నది. ముఖంలో ఏదో సంతృప్తి ! ఇకతను ఇంగ్లాండు వెళ్ళక్కర్లేదు. తనబాబాయి చేత చివాట్లుతినవలసిన అవసరం రాదు. తను ఇప్పుడు ఒంటరిది కాదు. తనకు ఓ అండ ఉన్నది. ఈ రోజు నిజాం రెసిడెన్సీకి వస్తాడనే విషయం గుర్తొచ్చింది సీతకు.

అతను ఏనుగమీద వస్తాడు. అంబారి చక్కగా అలంకరిస్తారట! ఆమె గబగబా తయారై దర్బార్ హాలుకు చేరుకొన్నది.

అప్పటికే అక్కడ చాలామంది ఉన్నారు. అందరిముఖాల్లో ఓరకమైన టెన్షన్ కన్పించింది. బ్లంట్ మాత్రం చాలా సంతోషంగా ఉన్నట్లు కన్పించాడు.

ఏవేవో చర్చలు జరుగుతున్నాయి. సీతకు అవన్నీ పట్టలేదు. తనకు అలాంటి చర్చల్లో పాల్గొనే అవసరం లేనందుకు రిలీఫ్‌గా ఉంది. ఏ టెన్షన్ లేకుండా నిజాంను చూడవచ్చునని భావించింది.

మిస్టర్ హార్వే కూడా గంభీరంగా ఉన్నాడు. పొద్దుట ఫలహారం తీసుకొంటున్నప్పుడు అతను సీతతో మాట్లాడలేదు. కిందటిరోజు తనకు జరిగిన ఘోరాన్ని కూడా మర్చిపోయినట్టే ప్రవర్తించాడు. ఆదే తన తల్లిదండ్రులైతే అంత త్వరగా మర్చిపోగలరా అనుకొన్నది.

హైదరాబాద్ దర్జీకుట్టిన నీలంగౌను ధరించింది సీత. ఆమె శరీరం ఆ నీలం దుస్తుల్లో మెరిసిపోవడం ఎదుటి వాళ్ళకే కాదు ఆమెకు కూడా అన్పిస్తున్నట్టే అన్పిం

చింది. ఆమెకు తనను ఆ దుస్తుల్లో అతను చూస్తే బావుండును అని అన్పించింది. ఆమె తన ఆలోచనలను అతనికి చెప్పడానికి ప్రయత్నించింది. తన ఆలోచనలతో పాటు తన రూపంకూడా అతనికి కన్పించాలని కోరుకున్నది తన ప్రతిబింబాన్ని అద్దంలో చూసుకుంటూ.

నిజాం ఏనుగుమీద వస్తున్నప్పుడు, బజార్లోని ఊరేగింపు తనుచూడలేకపోయినందుకు నిరాశపడింది. ప్రజలు అతన్ని చూడటానికి విరగబడ్తారని విన్నది. వాకిళ్ళలో, మిద్దెలమీద, కిటికీల దగ్గర ఆడ మగ, పిల్లలు కుతూహలంగా అతను వచ్చే మార్గం అంతా నిండి పోతారట.

నిజాంకు స్వంత సైన్యం ఉంది. పోలీసులు ఉన్నారు. అతని సిబ్బంది ఆయుధాలను ధరిస్తారు.

ఇండియాలో వేరేప్రాంతాల్లోని ప్రజలు ఆయుధాలను ధరించడం నేరంకింద పరిగణిస్తారని సీతకు ఆమె తండ్రి చెప్పిన మాటలు గుర్తొచ్చాయి.

సీత ఉత్సాహంగా ఉన్నది.

"వైస్రాయ్ వచ్చేసరికి ఇంకా థ్రిల్లింగ్‌గా నువ్వు ఫీలవుతావు." అన్నాడు లెఫ్టినెంటు సీతలో ఉద్వేగాన్ని చూస్తూ.

నిజాం, రెసిడెంట్, మిస్టర్ హార్వే, మీటింగ్ హాల్లోకి వెళ్ళారు. చర్చలు జరుగుతున్నాయి. సీతకు లోపలకు వెళ్ళాలని ఉంది. కనీసం బయటకు వెళ్ళి నిజాం ఎక్కి వచ్చిన ఏనుగునైనా చూడాలని ఉన్నది. కానీ ఎవర్నీ ఫ్రీగా దర్బార్‌హాల్‌లో వదిలి బయటకు గానీ, లోపలకు గానీ వెళ్ళనివ్వడంలేదు సెక్యూరిటీ వాళ్ళు.

బ్లంట్ చిరాగ్గా ఇటూ అటూ తిరుగుతున్నాడు.అతన్ని చర్చలకు ఆహ్వానించకపోవడంవల్లనే అతను ఇంత చిరాగ్గా ఉన్నాడని అందరికీ తెలుసు. సీత అతన్ని చూసీ చూడనట్టే చూస్తున్నది.
అయినా ఆమె బ్లంట్‌కు దూరంగా లేడీ ఆనీ దగ్గర కూర్చుంది.

అంతలో నిజాం, రెసిడెంట్, మిస్టర్ హార్వే దర్బార్ హాల్లోకి వచ్చారు. వాళ్ళను చూసి అందరూ గౌరవసూచకంగా నిలబడ్డారు. వాళ్ళవెనకే నడవసాగారు.

బ్లంట్ అందర్నీ తోసుకుంటూ నిజాంకు వీలయినంత దగ్గరగా నడవసాగాడు. అతనికి మేనర్సుకూడా తెలియదు అనుకొన్నది సీత. అలా వెళ్తున్నప్పుడు సీతను కూడా నెట్టుకొంటూ వెళ్ళాడు.

"మిస్టర్ కాస్త మర్యాదగా ప్రవర్తించడం నేర్చుకో!" అని చెప్పాలనిపించింది ఆమెకు. అతనికేసి రుసరుస లాడుతూ చూసింది.

అంతలో బెర్నస్ ఆమెను సమీపించాడు.

"మిస్ ఆరాన్! నాతోరా! నీకు ఏనుగును చూడాలని ఉందిగదూ?" అన్నాడు

ఆమె కళ్ళు మిలమిలలాడాయి. అతన్నిఅనుసరించింది. అతనుఆమెను ప్రత్యేకమైన ద్వారం నుంచి వరండాలోకి తీసు కెళ్లాడు ఇరవై రెండు పాలరాతిమెట్లు ఉన్నాయ్. మెట్లదగ్గరగా మూడు ఏనుగులు ఉన్నాయ్. నిజాం సిబ్బందీ, రెసిడెన్సు సిబ్బందీ, అఫిషియల్ దుస్తుల్లో ఉన్నారు.

మధ్యలో ఉన్న ఏనుగ మీద ఉన్నసీటు బంగారంలా మెరుస్తోంది. రకరకాల ఖరీదైన రాళ్ళు అంబారీలో నక్షత్రాలల్లా మిలమిలలాడుతున్నాయి. నిజాం కూర్చొన్నప్పుడు, ఎండపడకుండా ఉండే గుకు బంగారుపోతతో ఉన్నగొడుగు కూడా అంబారీపైన సూర్యరశ్మిలో వింతసోయగాల్ని వెదజల్లుతున్నది. నిజాం యువకుడు, అందగాడు. అతను పోర్టికోలో నిల్చుంటే అతన్ని అందరూ ప్రశంసా పూర్వకంగా చూస్తున్నారు. నిజాం రెసడెంట్ దగ్గర సెలవు తీసుకొని హుందాగా పాలరాతిమెట్లు దిగుతున్నాడు।

రెసిడెంటు మాత్రం నిల్చున్న చోటే నిల్చుని చూస్తున్నారు.మిగతా వాళ్ళంతా నిజాంతోపాటు మెట్లు దిగుతున్నారు. సీతగూడా అందరితోపాటుమెట్లు దిగుతున్నది.

నిజాం ఓ క్షణం ఆగి ఒక వ్యక్తిని పలకరించాడు.

మరోమెట్టుదిగి ఎదురుగా నిల్చుని ఉన్న ఇంగ్లీషు వారి పిల్లల్ని పీపులు తట్టి చిరునవ్వు నవ్వాడు. సీతకు అతని ప్రవర్తన నచ్చింది.

అందరూ అతనికి అంత సాదరంగా వీడ్కోలు చెప్పడం కూడా ఆమెకు ఆనందాన్ని కలిగించింది.

సీతకు నిజాం దృష్టిలో పడాలని ఉంది.

అతను తనను చూస్తే తన అందం చూసి ఓక్షణం ఆగిపోతాడు. నిన్నటి ఉదంతం అతనికి తెలుసు. అపహరించబడిన పిల్ల ఈమేనని తెలిస్తే తనను పలకరిస్తాడు. తన ధైర్యాన్ని మెచ్చుకుంటాడు.

నిజాం అందరికీ చెయ్యి ఊపాడు. వెళ్ళడానికి సిద్ధంగా నిల్చున్నాడు. ఏనుగు అతనిముందుకు వచ్చిపడుకొన్నది.

ఆమెకు అకస్మాత్తుగా తన స్నేహితుడు అక్కడ ఉన్నట్టుగా అన్పించింది. ఆమెకళ్ళు అతనికోసం ఆత్రంగా వెదికాయి. అతను కన్పించలేదు."కాని నేనునిన్ను చూస్తున్నాను సీతా!" అని అతను అంటున్నట్టుగా అన్పించింది.

నిజాం ఏనుగును ఎక్కడానికి ఒక అడుగు ముందుకు వెళ్ళాడు. అంతలో ఒక యువకుడు జనాన్ని తోసుకొని ముందుకొచ్చి నిల్చున్నాడు. ప్యాంటు జేబులో నుంచి పిస్టల్ తీశాడు. అంతా క్షణంలో జరిగిపోయింది.

"అటు చూడండి. నిజాంను ఎవరో చంపబోతున్నారు!" సీత ఒక్కసారిగా కేక పెట్టింది.

ఆ కేక వింటూనే యాంత్రికంగా నిజాం పక్కకుజరిగి వెనక్కుచూశాడు.

(సశేషం)




కుసుమ కుమారి చాలా మంచి పిల్ల. కుసుమ మంచి పిల్ల అవడం గొప్ప విషయం కాదు... ఆమె మంచిగా ఉండటం తప్ప వేరేదారి లేదు. కుసుమ వయసు పద్దెనిమిదే అయినా ఇరవై ఎనిమిదేళ్ళ ఆడదానిలా ఉంటుంది. నలభైల్లో పడిన మధ్య వయసు ఆడవాళ్లా ప్రవర్తిస్తుంది. ఆమె లావుగా, పొట్టిగా ఉంటుంది. నల్లటి కోలమొహం మీద మరింత నల్లని స్ఫోటకం మచ్చలు స్పష్టంగా కనిపిస్తుంటాయి. తప్పడ ముక్కు మీద నిలబడి ఉన్న లావుపాటి కళ్ళద్దాలు ఆమె కళ్ళను భూతద్దంలో చూపిస్తాయి. ఆమె నెత్తి మీద జుట్టు పొట్టిగా, పల్చగా వుంటుంది. ఆ కాసిన్ని వెంట్రుకలు తలకి అంటుకుపోయేట్టుగా ఆమె నూనె రాస్తుంది. జుట్టుని బిగదీసి జడవేయడం వల్ల కుదురు కనుబొమ్మలు ముందుకి పొడుచుకు వచ్చినట్టుగా ఉంటాయి. ఆమె శరీరం పైనుంచి కిందకి ఒకేలా ముద్దలా వుంటుంది. ఆమె వక్షం, నడుము, సీటు కొలతలు ఎంతుంటాయో ఎవరూ చెప్పలేరు. అవన్నీ ఒక తెల్లటి చీరచే చుట్టబడి ఒకే ఆకారంలో కనిపిస్తాయి.

కాని ఈ లోపాలన్నింటినీ తెలివిగా, మంచిగా ఉండటం వల్ల కుసుమ కప్పిపుచ్చుకుంది. ఆమె కష్టపడి చదివి, అన్నిటా ఫస్ట్ క్లాసులో పాసవుతుంది. ఆమె గంటల తరబడి పుస్తకాలలోనే కాలక్షేపం చేస్తుందన్న విషయం ఆమె కళ్ళద్దాలు, ఆమె రూపం చూస్తే ఇట్టే తెలుస్తుంది. ఆమె వల్ల తల్లిదండ్రులకు ఒక్క సమస్యా లేదు. ఆమె ఉదయమే లేచి సైకిల్ మీద కాలేజీకి వెడుతుంది. కాలేజీ నుంచి తిరిగి వస్తుంది. ఆమెకు వేరే పనులేవీ లేవు. ఆమె మనసు మరో వైపు చలించదు. ఆమెను చూసి ఎవరూ చలించరు.

కుసుమకి కొత్త ఫాషన్ల మీద సరదా లేదు. అబ్బాయిల మీద అసలు సరదా లేదు. సెక్సు మీద సరదా లేదు. ఆమె మేకప్ చేసుకోదు. అలంకరణ వస్తువుల మీద మోజు లేదు. ఎలావున్నా మనుషులు భగవంతుడిచ్చిన ఆకారం, రంగులతో తృప్తి పడాలన్నది ఆమె నమ్మకం. మనుషులు దయార్ద్ర హృదయులై, శీలవంతులై ఉండాలని ఆమె ఉద్దేశం. కష్టపడటమంటే ఆమెకు ఇష్టం. స్త్రీ యొక్క స్థానం వంటింట్లోనే అని ఆమె నమ్మకం. తలనిండా కొంగు కప్పుకోకుండా ఆడాళ్ళు బైట తిరగరాదని ఆమె ఉద్దేశ్యం... కుసుమ స్నేహితులంతా ముసలి వాళ్ళు. యువకులెవరూ ఆమెను పట్టించుకోరు. విధి క్రూరంగా ఆమె మీద కురిపించిన వాస్తవికతను ఆమె అర్థం చేసుకుంది.

కుసుమ పంథొమ్మిదవ పుట్టిన రోజుకి



కుసుమకుమారి

తెలుగు అనువాదం: పి. హైమవతి

కొంతమంది కాలేజీ అమ్మాయిలు ఆమెకు లిప్‌స్టిక్, మొహానికి రాసుకునే ఎర్రటి పౌడరు పంపారు. కుసుమ వాళ్ళు తనని అవమానించడానికే అలా చేసినట్టుగా భావించింది. ఆమె వాటిని డ్రాయిర్‌లో ఓ మూల పడేసి, కిటికీలోంచి బైటికి విసిరేసినట్టుగా తెలిపింది. ఆమె తనగదిలో అద్దాన్ని గోడవైపుకితిప్పేసి ఇంకప్పుడూ జీవితంలో అద్దంలోకి చూసుకోకూడదని నిర్ణయించుకుంది.

కుసుమచాలా తక్కువగా నవ్వుతుంది. పంథొమ్మిదవ పుట్టినరోజు తర్వాత పూర్తిగా నవ్వడం మానేసింది. ఆమె ముభావంగాఉండటం అలవాటుచేసుకుంది. తనమీద తనకి శ్రద్ధ తగ్గిపోయింది. అందువల్ల మరింతఅందవికారంగా తయారవుతానని ఆమెకు తెలుసు. ఏ మగాడు తనకేసి చూడడు కాబట్టి, ఏ మగాడు తనను పట్టించుకోడు కాబట్టి- అందంగా ఆకర్షణీయంగా కనబడాలను కోవడంలో అర్థంలేదు అన్నది ఆమె వుద్దేశ్యం. ఆమె ఆకర్షణీయంగా కనబడదు కాబట్టి ఏ మగాడు ఆమెకేసి చూడడు- ఆమెని పట్టించుకోడు.

ఆమెకు ఏప్రిల్‌లో డిగ్రీపరీక్షలు పూర్తయ్యాయి. కాలేజీ జీవితం పూర్తయ్యింది. మిగతా ఆడపిల్లలంతా పరీక్షనుంచి బైటకి రాగానే స్నేహితులతోటి, చుట్టాలతోటి నవ్వుతూ, తుళ్ళుతూ మాట్లాడుతున్నారు. కుసుమ కోసం ఎవ్వరూ రాలేదు. పరీక్ష నుంచి బైటకురాగానే ఆమె మామూలుగా చాలా మామూలుగా తనసైకిల్ తీసుకుంది. మిగిలిన ఆడపిల్లలంతా పెళ్ళి కోసం ఎదురు చూస్తుంటారు, కాని కుసుమ ఎదుర్చాడడానికి ఏమీలేదు- ఏవస్తువులూ లేని తనగది, గోడవైపుకి తిప్పబడిన అద్దం... తన పుస్తకాలు... అంతే!

కుసుమ నిర్లిప్తంగా సైకిల్ తొక్కుకుంటూ ఇంటికి బయల్దేరింది. రోడ్ మీద తనొక్కతే ఉంది- మనసునిండా శూన్యం తప్ప ఏమీలేదు. ఇంటివైపు సైకిల్ తిప్పేటప్పుడు పరధ్యానంగా ఎటో తిప్పింది. ఏంజరిగిందో తెల్సుకునేలోగా ఆమె సైకిల్ వెళ్ళి నారింజ పళ్ళు అమ్ముకునే యువకుడ్ని ఢీకొంది. ఆమె అతని మీదపడి, దొర్లుకుంటూ వెళ్ళి రోడ్ మీద పడింది. ఆమె సైకిల్ పేవ్‌మెంటు మీద పడింది. ఆమె కళ్ళద్దాలు పగిలి ముక్కలయి పోయాయి. నారింజపళ్ళ కుర్రాడు కాస్త షాక్‌తిన్నాడు. కాని అతనికి దెబ్బలేవీ తగల్లేదు. నారింజపళ్ళబుట్ట దబ్బున పడింది కానీ పళ్ళుపడలేదు. అతను ఆనందంగా నవ్వాడు.

"దొరసానీ! కాస్త చూసుకుని సైకిల్ తొక్కాలి!"

కుసుమ కోపంగా ఉంది అతనిమాటలు మరింత కోపం తెచ్చాయి.

"కళ్ళులేవా? ఎటుపోతున్నావో చూసుకోలేవా?" ఆమె కోపంగా అంది.

పళ్ళ కుర్రాడు అటు ఇటు చూశాడు. రోడ్డంతా నిర్మానుష్యంగా ఉంది. వాడు కొంటెగా నవ్వాడు.

"కాదు దొరసానీ-నేను గుడ్డాణ్ని కాదు- కాని నాకు ఒకటే కన్ను ఉంది" అని- ఓ కన్నుమూసి తెరిచి-కన్నుగొట్టి పెదాలతో ముద్దుపెట్టుకుంటున్న చప్పుడు చేసాడు.



కుసుమ మొహం కోపంతో జేవురించింది. ఆమె బుసలు కొడుతోంది. ఆమె సైకిల్ హడావుడిగా తీసుకుని కంగారుగా ఎక్కింది — ఉడుకుమోత్తనం నిండిన కంఠంతో "పంది వెధవా...గాడిదా!" అని తిట్టింది.

పళ్ళ కుర్రాడికి కోపం రాలేదు సరికదా- ఆనందిస్తున్నాడు.


"గాడిదా? ఎప్పుడేనా గాడిదను చూశావా?" బిగ్గరగా నవ్వుతూ, కన్నుకొడుతూ అన్నాడు వాడు.

కుసుమ ఆ వీధి చివరికి వెళ్ళేదాకా వాడు నవ్వుతూ, కన్నుగొడుతూనే ఉన్నాడు. ఆమె హడావుడిగా ఇంటి కెళ్ళిపోయి, తన గదిలోకి వెళ్ళిపోయి-తలగడలో తల దూర్చేసుకుంది.

అలా కొన్నిగంటల తరబడి తన తలను, ఆలోచనలను తలగడ కింద సమాధి చేసింది కుసుమ. ఆమెకు మళ్ళీ మళ్ళీ పళ్ళ కుర్రాడి నవ్వు, వాడి చేష్టలు జ్ఞాపకాని కొచ్చాయి. ఇంతకుముందెప్పుడూ ఎవ్వరూ తనతో అలా ప్రవర్తించలేదు. సూర్యాస్తమయం అయ్యింది. చంద్రుడి లేత కిరణాలు కిటికీలోంచి ఆమె పక్కమీద పడుతున్నాయి. ఆమెకు పళ్ళ కుర్రాడు జ్ఞాపకం వచ్చాడు. వాడిమీద కోపం, పగ, ద్వేషం తగ్గాయి.

ఆమె లేచి డ్రాయర్ తెరిచి అందులో దాచిన లిప్‌స్టిక్, మొహానికి రాసుకునే ఎర్రపౌడరూ తీసింది. చెక్కిళ్ళకి ఎర్ర పౌడరు రాసుకుంది. అద్దం తనవైపు తిప్పుకుంది. పెదాలను ముందుకు జాపి లిప్‌స్టిక్ పూసుకుంది. జడవిప్పి, తల గట్టిగా విదిలించింది. జుట్టు భుజాలమీద పడింది. ఓ చిన్నగులాబీ పువ్వు కోసి తలలో అమర్చుకుంది. కొంచెం వెనక్కి వెళ్ళి—అటు ఇటు తిరుగుతూ అద్దంలోకి చూసుకుంది.

* * *



గోపాలనికి సంతోషంగా వుంది. ఛాతీ ఎకరంబాతిక వైశాల్యం పెరిగింది. నిరాశకి ప్రత్యక్ష నిర్వచనంలా వుండే గోపాలం ఇప్పుడు ఉత్సాహం తప్ప ప్రపంచంలో మరేదీ లేదంటున్నాడు. అతని చేతులు చకచకా పనిచేస్తున్నాయి. గుండెల్లోంచి తన్నుకొస్తున్న ఆనందాన్ని పెదాలమీద ప్రతిబింబిస్తూ అందర్నీ పలకరిస్తున్నాడు. వెయ్యి కొవ్వొత్తుల కాంతితో మెరుస్తూ,చురుగ్గా ఇటూ అటూ కదుల్తున్న కళ్ళు ఎవరిగురించో ఎదురు చూస్తున్నట్టున్నాయి. అదుగో వంద గజాల దూరంలో రామ్మూర్తి మేష్టారు. ఒక్కసారిగా అతనిలో ఉత్సాహం. రామ్మూర్తి మేష్టారు వచ్చేసారు.

"ఏమోయ్ గోపాలం' ఎలా వుంది?"

"చాలా ఇదిగా ఉంది సార్. నేను కూడా పనికొస్తానని నమ్మకం కలిగింది. ఇది మీ చలవ మాష్టారూ!" అంటూ కప్పులో టీ ఇచ్చాడు.

"నాదేముందోయ్. సలహా ఇవ్వడం వరకే. ఆచరించింది నువ్వు. విష్ యూ ఆల్ ది బెస్ట్!"

"థాంక్స్ సార్!"

"సర్వీస్ విత్ ఎ స్మైల్. నీ ముఖంలో చిరాకు ఎప్పుడూ కనిపించనివ్వకు. లోకం ఆనందాన్ని పంచుకోడానికొస్తుంది కానీ, నీ చిరాకునీ, దుఃఖాన్ని పంచుకోడానికి రాదు. చిరాకు వ్యాపారాన్ని బలి తీసుకుంటుంది. చిరునవ్వు అయస్కాంతంలా ఆకర్షిస్తుంది. ఎప్పుడూ మర్చిపోకు"

"తప్పకుండా మేష్టారూ!"

"వస్తానోయ్ మరి. టీ చాలా బావుంది. మేన్టెయినిట్ వన్స్ ఎగైన్ ఆల్ ది బెస్ట్" అని వెళ్ళిపోయారు రామ్మూర్తి మేష్టారు

గోపాలం ఇప్పుడు ఆనందం. ఆత్మస్థైర్యం రూపుదాల్చినట్టున్నాడు. అతను కాళ్ళు భూమ్మీద బలంగా ఆన్చి రామ్మూర్తి మేష్టారు వెళుతున్నవైపు చూస్తూ నిలుచున్నాడు.

గోపాలం అతని తల్లిదండ్రులకి మూడో మగపిల్లవాడూ ఆఖరిసంతానమూ. అతనికిద్దరు అన్నలూ, ఇద్దరు అక్కలూ. అతని తండ్రి ఒక ప్రైవేటు కంపెనీలో టైపిస్ట్‌గా పనిచేసి గోపాలం బి.ఎ. పరీక్షలు రాస్తున్నప్పుడు రిటైరయ్యాడు. గోపాలం పెద్దన్నయ్య మెట్రిక్ పాసయి పెరుగుతున్న కుటుంబాన్ని చూసి పోస్టల్



డిపార్టుమెంటులో చేరాడు. రెండో అన్నయ్య ఎల్.ఎమ్.ఇ.చదివి బి.హెచ్.పి.వి. దగ్గర ఒక చిన్న ఫ్యాక్టరీలో మెకానిక్‌గా చేరాడు. ఉన్న దాంట్లోనే ఇద్దరు ఆడపిల్లలకీ ఉద్యోగాలు చేస్తున్న వాళ్ళకిచ్చి పెళ్ళి అయిందనిపించాడు. గోపాలం ఆఖరివాడు కావడంతో అతనైనా పై చదువులకి పంపిద్దామనుకున్నారు. ఇంటరయ్యాక ఎంత ప్రయత్నించినా ఇంజనీరింగ్‌కి సీటు దొరక్కపోతే మాథమెటిక్స్ గ్రూపు తీసుకుని బి.ఏలో చేరాడు గోపాలం.

గోపాలం మొదట్నించీ చాలాహుషారుగా వుండేవాడు. అతనికీ రామ్మూర్తి మేష్టారికీ చిత్రంగా స్నేహం కలిసింది.

గోపాలం బి.ఏ ఫైనలియర్లో వున్నప్పుడు రామ్మూర్తి మేష్టారు మేథమెటిక్స్ లెక్చరర్‌గా వచ్చారు. మొదటిరోజు క్లాసు తీసుకోడానికి వచ్చినప్పుడు, గోపాలం బోర్డుదగ్గర నిలబడి సీరియస్‌గా క్లాసు తీసుకుంటున్నాడు.

రామ్మూర్తి మేష్టారు చూడటానికి కుర్రాడిలా, సన్నగా, పొట్టిగా వుంటారు. దుస్తులుకూడా అతి మామూలుగా వుంటాయి. కాటన్ పాంట్, షర్టు, కాళ్ళకి చెప్పులు. ఆయన క్లాసుకొస్తూ - ఇద్దరు స్టూడెంట్స్ తొంగిచూస్తూ, తన్ని చూడగానే క్లాసులోకి జారుకోవడం గమనించాడు. క్లాసురూము దగ్గర కొచ్చేసరికి విషయమర్థమైంది

గుమ్మందగ్గర నిలబడి "మే ఐ కమిన్ ప్లీజ్" అన్నారు

గోపాలంతలెత్తి సీరియస్‌గాచూసి "యూ ఆర్ లేట్. కొత్తగా చేరారా?" అన్నాడు.

"అవునండి!" అని నవ్వకుండా చెప్పారు రామ్మూర్తి మేష్టారు.

"ఓ.కే.సిడవున్! నవ్ బోయిస్ కమింగ్ టు ది ప్రోబ్లమ్" అని క్లాసు తీసుకోటం ప్రారంభించాడు గోపాలం

రామ్మూర్తి మేష్టారు సీరియస్‌గా వెనక బెంచీలో కూర్చున్నారు. అక్కడ కూర్చున్న కుర్రాళ్ళు కొంచెం జంకుతూ జరిగి దూరంగా సర్దుకున్నారు.

అందరికీ ఏదో జరుగుతుందని ఆత్రుతగా వుంది.

గోపాలానికి మెల్లిగా వణుకు ప్రారంభమయింది పైకి అది తెలియనివ్వకుండా ధైర్యాన్ని నటిస్తున్నాడు.

రామూర్తి మేష్టారు కోప్పడతారేమో సరదాగా కాస్సేపు గొడవ చెయ్యొచ్చు అనుకున్నారంతా. ఆయన ఏమీ మాట్లాకుండా కూచుని పాఠం వింటుంటే అందరికీ ఏమిటోలా వుంది. ఆయన వాళ్ళని మోసం చేసినట్టు, కుట్రవెధవల్ని చేసినట్టు అనిపించింది. ఆయనేదో తమకందని ఎత్తులో వున్నట్టనిపించింది.

గోపాలానికి చాలా ఇబ్బందిగా వుంది. పంటి బిగువున ఒక అరగంట ప్రాబ్లమ్ సాల్వ్ చేస్తూ, స్టెప్స్ వివరిస్తూ. లెక్చరిచ్చాడు.

అంతసేపూ క్లాసంతా నిశ్శబ్దంగా జరగబోయేదాన్ని ఊహించుకుంటూ ఉత్కంఠతతో కూచునుంది.

ఆ నాటకాన్ని ఇక సాగించే ఓపిక, ధైర్యంలేక గోపాలం ఆగిపోయాడు. అప్పుడు రామూర్తి మేష్టారు లేచిమెల్లగా

డయాస్ దగ్గరకి నడుచుకుంటూ వెళ్ళారు. అందరూ ఊపిరి బిగపట్టి వున్నారు. గోపాలం కుర్చీ గట్టిగా పట్టుకున్నాడు. అతని కాళ్ళు సన్నగా వణుకుతున్నాయి. రామ్మూర్తి మేష్టారు డయాస్ మీదికి వెళ్ళి, 'వెల్ డన్ మై ఫ్రెండ్. ప్రాబ్లమ్ బాగా ఎక్స్‌ప్లెయిన్ చేసావు. యువర్ గుడ్ నేమ్' అన్నారు.

'గోపాలక్రిష్ణ' అన్నాడు గోపాలం నోరు పెగుల్చుకుని.

'నాపేరు రామ్మూర్తి. కొత్తగా వచ్చిన మీ మాథమెటిక్స్ లెక్చరర్ని. అయామ్ వెరీ హేపీ విత్ యువర్ పెర్‌ఫార్మెన్స్. టేక్ యువర్ సీట్.'

గోపాలం బుద్ధిమంతుడిలా తలొంచుకుని వచ్చి కూర్చున్నాడు.

'నవ్ మై ఫ్రెండ్. ఈ కాలేజీలో ఇటువంటి నావెల్ మెథడ్ వుంటుందని నేనూహించలేదు. రియల్లీ ఇట్స్ గ్రేట్. ప్రతిసారీ ఒక స్టూడెంట్ వచ్చి ఇలా ప్రాబ్లమ్ చెప్తూ వుంటే మీరందరూ కూడా ఒక రామానుజం అవుతారు. ఓకె.. ఇప్పుడు మిమ్మల్ని మీరు పరిచయం చేసుకోండి.' అన్నారు రామ్మూర్తి మేష్టారు.

ఆ సాయంత్రం గోపాలం, మరికొందరు స్టూడెంట్స్ క్షమాపణ చెప్పుకోడానికి వెళితే ఆయన నవ్వేసి, 'స్టూడెంట్ లైఫ్ నాకూ తెలుసోయ్- మర్చిపోండి. ఆత్మవిశ్వాసం మటుకు మర్చిపోకండి, అన్నారు.

అప్పట్నుంచీ గోపాలం తరుచు రామ్మూర్తి మేష్టారితో కాలం గడిపేవాడు. ఆయన చెప్పే సిద్ధాంతాలు కొత్తగా, ఆసక్తికరంగా వుండేవి. ప్రతి సమస్యనీ అనేక కోణాల్లోంచి ఆలోచించే వారాయన. మూర్ఖత్వాన్నీ, మూఢవిశ్వాసాల్నీ ఏ విషయంలోనూ సహించే వారు కాదు. ఎప్పుడూ ఏదో చదువుతూ వుండేవారు. ఆయనతో సమయం చాలా తొందరగా గడిచి పోయినట్టనిపించేది గోపాలానికి.

గోపాలం బి ఏ సెకండు క్లాసులో పాసయ్యాడు గోపాలం తండ్రి రిటైర్ అయ్యాడు. ఎమ్మే చదవాలని గోపాలానికున్నా ఆర్థిక స్తోమత చాల లేదు. అన్నగార్ల సంపాదన కూడా అంతంత మాత్రమే. తండ్రికి సహాయంగా పెద్దన్నయ్య ఇంత కాలం వున్నాడు. తండ్రికి ఉద్యోగముంటే గోపాలం ఎమ్మేలో చేరేవాడు. ఇప్పుడు అడగడానికి కూడా ధైర్యం చాల్లేదు.

బి.ఏ రిజల్ట్స్ వచ్చాక, 'ఏం చేస్తావురా' అని పెద్దన్నయ్య అడిగాడు

'ఉద్యోగంలో చేరతా' అన్నాడు గోపాలం

'సరే మంచిదే'

ఎమ్మేలో చేరమంటాడేమో అనుకున్నాడు గోపాలం అనకపోయే సరికి అతను నిరుత్సాహ పడ్డాడు అదే విషయం రామ్మూర్తి మేష్టారితో అంటే, "గోపాలం నువ్వు మీ అన్నయ్యని అర్థం చేసుకోడానికి ప్రయత్నించు. ఉద్యోగంలో చేరిన పది సంవత్సరాల్నించి మీ నాన్నగారికి అండగా నిలబడ్డాడు. మీ అక్కయ్యల పెళ్ళిళ్ళు, మీ చిన్నన్నయ్యదీ నీదీ చదువులు, ఇవన్నీ తట్టుకున్నాడు అత

నికీ పిల్లలున్నారు. ఇకనుంచైనా వాళ్ళ సంగతి చూడాలికదా. త్యాగం కూడా కొంతవరకే బావుంటుంది. ఆ తరవాత ఇబ్బందవుతుంది. అందుకని నువ్వు బాధ పడటం కన్నా అవతలి వాళ్ళ గురించి ఆలోచించడం నేర్చుకోవాలోయ్. సరే ఏం ఉద్యోగం చేస్తావు." అన్నారు.

"ఏమోనండీ. ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజిలో రిజిష్టరు చేయించుకోవాలి. ఎక్కడైనా ప్రయత్నించాలి" అన్నాడు గోపాలం.

అతని గొంతుకలో నిరాశని గమనించారు రామ్మూర్తి మేష్టారు.

"బాధపడకోయ్. అలా నిరుత్సాహపడతా వెందుకు. యూఆర్ స్టిల్ యంగ్."

"అదికాదు మేస్టారు. ఎమ్మేలో చేరలేదని బాధంతగా లేదు. ఉద్యోగం దొరకడం అంత సులభం కాదు కదండీ"

'ఉద్యోగం ఎందుకు చేస్తారోయ్'

'అదేవిటి మేష్టారు అలా అడుగుతారు'

'అవునోయ్. బతకడం కోసమే కదా ఉద్యోగం చేసేది.'

'అవునండి'

'బతకడానికి ఉద్యోగమే చెయ్యనక్కర్లేదోయ్. ఇతర్లని మోసం చెయ్యకుండా ఏవృత్తైనా చేసుకోవచ్చు. వృత్తికి అగౌరవమంటూ లేదోయ్.'

చిత్రంగా చూసాడు గోపాలం.

'ఆలోచించుకోవోయ్' అని వెళ్ళిపోయారు రామ్మూర్తి మేష్టారు.

ఆయన మాటలు వెంటనే అర్థం కావు గోపాలానికి.

గోపాలం చాలాచోట్ల ప్రయత్నంచేసాడు ఇంటర్వ్యూలకి వెళ్ళాడు. అనుభవం లేకపోవటంచేత, అతనికన్నా మిగతావాళ్ళకి కొన్ని అధికృతలుండడంచేత అతనికి ఉద్యోగం దొరకలేదు. అతను బి. ఏ. పట్టా పుచ్చుకొని సంవత్సరం దాటింది. తోచనప్పుడల్లా రామ్మూర్తి మేష్టార్ని కలవడం గోపాలానికి అలవాటు. అప్పుడప్పుడు రామ్మూర్తి మేష్టారే గోపాలం ఇంటికి వస్తూవుండేవారు.

'ఏమయిందోయ్ నీఉద్యోగ ప్రయత్నం' అని ఆయన అడుగుతూ వుండేవారు.

'ఉద్యోగాలన్నీ నే వెళ్లేసరికి పారిపోతున్నాయ్ మేస్టారూ' అని నవ్వేవాడు. ఆ నవ్వులో జీవం వుండేదికాదు.

'పెసిమిజమ్ పనికిరాదోయ్. అది చాలా ప్రమాదకరమైంది. మనిషిని మెల్లిగా నాశనం చేస్తుంది.'

'ఇన్ని ఇంటర్వ్యూలకి వెళుతున్నాను. ఏఒక్క ఉద్యోగానికి పనికిరానా మేస్టారూ'

'ఆశ వదులుకోకూడదోయ్.'

'ఏం చూసుకుని ఆశపడమంటారు మేస్టారూ'


'భలేవాడివోయ్. ఉద్యోగమొక్కటేనా బతకడానికిమార్గం. ఏదన్నా చెయ్యొచ్చు. చిన్న వ్యాపారం పెట్టుకోవచ్చుగదోయ్'

'వ్యాపారానికైనా మదుపు కావాలి కదా మేస్టారూ అయినా వ్యాపారానికయినా కొన్ని తెలివితేటలుండాలి కదండీ'

'తెలివి ఎక్కడ్నుంచోరాదోయ్ - మనం పెంచుకోవడంలో వుంది.'

'ఏమోమేస్టారూ. నాకు అయోమయంగా వుంది'

'బెంగపెట్టుకోకోయ్. పాజిటివ్‌గా ఆలోచించు. నేనుకూడా ప్రయత్నంచేస్తున్నా



నీకోసం. నే చెప్పిందికూడా కొంచెం ఆలోచించు.'

ఈ రకంగా వాళ్ళిద్దరి మధ్య సంభాషణ నడుస్తూ వుండేది.

గోపాలంలో రోజురోజుకీ నిరుత్సాహంపెరిగిపోతోంది. 'తనుఎందుకూ పనికిరాడు' అనే భావం అతన్ని దొలుస్తోంది. అతను కాస్త ఉత్సాహంగా వుండేది రామ్మూర్తి మేస్టారితో వున్నంతసేపే.

ఆ రోజు ఒక కంపెనీకి ఇతని పేరు ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి వాళ్ళు పంపించారు. ఉన్నవి రెండు పోస్టులు. అందులో ఒకటి రిజర్వుడు వేకెన్సీ. వెళ్ళింది పదిహేనుగురు. అందులో ఆరుగురు ఎమ్మే చదివినవారు. ఆ ఉద్యోగం గోపాలానికి రాలేదు. వస్తుందని అనుకోకపోయినా చాలా నీరసం వచ్చింది గోపాలానికి. ఏంచెయ్యాలో తెలియని స్థితిలో రామక్రిష్ణా బీచ్‌లో కూర్చున్నాడు.

అతనికి రామ్మూర్తి మేస్టారి మాటలు గుర్తుకు వస్తున్నాయి. 'ఉద్యోగమంటే ఏదో కంపెనీలోనో, ఆఫీసులోనో- గుమాస్తాగానో ఆఫీసరుగానో పనిచెయ్యడమేకాదోయ్. లోతుగా ఆలోచిస్తే ప్రతి వృత్తీ ఉద్యోగమే. అందరూ ఆఫీసులకీ కంపెనీలకి ఎగబడితే మొత్తం జనాభాకి ఎన్ని ఆఫీసులు, కంపెనీలు పెట్టాలోయ్ మరి మిగతా వృత్తులు నిత్యం మనకి కావాల్సిన వస్తువులు, దుకాణాలు ఇవన్నీ ఎవరుచూస్తారోయ్. పనంటూ చెయ్యడానికి పూనుకుంటే సమాజానికి సమ్మతంగా వుంటే ఏపనయినా చెయ్యొచ్చు. అందులో సిగ్గుపడాల్సింది ఏమీలేదోయ్.

పదేపదే ఆవేగుర్తుకువస్తున్నాయ్. అతనికి అసహనంగా వుంది. ఏంచెయ్యాలో, ఏం నిర్ణయించుకోవాలో తెలియటంలేదు. ఆయన చెప్పే కొన్ని పన్లు చెయ్యడానికి మొహమాటం, నలుగురూ చూసి నవ్వుతారేమో అన్న అనుమానం మనసుని పట్టి పీడిస్తున్నాయి. అతనికి చికాగ్గా వుంది.

ఇసకలో పిచ్చిగీతలు గీస్తూ సముద్రం కేసి చూస్తున్నాడు. భుజంమీద ఎవరిదో చెయ్యిపడితే చూసేసరికి రామ్మూర్తి మేస్టారు.

'ఏమిటోయ్ అలాకూర్చున్నావు. మీఇంటి కెళితే నువ్వింకా రాలేదన్నారు. ఇక్కడుండొచ్చని ఇలా వచ్చాను.'

గోపాలం గొంతులో ఏదో అడ్డుపడ్డట్టయింది. అతని కళ్ళు తడిగా వున్నాయి.

'ఛఛ అదేమిటోయ్. ఆఉద్యోగం వస్తుందని నువ్వనుకోలేదుగా. భలేవాడివే. ఇదిగో ఆ బఠాణీల వాణ్ణి ఇలా పిలవ్వోయ్'

రామ్మూర్తి మేస్టారు దగ్గరుంటే తెలియకుండా అతనిలో చలనం కలుగుతుంది

'ఇప్పుడు చెప్పవోయ్ ఏంజరిగింది'

'ఏముంది మేస్టారూ మామూలే. ఇక నాకు ఉద్యోగం రాదుసార్!'

'ఆశ వదులుకో కూడదోయ్. హోప్ లేని బతుకు పోపులేని కూరలాంటిది' అని నవ్వాడు రామ్మూర్తి మేస్టారు.

గోపాలంకూడా నవ్వాడు.

'ఒకటే ఓపెన్ వేకెన్సీ మేస్టారూ. అదికాస్తా ఓ ఎమ్మేవాడు కొట్టేశాడు. ఎమ్మేవాళ్లకూడా క్లర్కు పోస్టులకి వస్తే ఎలాగండీ.'

'తప్పేముందోయ్ ఉద్యోగానికి మినిమమ్ క్వాలిఫికేషన్ వుందిగానీ మాక్సిమమ్ లేదుగా. అసలుతప్పంతాఅందరూ ఉద్యోగాలకి ఎగబడటంలో వుందోయ్'

'చదువుకుని ఉద్యోగాలు రాకపోతే ఇంకేం చేస్తారు మేస్టారూ.'

'ఉద్యోగం రాకపోతే ఇంకేం లేవుటోయ్ చెయ్యడానికి.'

'ఇంకేంచేస్తారు మాస్టారూ. వృత్తి పన్లు కాలేజీలో నేర్పరు. చదివిన చదువులకి ఉద్యోగాలు లేవు. తెలియని వాటిల్లో దిగితే సుఖమేమింటుంది చెప్పండి. తెలియని పన్లో సంతృప్తి వుండొద్దామేస్టారూ'

'సుఖమనేది అనుకోవడంలో వుంది. సుఖానికి నిర్వచనం కష్టమోయ్ సంతృప్తికి ఆది అంతం లేవు. సంతృప్తి అనుభవించాల్సిందేకాని చెప్పడానికి కుదరదోయ్.'

'ఏమిటో మేస్టారూ మీ మాటలు ఓ పట్టాన అర్థం కావు' రామ్మూర్తి మేష్టారు సన్నగా నవ్వేరు.

'అదిపోనీండి మేస్టారు. నాకెలాగు వృత్తి విద్యరాదు. మీరు చెప్పినట్టు వ్యాపారం చెయ్యడానికి మదుపులేదు.'

'వ్యాపారానికి ఎంత మదుపు కావాలోయ్'

'కనీసం పాతికవేలన్నా వుండాలి కదండీ'

'పాతికవేలు లేకపోతే వ్యాపారం పెట్టలేవేమిటోయ్'

'ఏవ్యాపారం పెట్టమంటారు మేష్టారు'

'అద్సరేకానీ, నీకు టీ పెట్టడం వచ్చోయ్'

'వచ్చు. అదెందుకు మాస్టారూ'

"ఊరికే అడిగాలే.నీకో చిన్నవిషయం-అంటే నా ఫ్రెండుచేసిన పనిచెపుతాను వినవోయ్.

నాకు సీనియర్ ఒకడుండేవాడు. హైదాబాద్‌లో. అతనుకూడా ఎమ్మే అప్లయిడ్ మాథమెటిక్స్ చదివాడు. నీలాగే ఉద్యోగాలకి ప్రయత్నించాడు.కారణాలేవైతేనేం ఉద్యోగం ఏదీరా లేదు. రెండేళ్ళు తిరిగాడు పాపం. ఉద్యోగాన్వేషణలో ఒకసారి ఏదో పనిమీదనే చదివిన కాలేజికి వెళితే గేటుదగ్గరకెళ్ళి దుకాణంలోంచి, 'నమస్తే రామ్మూర్తిభాయ్' అని వినిపిస్తే 'ఎవరా పిలిచింది.' అనిచూస్తే మా ఫ్రెండు టీ దుకాణంలోంచి పిలుస్తున్నాడు. వెళ్ళాను. 'ఈ దుకాణం పెట్టాను భాయ్. నెలరోజులయింది. ఇంతవరకూ ఎనిమిదొందలు ఆదాయం అన్నాడు అదోయ్ గోపాలం"

'అదేంటి మాస్టారూ ఎమ్మే చదివి టీ దుకాణం పెట్టుకున్నాడా' అన్నాడు గోపాలం ఆశ్చర్యంగా.

"నేనూ అదే అడిగానోయ్. అతనేమన్నాడో తెలుసా. 'ఎంతప్ప భాయ్. నా సంపాదన నేసంపాదించుకుంటున్నా.ఎవరికి సలాం కొట్టాల్సిన అవసరంలేదు. డిగ్నిటీ ఆఫ్ లేబర్ భాయ్. ఇక్కడదంతా మన ఓల్డు ఫ్రెండ్స్. మన వి.సి.గారే ఓపెనింగ్ సెరిమనీ చేశాడు! 'సాహసం చేసి మంచిపని చేశావన్నాడు! అందరూ ఉద్యోగాలకి పోతే ఉద్యోగాలెక్కడున్నాయ్ భాయ్. ఎవడి కాళ్ళమీద వాళ్ళు నిలబడటంలో మజా అనుభవిస్తే తెలుస్తుంది' అన్నాడు. అతను చెప్పిందినాకు నచ్చిందోయ్ గోపాలం."

- ఇన్ని రోజులుగా రామ్మూర్తి మేస్టారు చెప్తున్న దానిలో నిజం ఇప్పుడు కొట్టొచ్చినట్టుగా తెలుస్తోంది.

'నన్ను టీ గురించి ఎందుకడిగారు మేస్టారూ'

రామ్మూర్తి మేస్టారు నవ్వుకున్నారు. 'ఎంతేదోయ్ మన యూనివర్సిటీ చాలా పెద్దది. చాలా డిపార్టుమెంట్లున్నాయ్. అదీగాక ఈ ఊళ్లో ఆఫీసులు. కాలేజీలు కూడా ఎక్కువే వున్నాయి. ఎక్కడైనా ఒకచోట చిన్న టీ దుకాణం పెట్టుకుంటే బావుంటుంది కదా అని'

"నేను"

స్పందిస్తే,
అక్షరాల్ని అందిస్తే,
ఛందస్సన బంధిస్తా!
నవ్వైతే,
అరవిరిసిన పువ్వైతే,
పెదవులపై కవ్విస్తా!
బతుకైతే,
బతుకంతా వెతలైతే,
ప్రతి నిముషం కతనౌతా!
కలమైతే,
వినిపించే గళమైతే,
ప్రభవించే వెలుగౌతా!

-మూర్తిరాజా.

గోపాలానికి ఏమిటోలాఅనిపించింది. అదే అన్నాడు

'తప్పు లేదోయ్ గోపాలం. ఎవరి పని వాళ్లు చేసుకోవడంలోసిగ్గుపడాల్సింది ఏమీలేదు. నీ కాళ్ళమీద నువ్వు నిలబడ్డానికి ఎవరో ఏదో అనుకుంటారని నువ్వు బాధపడ్డం దేనికోయ్. చూసేవాళ్ళకు కొత్తగా వుంటుంది. ఎవరయినాఏదన్నా అంటే కమ్మగా ఓనవ్వు పారేయ్ వాళ్ళ మీద. అదే తరవాత అలవాటై పోతుంది. ఎంతకాలం వెక్కిరిస్తారోయ్ ఎవరైనా మటుకు. ఓపికుండద్దూ. నిన్ను చూసి ఇంతా కొంతమంది నీ అడుగుజాడల్లో నడిచినా ఆశ్చర్యముండదు.'

'కానీ మేస్టారు. చూస్తూ చూస్తూ...'

'చూస్తూ ఎవరూఏమీ చెయ్యలేరోయ్. అంతానువ్వనుకోవడంలో వుంది.'

'ఇంట్లో వాళ్లు ఒప్పుకోవాలి కదండీ'

'నువ్వు సిద్ధపడితే మిగతావి సమస్యలు కావోయ్'

'సిద్ధపడినా ముదుపు కావాలికదామేస్టారు'

'ఏంటోయ్. పందరూపాయల్తో కూడా ప్రారంభించొచ్చు. నువ్వు సరే అంటే నాకు తెలిసిన బ్యాంకు మేనేజరున్నాడు. అతనికి చెప్పి రెండు వేలిప్పిస్తాను. ఆలోచించుకో'

గోపాలం ఆ రోజు రాత్రంతా ఆలోచించాడు. ఎవరికాళ్ళ మీద వాళ్ళు నిలబడటానికి సిగ్గు పడాల్సిన అవసరం లేదని దృఢంగా నమ్మకం కలిగింది, గోపాలం నిశ్చయించుకున్నాడు. మర్నాడు తండ్రితో అన్నగార్లతో చర్చించాడు. అతన్ని పెద్దన్నయ్య ప్రోత్సహించాడు. తండ్రి అయిష్టంగానే ఒప్పుకున్నాడు వెంటనే రామ్మూర్తి మేస్టార్ని కలుసుకున్నాడు గోపాలం.

నెల రోజుల్లో ఆర్ట్సు కాలేజి ఎదురుగుండా టీ దుకాణం పెట్టాడు గోపాలం. రామ్మూర్తి మేస్టారు ఫస్ట్ కష్టమర్. ప్రిన్సిపాల్ అభినందించాడు. ఫ్రెండ్సంతా గురూ అప్పుడప్పుడు ఒక కప్పు ఫ్రీగా కొట్టిస్తూవుండు' అన్నారు.

గోపాలంలో మళ్ళీ హుషారు పుంజుకుంది.

గోపాలం టీ దుకాణం పెట్టి పదిరోజులయింది.

'గురూ ఒక టీ కొట్టు' అన్న మాటల్తో ఉలిక్కిపడి, నవ్వుతూ టీ అందించాడు గోపాలం.

* * *

కొడుకు : నాన్నా ! మనిషికి తోక వుంటుందా?
తండ్రి : ఉండదు.
కొడుకు : మరి మా టీచరు, నీకు పాఠం చెప్పాలంటే తల ప్రాణం తోకకి వస్తుంది అంటున్నారే?

-కె. వి. లక్ష్మి

త్రిశూలం

వీరపల్లి వీణావాణి

అది.... ఆకాశంలో చంద్రుడు ఆఖరి శ్వాసను పీల్చుతోంటున్న వేళ.

గడియారంలోని మూడు ముళ్ళూ గమ్మత్తుగా కౌగిలించుకొనే వేళ. మనుషులందరూ సుషుప్తి స్మశానంలో కెళ్లి.... నిర్జీవ స్వప్న కపాలాలతో ఆడుకొనేవేళ. నిశ్శబ్దం తాండవించే ఆ అర్ధరాత్రివేళ.... కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న ఆ పాకలో....చీకట్లోకి చూపుల్ని పారేసి ఆలోచిస్తున్నాడు సింహాద్రి. అతని మనసులో అయిదారు గంటలనుండి సంఘర్షణ జరుగుతూనే ఉంది. తాను చేయబోయే పనిలోని మంచి చెడుల్ని బేరీజు వేసుకొంటున్నాడు.

అర్ధగంట గడిచిపోయింది.

ఆఖరిదమ్మును గట్టిగాలాగి బీడీముక్కను అవతల పారేశాడు సింహాద్రి. అతని పక్కగా.... 'పదహారేళ్ళ వయసుదాటిన అతని కూతురు దుర్గ....గాఢంగా నిద్రపోతోంది. ఆ చీకట్లో.... స్పష్టంగా కన్పించని దుర్గముఖంవేపు కడుపు తీపి నిండిన కన్నులతో ఒక్క క్షణంచూసి.. దృఢమైన నిర్ణయంతో కూర్చున్న చోటు నుండి పైకి లేచాడు సింహాద్రి.

ఆ గుడిసె ద్వారానికి అడ్డంగా పెట్టిన వెదురు తడికను తీసుకొని...మెల్లగా గుడిసె వెలుపలికి వచ్చి నిలబడి చుట్టూ కలయ చూశాడు. బయట అంతా చీకటి ఆకలి లాంటి చీకటి....అజ్ఞానం లాంటి చీకటి....కన్ను పొడుచుకొన్నా ఏమీ కానరాని కటిక చీకటి. విషాదంగా ముగిసిన రసజీవుల శ్వాసలగా వీస్తోందిగాలి. బయట....కొట్టాంలో గాదిలోని గడ్డిని తినే పశువుల మెడలలోని గంటల శబ్దం వినిపిస్తోంది. ఎక్కడో ఓ గుడ్లగూబ ఉండీ ఉండీ అరుస్తోంది.

ఏ యింట్లోనూ దీపపు కాంతిలేదు.

ఆ చీకట్లో మెల్లగా....చప్పుడుకాకుండా గంగమ్మగుడివేపు నడకను సాగించాడు సింహాద్రి. మనిషి ఉనికిని గమనించిన కొన్ని పక్షులు టప టపా రెక్కలుకొట్టుకొంటూ..ఎటో ఎగిరిపోయాయి. మెల్లగా గంగమ్మ గుడి దగ్గరికి చేరుకున్నాడు సింహాద్రి

గుడి తలుపులు తెరిచే ఉన్నాయి.

పేదవాడి ఆశలాగా....మిణుకు మిణుకుమంటూ వెలుగుతోంది గుడిలోని దీపం.

గుడిలోపలికి అడుగు వేసేముందు.... తనను ఎవరైనా గమనిస్తున్నారేమోనని ఓ సారి చుట్టూ కలయ చూసి..గుడిలోపలికి అడుగు వేశాడు సింహాద్రి.

ఆ గుడి బాగా పాడుబడిపోయింది.

ఆ గుడిలోపల నేలలోకి పాతి పెట్టిన త్రిశూలాలు చాలా ఉన్నాయి నిలవకుండా నేలమీద పడిపోయిన త్రిశూలాలను అక్కడే గోడకు ఆనించి పెట్టారు.

గంగమ్మ విగ్రహం ముందు నిలబడ్డాడు సింహాద్రి.

ఆ విగ్రహం ముఖం మీద సన్నగా దీపపు కాంతి పడుతోంది. నాలుగురోజుల క్రితం జరిగిన చిన్న జాతరలోగంగమ్మ విగ్రహానికి కట్టిన ఎర్రని కొత్త చీర

యింకా అలాగే ఉంది. మెల్లగా ఆ దేవీ విగ్రహంమీద చేయివేస్తూ.... ఒక్కసారి ఆ విగ్రహం ముఖం లోకి చూశాడు సింహాద్రి. ఒళ్ళు జలదరించింది సింహాద్రికి. ఒక్కసారిగా అతనిలో రక్తప్రసరణ ఆగి మళ్ళీ ప్రవహించినట్లయ్యింది. సింహాద్రి గుండెల్లోని ధైర్యపు కేంద్ర బిందువులో తీక్షణంగా ఉండే ఆ దేవీ విగ్రహం చూపులు చురుక్కుమంటూ గుచ్చుకున్నాయి, అయినా సింహాద్రి భయపడక వచ్చిన పని ముగించుకొని చరచరా గుడి లోంచి వెళ్ళిపోయాడు.

కానీ....సింహాద్రి చేసిందేమిటో రెండు కళ్ళు గమనించాయని అతనికి తెలియదు! తూర్పు ఆకాశంలో యింకా వెలుగురేఖలు ప్రాకనేలేదు.

కానీ...అప్పటికే జాతర సందర్భంగా గంగమ్మ విగ్రహానికి కట్టబడిన చీర దొంగలించబడిందనే వార్త పూజారి మాధవయ్య ద్వారా ఆ ఊరంతా ప్రాకిపోయింది. దేవాలయంలో దొంగతనమా? అంటూ ఆ ఊరి ఆడవాళ్ళు ముక్కుమీద వేలేసుకొన్నారు.


ఉదయం ఎనిమిది గంటలయ్యేసరికి... ఊరు ఊరంతా రచ్చబండ దగ్గరగుంపు చేరారు. ఆ చీరను ఎవరు దొంగలించారా అనేదే అందరి మనసుల్లో మెదిలే ప్రశ్న. ఆ ప్రశ్నకు జవాబు ఆ ఊరి పెద్ద.... మోతుబరి రైతు అయిన ఒక్క బలరామయ్యకు మాత్రం తెలుసు... కానీ అది ఆయనకు తెలుసునని యింకెవరికీ ఆ ఊళ్ళో వాళ్ళకు తెలియదు. ఆ రచ్చబండమీద మధ్యలో మౌనంగా కూర్చున్నాడు బలరామయ్య. "బలరామయ్య మావా! ఆ గంగమ్మ గుడిని యాతరంలో కట్టినారో మనకు తెలవదు. ఆ గుళ్ళో యిట్లా దొంగతనం జరిగిందని మన పెద్దోళ్ళు యెప్పుడన్నా సెప్పంగా మనం యిన్నామా? లేదు. యెప్పుడూ యిట్లాంటి అన్నాయం ఈ ఊళ్ళో జరగలా. కానీ యిప్పుడు... మన అయాంలో ఈఅన్నాయం జరిగిపోయింది. ఆ దొంగతనం సేసిన యదవనాయాలెవుడో ఈ ఊళ్లో వాడే అయ్యుంటాడు. ఆడిని మనం ఊపిరితో యిసిపెట్ట కూడదు. మావా" అన్నాడు కనకయ్య.

"కనకయ్య బావ సెప్పింది నిజమే. అట్లాంటోన్ని మనం నరికి ఆడి తలను గంగమ్మ మెడలో ఎయ్యాలి. యియ్యాల ఈ పనేసినోడు రేపు యింకో అన్యాయానికి ఒడిగడ్తాడు" బసవరాజు అన్నాడు.

"దొంగ సచ్చినోడిని పాణాలు తీశేసినా పాపం ఉండదు" అంటూ శాపాలు పెట్టింది రాజమ్మ.

ఇలా అందరూ తలాఓమాటంటున్నారు! అందరి మాటలను మౌనంగా వింటున్నాడు బలరామయ్య. ఆధునిక నాగరికత లేవీ ప్రాకని ఆ మారుమూలపల్లెకు బలరామయ్యే మకుటంలేని మహారాజు. ఆ ఊళ్ళో ఎవరూ పోలీస్ స్టేషన్‌కు, కోర్టుకు వెళ్ళి ఎరుగరు. కారణం... ఆ ఊరికి న్యాయస్థానం ఆ రచ్చబండే. బలరామయ్యే అక్కడ న్యాయాధిపతి-మరణ దండన లాంటి శిక్షనైనా ఆయన వెయ్యవలసిందే.

ఆ ఊళ్ళో బలరామయ్య చెప్పింది వేదం. అతని మాటకు ఆ ఊళ్ళో ఎదురులేదు. ఏ కుర్రకుంకైనా ఎదురు తిరిగితే....



వాడికేపం... మరుసటి రోజు సాయం[illegible] త్రానికల్లా స్మశానంలో తప్పక తగల బడి పోవలసిందే. పైసర్గాలలో ఆయనకు కావలసినంత పలుకుబడి ఉంది. ఆ ఊళ్ళో సగానికి పైగా ఆయన భూముంమీదే ఆధారపడి బ్రతుకుతున్నారు.

బలరామయ్య మహారసికుడు.

ఆ ఊళ్ళో నుండి ఏ ఆడపిల్లా బల రామయ్య బలమైన కౌగిలిలో నలిగిపోనిదే పరాయి ఊరికి కోడలుగా వెళ్ళదు. పరాయి ఊరినుండి ఆ ఊరికి కోడలుగా వచ్చిన ప్రతి ఆడపిల్లా వారం లోపల ఆయన కౌగిలిలో నలగకుండా మిగలదు. బల రామయ్య కౌగిలిలో నలగకుండా తప్పించుకొన గల్గింది ఒక్క సింహాద్రికూతురు దుర్గ మాత్రమే.

"అలా ఊరికే నింపాదిగా కూకుంటే ఎలా బావా! ఏం చేద్దామో సెప్పుమరి" అంటూ శేషయ్య మౌనంగా కూర్చున్న బలరామయ్యను కుదిపాడు.

"సేసేదేముంది బావా! ఈ పన్జేసిన యద వెవుడో కనుక్కోవడం పెద్ద కష్టమేమీ కాదు. అందుకే నేను సెప్తున్నా! అందరూ యినండి. ఇయ్యాలమంగలవారం. వొచ్చే మంగల వారం లోపున యీ యదవ పన్జేసినోడెవుడో మర్యాదగా ఎవురికీ తెలీకుండా ఆ సీరను గంగమ్మ యిగ్రహానికి కట్టేస్తే సరి. లేదా... నా యిసయం అందరికి తెలుసు. ఆడిని పట్టుకొని... ఆడికవాన్ని గంగమ్మ ముందు బెడ్తాను నాకు గంగమ్మకు నరబలి యిచ్చిన పుణ్యమైనా మిగులుద్ది" అంటూ అక్కడి నుండి వెళ్ళిపోయాడు. బలరామయ్య. తర్వాత అందరూ వెళ్ళిపోయారు.

సాయంత్రం నాలుగు గంటలు దాటుతోంది.


గంగమ్మ గుడికి కొంచెం దక్షిణంగా ఉండే పొలం దగ్గర బావి గట్టుమీద ఒక పెద్ద షెడ్ ఉంది. ఆ పొలం ఆ బావి బలరామయ్యదే. ఆ షెడ్‌లో ఒక ప్రక్క ఆయిల్ యింజన్ అమర్చబడి ఉంది. ఇంకో ప్రక్క ఓ పెద్ద మంచం...దాని మీద మెత్తని బెడ్ ఉంది. ఆ షెడ్‌లో బలరామయ్య అప్పుడప్పుడూ విశ్రాంతి తీసుకొంటూ ఉంటాడు. ఒక్కోరాత్రి ఆ షెడ్‌లోనే పడుకొంటూ ఉంటాడు. తనకు కావలసిన ఆడవాళ్ళను రాత్రులలో ఆ షెడ్ దగ్గరికి రప్పించుకొంటూ ఉంటాడు. ఒక్క మాటలో చెప్పాలంటే అది ఆయన కామకేళీ విలాసమందిరం.

బెడ్ మీద కూర్చొని తాపీగా చుట్ట కాలుస్తున్నాడు బలరామయ్య.

ఆయన కాళ్ళను గట్టిగా వాటేసుకొని... కన్నీళ్ళు పెట్టుకొన్నాడు సింహాద్రి.

"ఒరేయ్ సిమ్మాద్రీ! రాత్రి గంగమ్మ గుడిలో నువ్వు యెలగ బెట్టిన నిర్వాకం నా కళ్ళతో సొయంగా చూసినా... ఈ విషయం అందరికీ తెలిస్తే... ఏమవుద్దో తెలుసా? నిన్ను ముక్కలు ముక్కలుగా నరికేస్తారు" మెల్లగా అన్నాడు బలరామయ్య.

"అయ్యా! ఎప్పుడూ యిట్టా పాపం నేను సెయ్యలేదు. జాతరకని దుర్గను తీసుకొచ్చినా. దానికో మంచి సీరకూడా లేదు. పాత గుడ్డల్తో దాన్ని అల్లుడు కాడికి పంపించాలంటే నా మనసొప్ప లేదయ్యా. దానికో కొత్తసీర కొనిద్దామని డబ్బు కోసం ఊరంతా తిరిగినానయ్యా!



యాడా అప్పు దొరకలేదు. అందుకని..."

"అందుకని గుడిలో సీరను దొంగిలిస్తావా? సరే నీ పాణాల మీది కొచ్చిందేమీలేదు. ముందు నా కాళ్ళు వొదిలిపెట్టు ఈ విషయం ఎక్కడా పొక్కనీకుండా నేను రహస్యంగానే దాస్తా. నిన్ను రక్షించే బాధ్యత నాది. కానీ... నువ్వు నాకో సిన్నపని చేసిపెట్టాల"

"సెప్పండయ్యా"

"రేపురాత్రికి... ఎన్నెల కుంకిపోయినాక .. ఎవ్వరికీ తెలవకుండా ... నీ కూతురు దుర్గను... ఈ షెడ్‌లోకి రమ్మని సెప్పు" తాపీగా చెప్పాడు బలరామయ్య.

ఆ మాట వినగానే సింహాద్రి గుండెలలో డైనమేట్ పేలిపోయినట్లయ్యింది.

"అయ్యా! అన్నాయం" అంటూ మళ్ళీ కాళ్ళు పట్టుకొన్నాడు సింహాద్రి "ఒరేయ్ సిమ్మాద్రీ! నా యిసయం నీకు తెలుసు. నామాట కాదంటే...ఏం జరుగుద్దో నేను మళ్ళీ సెప్పాల్సిన పనిలేదు. రేపు ఉదయం నేను ఎల్లి సాయంత్రానికల్లా వొచ్చేస్తాను. వొచ్చేటప్పుడు దుర్గకో మంచి సీర తెస్తాను. గంగమ్మ గుడిలో నువ్వు ఎత్తుకపోయిన సీరను కట్టుకొని. రేపు రాత్రి దుర్గను యిక్కడికి రమ్మను. రేపు రాత్రి నేను యిక్కడే ఉంటాను. ఇదిగో... దుర్గగానీ రాకపోయిందా... మీరు యిద్దరూ పాణాంతో ఉండరు మరిసిపోక మరి" అంటూ బలరామయ్య అక్కడి నుండి చరచరా వెళ్ళిపోయాడు. సింహాద్రి నిశ్చేష్టుడై పోయాడు.

అక్కడికక్కడే తలను బండకు బాదుకొని చచ్చిపోదామనిపించింది సింహాద్రికి. బలరామయ్యకు ఎదురు తిరిగితే...జరగబోయేది ఏమిటో తనకు తెలుసు. అసలు ఈ ఊరు రాకుండా ఉంటే ఎంతబాగుండేదని పించింది సింహాద్రికి. నిజానికి సింహాద్రి వాళ్ళది ఆ ఊరు కాదు.

ఎక్కడి నుండో సంవత్సరం క్రితం ఆ ఊరికి కొత్తగా వచ్చారు. వచ్చిన ఆరు నెలలకు...అనుకోకుండా దుర్గకు సంబంధం కుదిరితే... పెళ్ళి చేసేశాడు సింహాద్రి. అతను రోజూ కూలి చేసుకొంటూ బ్రతికే వాడు. ఆడవాళ్ళను చెరిపేసే పరమ రాక్షసుడు బలరామయ్యని సిహాంద్రికి తెలుసు. కానీ ఆయన చూపు తన కూతురి మీద కూడా పడుతుందని ఎప్పుడూ అనుకోలేదు సింహాద్రి.

ం ం ం

అర్ధరాత్రి దాటిపోయి చాలా సేపైంది.
బయటంతా గాఢాంధ కారం.
ఆ సమయంలో... బావిగట్టుమీద ఉండే ఆ షెడ్‌లోని మంచంమీద నగ్నంగా బలరామయ్య... అతని ఉక్కుకౌగిలిలో సర్వస్వాన్ని పోగొట్టుకొని దుర్గ...
బలరామయ్య రక్తం బాగా చల్లబడిపోయింది. మెల్లగా మంచందిగి టార్చ్‌లైట్ వేసి తన బట్టలు అందుకొని కట్టుకొన్నాడు.
"ఇదిగో నీకోసం బస్తీనుండి తీసుకొచ్చాను ఈ సీర. దీన్నికట్టుకో. ఆ మంచం ప్రక్కన పడిఉండే ఆసీరను తీసి మడతపెట్టు" అంటూ తను బస్తీ నుండి తెచ్చినచీరను దుర్గకు అందించాడు బలరామయ్య.
దుర్గ ఆచీరను అందుకొని కట్టుకొంది.
బలరామయ్య ఆరాటంతో చిరిగిన జాకెట్‌ను వేసుకొని... మంచం ప్రక్కన పడి ఉండే... ఆ ఎర్రచీరను తీసి మడతలు పెట్టింది.
"యికపద" అన్నాడు బలరామయ్య.
ఇద్దరూ షెడ్‌లోంచి బయటికొచ్చారు.
బలరామయ్య ముందు నడుస్తూ అప్పుడప్పుడూ టార్చిలైట్ వేస్తున్నాడు. దుర్గ అతని వెనుక నడుస్తోంది.
సాధారణంగా ఏతండ్రీ తన ప్రాణంకోసం తన కన్నకూతుర్ని యింకో మగాడి దగ్గర పడుకోబెట్టడానికి ప్రయత్నించడు. అలాగే... ఏ కూతురూ... చూస్తూ చూస్తూ కన్నతండ్రిని పోగొట్టుకోదు. ఆతండ్రి ప్రాణాల్ని నిలబెట్టేదుకోసం తన శీలాన్ని పోగొట్టుకోడానికి కూతురు తప్పకుండా సిద్ధపడుతుంది.
ఇప్పుడు దుర్గ అదే చేసింది
"అయ్యా నాకు నీకంటే నామానం గొప్ప కాదు" అని చెప్పి... సింహాద్రి ఎంత వారించినా వినకుండా .. బలరామయ్యకు బలయి పోవడానికే సిద్ధ పడింది దుర్గ.
బలరామయ్య... గంగమ్మ గుడి దగ్గర ఆగాడు.
"దుర్గా! యిందాకా నువ్వు మడతలు పెట్టిన ఆసీర యిటివ్వు. అదిగంగమ్మది. మీఅయ్య తీసుకొచ్చేసినాడు. మళ్ళీ ఆ సీరను గంగమ్మ యిగ్రహానిక్కట్టాల" అంటూ దుర్గ చేతుల్లోంచి... మడతలు పెట్టిన చీరను లాక్కున్నాడు బలరామయ్య.
"నేను యిగ్రహానికి సీర కట్టిరావాలి. నువ్వు చప్పుడు కాకుండా గబగబా మీ యింటికి ఎల్లిపో" అని మెల్లగా అన్నాడు బలరామయ్య.
దుర్గ... గబగబా తనగుడిసెవేపు నడక సాగించింది.
బలరామయ్య గుడిలోపలికి మెల్లగా నడిచాడు.
గుడిలో దీపం ఎప్పుడో ఆరిపోయింది.
అంతా చీకటి. ఆచీకట్లో... టార్చ్‌లైట్ గంగమ్మ విగ్రహానికి ఫోకస్ చేస్తూంటే తన ఉనికిని ఎవరయినా తెలుసుకొంటారేమోనని... టార్చిలైట్‌ను క్రింద పెట్టేసి... చీకట్లోనే విగ్రహాన్ని తడిమాడు. తర్వాత తన చేతుల్లో ఉండే చీరను మడతలు పూర్తిగా విప్పేసి... ఆ విగ్రహానికి కట్టడానికై కొంచెం ముందుకు నడిచాడు బలరామయ్య.
విగ్రహం ముందునిలబడి... చీరను కట్టడానికి ఓ చేయి పైకెత్తాడు.
అంతే...
"అమ్మా!" అంటూ చావుకేకవేసి అలాగే ముందుకు వొరిగి గంగమ్మ విగ్రహం మీద పడ్డాడు బలరామయ్య.
బలరామయ్య చావుకేక... ఆఊరి నిద్రమత్తును వదిలించింది.
ఆకేక విన్పించిన సమయంలో... దుర్గ తన గుడిసెలో... కట్టుకొన్న చీరను విప్పేసి పాతచీరను కట్టుకొంటోంది.
సరిగ్గా అప్పుడే సింహాద్రి... గుడిసెలో కుక్కిమంచంమీద బోర్లా పడి కుమిలి కుమిలి ఏడుస్తున్నాడు.
ఆకేక విన్పించడంతో సింహాద్రి తక్షున లేచి కూర్చున్నాడు.
"అమ్మలూ! ఆకేక... బలరామయ్యది మల్లేలేదూ!"
"అవునయ్యా! నాకు అదే అనుమానంగా ఉంది" దుర్గ మెల్లగా అంది.
ఇంతలో ఊళ్లో కలకలం ప్రారంభమైంది. కొందరు లాంతర్లు వెలిగించుకొని...

మరి కొందరు టార్చిలైట్స్ వేసుకొని వీధిలోకి పరుగులుతో వచ్చారు.

"ఒరేయ్ ఆగొంతు నేను బాగాయిన్నాను. ఎద్దులకు గాడిలో గడ్డి ఏస్తుంటే ఆకేక నాకు యిన్పించింది. ఆ గొంతు... ఆ గొంతు... బలరామయ్య మాదిరి మల్లే ఉంది" అని కనకయ్య అన్నాడో లేదో కొందరు బలరామయ్య యింటికి పరుగెత్తారు. కానీ... ఆయన ఇంట్లోలేడని.. షెడ్‌లో పడుకోడానికి వెళ్ళాడని... ఆయన భార్య చెప్పడంతో... యిక అందరి అనుమానం.. మరీ బలపడి సి. అడ్డదారిలో ఓ అయిదుమంది షెడ్‌దగ్గరకి పరుగెత్తి కెళ్ళి చూశారు.

కానీ... ఆషెడ్ లాక్ చెయ్యబడిఉ ది. ఊళ్ళో కలకలం పెద్దదైంది. లాంతర్లు టార్చిలైట్లు తీసుకొని... ఊరు నలుమూలలా వెదకడం ప్రారంభించారు బలరామయ్య కోసం.

పూజారి మాధవయ్య లాంతరు పట్టుకొని నడుస్తున్నాడు.

అతనితోపాటు యింకా ఓ పదిమంది... అందరి చేతుల్లోనూ... టార్చిలైట్స్... గంగమ్మ గుడి చుట్టూ చూసి... గుడిలోకి అడుగు పెట్టిన మాధవయ్య కెవ్వుమన్నాడు.

అక్కడ గంగమ్మ విగ్రహం ముందు రక్తపు మడుగులో బలరామయ్య శవం. ఆశవం వీపుమీద... బాగా లోతుకు చొచ్చుకుపోయిన త్రిశూలం. వెనుక దిగబడ్డ ఆత్రిశూలం కొనలు... గుండెల్లోకి బాగా దిగబడి పోయాయి.

బలరామయ్య శవంతోపాటు... ఆరక్తపు మడుగులో... రెండ్రోజుల క్రితం అదే గుడిలోంచి దొంగిలించబడ్డ ఎర్రచీర... బాగా తెల్లవారిపోయింది. ఊళ్లోని జనమంతా అక్కడే ఉన్నారు. వాళ్ళలో దుర్గ, సింహాద్రి కూడా ఉన్నారు. వాళ్లు ఒకరి ముఖాలనొకరు చూసుకొన్నారు. ప్రతి ఒక్కరి ముఖంలోని పెద్ద ప్రశ్న. దానితోపాటు ఆశ్చర్యం... ఆచీర బలరామయ్య చేతుల్లో ఉండడమేమిటని, జరిగిన దానికి కారణం ఎవరో ఎవరి ఆలోచనలలోకీ ఎవరిఊహల్లోకీ అందడంలేదు. బలరామయ్య భార్య... శవంపై పడి విలపిస్తోంది.

గంగమ్మ చూపులు... బలరామయ్య, శవం వేపు తీక్షణంగా... ఇంకానా నీ దారుణాలు యికసాగవు అన్నట్లుగా ఉన్నాయి.

పూజారి మాధవయ్య మనస్సు తృప్తిగా ఉంది. ఇన్నాళ్ళకు నేనోమంచిపని చెయ్యగలిగాను అని అనుకొన్నాడు. అంతకు ముందు ముందు రోజు... బలరామయ్య సింహాద్రి ఆషెడ్‌లో మాట్లాడుకొన్న మాటలు... పూజారి మాధవయ్య వినకుండా ఉంటే... ఎవడినో గంగమ్మకు నరబలి యిస్తానన్న బలరామయ్య... యివాళ తనే ఆ నరబలి అయ్యేవాడు కాదు.

*



తీయగా ప్రాణాలు తీయగా

“కృష్ణంరాజుగారమ్మాయికీ అనకాపల్లి సంబంధం ఖాయమయిందటండీ” ఆ వార్త విన్న రామరాజు సంతోషం పట్టలేక పోయాడు. అంతలా సంతోషించడానికి కృష్ణంరాజు ఇతని అన్నకాడు, తమ్ముగాని పినతండ్రి కాని అంతకన్నా కాదు; వీళ్ళ మధ్యసలు చుట్టరికమేలేదు. వీళ్ళిద్దరికీ మధ్య స్నేహమైనా లేదు, పైగా వీరిద్దరూ బద్ధ విరోధులు. అదీగాక రామరాజుకి పెళ్ళవాల్సిన అమ్మాయుంది. ఇంకా వింతేవిటంటే నెలరోజుల క్రితం తనమ్మాయిని ఇదే అనకాపల్లి సంబంధానికి చెప్పెళ్లాడు. ఇప్పుడదే అబ్బాయి తమ శత్రువులమ్మాయిని చేసుకుంటూంటే ఇతనికి సంతోషం ఎందుకో అర్థంకాని భార్య ముక్కున వేలేసుకుని ఒంటింట్లోకెళ్లింది. అప్పుడే వచ్చిన గుమాస్తా “అయ్యా! ఈ వార్త విన్నారా! మనం వెళ్ళిన అనకాపల్లి సంబంధాన్నే కృష్ణంరాజుగారు తమ అమ్మాయికి ఖాయం చేసుకొచ్చాడు. ఇతర లాంఛనాలన్నీ గాక ఇరవై అయిదు ఎకరాల కొబ్బరితోట, మూడు లక్షల రొక్కం. ఉన్నదంతా పెళ్ళికే పెడితే ఇక తనకేం మిగులుందట. పెళ్లవడమేమిటి. కృష్ణంరాజు పాలేరయినా అవాలి లేదా ఐ.పి. పెట్టి దేశాలట్టుకుపోవాలి” అని పద్దుపుస్తె కాల్లో తల దూర్చేశాడు.

రామరాజు, కృష్ణంరాజు ఇదివరకు కలిసే వ్యాపారం చేసేవారు. ఏదో పేచీ వచ్చి ఇద్దరూ విడిపోయారు. వారితో పాటు ఊరు రెండుగా చీలిపోయింది. దాంతో కక్షలు కుట్రలు కూడా పెరిగాయి. రామరాజు కూతురు కృష్ణంరాజు కూతురు ఒకే వయసువారు. వాడికూతురు పెళ్ళికన్నా ముందు మనమ్మాయి పెళ్లే ముందర చెయ్యాలని రాజులిద్దరూ కూడ తెగ తాపత్రయ పడనారంభించారు. ఇతను లక్షంటే అతను రెండు లక్షలు. అతను పదెకరాలంటే ఇతను పదిహేనెకరాలు; అలా ఒకరు వెళ్ళిన చోటికే రెండోవారూ-వెళ్లడం వంతుల మీద మళ్ళీమళ్ళీ వెళ్లడం. ఆ మగపెళ్ళివారికి మతిపోయి ‘మీకూ మీ సంబంధానికీ ఓ దండం’ అనడం మామూలై పోయింది. చాలా రోజులు ఏ రాజుగారికీ అల్లుడు కుదరలేదు. ఓ శుభ ముహూర్తాన రామరాజుగారి జోడెడ్ల బండి అనకాపల్లిలో వాలింది. పదమూడెకరాల కొబ్బరి తోట, రెండులక్షల రొక్కం ఇస్తానన్నాడు. రెండు రోజులాగి కృష్ణంరాజు వెళ్ళాడు. ఇరవైఅయిదు ఎకరాల కొబ్బరితోట, మూడు లక్షల రొక్కం తాంబూలాలిప్పుడే అన్నాడు. వాళ్లు మొగ్గారు. పెళ్ళి ఖాయం అన్నారు. అంతకంటే ఎక్కువిస్తానని రామరాజు రాలేదు ఇదువరకటిలా.

○ ○ ○

“డాక్టరై ఉండి ఇలా ఎందుకు ప్రవర్తించాడో నాకర్థం కావడం లేదు. ఈ మందులన్నీ రెగ్యులర్‌గా వాడితే ఓ యాడాదిపాటు లైఫ్‌కి గ్యారంటీ ఇవ్వగలను-అదీ జాగ్రత్తగా ఉంటే”

“డాక్టరు గారూ! ఎంత డబ్బైనా పరవాలేదు మా నారాయణ బ్రతకాలి”

“లాభం లేదండీ! అసలే హార్ట్ పేషంటు దానికి తోడు మీ నారాయణకి లేని కంప్లైంట్ లేదు-లేని అలవాటూ లేదు”

“ఫారిన్ తీసుకెళ్తే నయమవుతుందాండీ?”

“మీ తృప్తి కోసం కావాలంటే తీసుకెళ్ళండి. కానీ ఈ నారాయణ ఓ ఏడాదికన్నా బ్రతకడమన్నది ఆల్మోస్ట్ ఇంపాసిబుల్”

○ ○ ○

కృష్ణంరాజు గారమ్మాయిని పెళ్ళాడింది ఆ పేషంటు నారాయణే. రామరాజు ఆ నారాయణ రాజు అనారోగ్యం గురించి, అలవాట్ల గురించి పూర్తిగా తెలుసు. కృష్ణంరాజును పడగొట్టాలనే తను ముందు వెళ్ళినట్టే వెళ్ళి పక్కకు తప్పుకున్నాడు.

అందుకే ఆ పెళ్ళి వార్త విని విపరీతంగా సంతోషించాడు. *

వాసు

ఇన్నేళ్ళ తర్వాత, అదీ పదిహేనేళ్ళ తర్వాత మా ఊరు వెళ్ళవల్సి వస్తుందని నేననుకోలేదు. పుట్టి పెరిగిన ఊరు వెళ్ళి అక్కడో నాల్గురోజులు వుండడం అదో అనుభవం ... మనకన్నా పెద్దవాళ్ళు మనల్ని తేరిపారచూసి 'ఎలా వున్నావ్', 'పిల్లలెంతమంది', 'తల నెరసిపోయిందే' అంటూ పలకరించి భయపెడితే, కళ్ళ ముందు పుట్టిపెరిగిన గడుగ్గాయిలు అంరదాలుగా ఎదిగి మనల్ని ఖాతరు చేయకుండా తిరుగుతూవుంటే కొద్దిగా ఈర్ష్య, కించిత్ బాధ, వీసమెత్తు ఆనందం కల్గుతాయి.

నన్ను చూసి "మీరెవరు" అంటూ ఒకరికి పదిమంది వందసార్లు అడిగారు! నేనెవర్నని చెప్పను! పాతిక సంవత్సరాలు ఆ ఊరు నాది...ఆ ఊళ్ళో గాలీ నీరూ నావి! అలాంటిది బ్రతుకుతెరువు ఆ ఊరు నుంచి నన్ను తరిమికొట్టింది.... జీవితం బరువయిన మూటయితే, దాన్ని భుజాన వేసుకుని ఊరు వదలిపెట్టిన వాళ్ళల్లో నేను ఒకణ్ణి!!

మా నాన్నగారు చేసిన ఉద్యోగపుచిహ్నాలు, నేను తిరిగిన రోడ్లు, చదువు మొదలు పెట్టిన ఎలిమెంటరీ స్కూలు, ఆపైన హైస్కూలు, పొడవైన బజారు శివాలయం, దానికి ఎదురుగా చెరువు, చెరువు గట్టున సిమ్మెంట్ బెంచీలు, అటు పార్కు.. ఊరు చివర్న క్లబ్, మేం అద్దెకున్న యిళ్ళు, వాటి యింటి యజమానులు,... స్నేహితులతో కలిసి తిరిగిన జ్ఞాపకాలు! నేను పరిచయస్తులకోసం, స్నేహితుల కోసం వెదికాను ... చిన్నప్పటి సంతోషాల్ని, సరదాల్ని, బాధల్ని ఒకసారి





మా ఊరు పోవద్దు...!

శ్రీసుభా

అందరితో పంచుకోవాలన్పించింది. నాకు తెలుసు వెర్రితనం అని! కానీ-నిక్షేపాలు దాచివుంచిన పెట్టె చాలా సంవత్సరాల తర్వాత తెరిచిచూస్తే కల్గే ఆనందమే నాకు మా ఊరునిచూస్తే పుట్టుకొచ్చింది..

"నువ్వు సుబ్బారావువి కదూ! పెద్దవాడి

వయ్యావ్" అంటూ పలకరించాడు, ముఖ్యప్రాణరావుగారు. ముఖ్యప్రాణరావు గారింటో మేం చాలా సంవత్సరాలు అద్దెకున్నాం...బ్యాంక్ ఎంప్లాయీ!! ఆయనకు ఆ రోజుల్లో మా ఊళ్ళో రెండిళ్ళూ, ఊరి చివర్న పొలం ఉండేవి...దాంతో ఆయనకు తనకు కళ్ళు నామమాత్రంగా వున్నాయనీ, వాటితో మనుష్యుల్ని పెద్దగా పట్టించుకోనవసరం లేదనే దురూహలో పడుతూవుండేవాడు. ఒకటో తారీఖు సాయంకాలానికి ఆయనకు ఆనవాయితీగా నూటరెండు డిగ్రీల జ్వరం వచ్చేది ... నెత్తిన 'వుడుకులోన్' పట్టీ వేసుకుని మూలుగు ప్రారంభించేవాడు. ఆ జ్వరం - ఆయన ఇళ్ళల్లో అద్దెకున్న శాల్తీలు వెంటనే కిరాయి యిస్తేనే తగ్గేది. లేకపోతే సంధి ప్రేలాపనలోకి పరుగులంకించుకునేది.

అలాంటిది ఆవేళ నేను వెళ్ళేసరికి ముఖ్యప్రాణరావు వాలుకుర్చీలో కూలిపోయే పిరమిడ్‌లా కూర్చుని కన్పించాడు... ముందు స్టూల్‌మీద మందుసీసాలు, మాత్రలూ వున్నాయి ... నన్ను చూసి కళ్ళు చిట్లించి, జ్ఞాపకాల్ని వృద్ధాప్యపు అనుభవాలనుంచి వెలికిరాబట్టే ప్రయత్నంలో కొంత యాతనపడ్డాడు...నేను - ఆయన భార్యాపిల్లలగురించి అడిగాను. ఇరవై ఏళ్ళల్లో జరిగిన కథని ఆయన నీరసంగా టూకీగా చెప్పాడు. ఆయన ఇల్లూ, ఇంటి పరిస్థితీ, మన దేశ చరిత్రకు మారు రూపంలో వుందని ఒక్కమాటలో చెప్పి ముగింపు వాక్యంగా 'ఎవరికి దక్కింది వాళ్ళు పట్టుకుపోయి' ముఖ్యప్రాణరావుని అస్థిపంజరంగా చేసి వెళ్ళారంటే చాలు!

ఆయన సౌజన్యంద్వారా ఎక్కడ వుంటున్నదీ ఏ ఉద్యోగం చేస్తున్నదీ అడిగి నా సహాయంతో కుర్చీలోంచి లేచి, లోపలికి నడిచి చీకటిగదిలో బావురుపిల్లిలా వున్న పాత ట్రంకుపెట్టె తెరిచి. ఆ తర్వాత మూకీచిత్రంలో ముసలి పాత్రధారిలా మాటలుమాని బెంబేలు అయిపోయాడు. ఇంతలో వీధిలోంచి ముఖ్యప్రాణరావు చిన్న కొడుకూ, నా సహాధ్యాయి అయిన రాఘవ లోపలికి వచ్చాడు... 'ఇందులో వుండాలి కాగితం' అంటూ ముఖ్యప్రాణరావు అనుమానంగా కొడుకువైపు చూశాడు.

"ఏం కాగితం—నీతో ఏదో గొడవ..."

"అది కాదురా సుబ్బారావు నాన్నగారు" ముఖ్యప్రాణరావు ఇంకా ఏదో చెప్పబోతుంటే "రా, సుబ్బారావు! మా నాన్నకేం పనిలేదు...ఏదో పాత పురాణం తవ్వడం తప్పించి" అంటూ నా భుజం మీద చెయ్యివేసి నన్ను వీధిలోకి లాక్కెళ్ళాడు...

♦ ♦ ♦

చిన్ననాటి స్నేహితుడు జానకిరామయ్య కలిశాడు. వాడు 'లా' చదివి మా ఊళ్ళోనే ప్రాక్టీసు చేస్తున్నాడు. నేను వెళ్ళేటప్పటికి అప్పుడే కోర్టునుంచి వచ్చాడేమో కోటు విప్పిపారేసి రివాల్వింగ్ కుర్చీలో కూర్చున్నాడు. అప్పటికే ఇద్దరు ముగ్గురు క్లయింట్స్ కాచుకుని వున్నారు. నన్నుచూసి వాళ్ళని తరిమేసి 'డబ్బున్న క్లయింట్‌ని చూసి ప్లీడరుచేసే మందహాసం ఒకటి నామీద విసిరాడు. ఇద్దరం సంవత్సరాలు వెనక్కి వెళ్ళి జీవిత పునర్వ్యాలోకనం చేసుకున్నాం.

ఎక్కడో దూరంగా వున్న స్నేహితుల గురించీ, మాతో కలిసి చదివిన ఆడపిల్లల గురించీ మాటలు దొర్లాయి.. ఏ విమల ఎవర్ని చేసుకుందో, ఆ చేసుకునే ముందు ఎందుకు ఎలాంటి రభసచేసిందో సుశీల యం.డీ చేసి వైజాగ్‌లో భర్తతో కలిసి క్లినిక్ పెట్టి ఎలా సంపాదిస్తుందో అలా....అలా.. నేనువచ్చినపనిచెప్పాను అదీ రాఘవ గురించి! ఇక్కడ రాఘవ గురించీ, అతని గుణగణాల గురించీ కొంత చెప్పవల్సిన అవసరం ఉందేమో! రాఘవకి డబ్బు కాపీనం ఎక్కువ. తల్లిదండ్రుల్ని అతను చిన్నతనం నుంచీ ఊటబావులుగానే ఊహించుకుంటూ పెరిగాడు...తనో బొక్కెన..అంతే!! తండ్రి ఖర్చుకు డబ్బులు ఇవ్వకపోతే రాఘవ అలిగి ఊళ్ళుపట్టుకు పారిపోయాడు... అతని వెనకే ముఖ్య ప్రాణ రావు పరిగెత్తేవాడు. ఇదో తంతుగా ఆనవాయితీగా జరిగేది.. ప్రస్తుతం రాఘవ ఓ ఘనకార్యం చేశాడు. ఆ ఘనకార్యానికి కొంత లంకె వుంది.... పదేళ్ళనాడు మా నాన్నగారు ముఖ్య ప్రాణరావు గారి దగ్గర పెద్దక్క పెళ్ళికి నాల్గువేలు ప్రోనోటు వ్రాసి తెచ్చారు. అది అసలు తీరక, ఒకవేళ అసలు తీరినా వడ్డీలతో ముడి

పడి అసలుకు అందకుండా ఎదగడం, మధ్యమధ్య నేను ఆఫీసులో నానారకాల అప్పులూ చేసి దాంట్లో కొంత భాగం అప్పుకు విలియా వేయడం జరిగింది అయితే నేను దూరంగావుండడంమూలంగా నా తీర్చివేతలు నోటుమీద జమ పడ లేదు. నేను స్నేహితులద్వారా,యం ఓల ద్వారా డబ్బు పంపి సగంబాకీ తీర్చిన మాట నిజం.. నా అప్పుల చరిత్ర యిలా సాగుతున్న సమయంలోనే ముఖ్యప్రాణ రావుగారు కొడుకులకు ఆస్తి పంపకాలు చేయడం అనే ఘట్టం ఒకటి ప్రాప్తించింది. ఆ ఆస్తిపంపకాల కురుక్షేత్ర రణరంగం ముందు సంధిసీనులో - ముఖ్యప్రాణరావు గారి పాత్ర దృతరాష్ట్రుడి గారికి నకలుగానే మిగిలింది. ఆయనగారు పేచీకోరు రాఘవతో నెగ్గలేక మా నాన్న ఆయనకు వ్రాసి యిచ్చిన నోటు రాఘవ పేర బదలాయించారు. రాఘవతో నేను తీర్చిన బాకీగురించి చెప్పారట కూడా!! కానీ రాఘవ ఓ శుభసమయంలో ఆ నోటును తాజేయడం జరిగింది. అంతటితో ఊరుకోకుండా రాఘవ తనలాయర్ ద్వారా నాకు నోటీసు యిప్పించాడు. ఆ నోటే ముక్కుకి తాడేసి నన్ను మా ఊరు రప్పించింది. ఈ విషరాలన్నీ విని జానకిరామయ్య ఆ కేసులో మతలబు లేవీలేవనీ, నా బుద్ధిమాంధ్యం మీదా, నా అజాగ్రత్త మీదా విరుచుకు పడి కోర్టులో నాకు పచ్చి మంచినీళ్లు పుట్టవని ఖండించి చెప్పాడు.

నేను దిక్కులు చూశాను. ఆఖరిగా జానకి రామయ్య వేడివేడి కాఫీ తాగుతూ రాఘవ ఇచ్చిన నోటీసు మరోసారి చదివి

"సుబ్బారావు ఈ లాయర్ ఎవరోతెలుసా మన సరోజరా....మనక్లాస్‌మేట్...మీ వీధిలో మీ పక్కింట్లో వుండేది..." అంటూ ఏదేదో చెప్పసాగాడు.

నేను ఆశ్చర్యంగా వాడివైపు చూశాను.. జానకిరామయ్య మళ్ళీ 'ఏమీ అనుకోకు.. సరోజంటే ఆ రోజుల్లో నీకు ఇష్టం వుండేది కదూ...మరి అలాంటిది ఆమెని ఎందుకు పెళ్ళి చేసుకోలేదు" అంటూ కథని మలుపుతిప్ప బోయాడు!

"ఇదేం గొడవ...మీ లాయర్లు ఎవరికో ఒకరికి తంపిలు పెట్టి, ముళ్ళువేస్తేనేగాని నిద్రపోరులా వుంది..."

కాసేపు జానకిరామయ్య నా మాటల్ని ఖండిస్తే, నేను వాడి అనుమానాల్ని నివృత్తి చేయబోయాను. వాడు నన్ను నమ్మలేదు. మర్నాడు మళ్ళీ కలుస్తానని బయటకు వచ్చాను... అప్పటికే బాగా చీకటి పడింది...వైశాఖ మాసపు గాలి ఎంతో ఆప్యాయంగా తెలిసిన స్నేహితుడిలా ఒళ్లంతా నిమురుతోన్నట్టుగా వుంది. నాకు తెలియకుండానే రెండు మూడు సందులు తిరిగాను. అవును...అవును.. మనసు ఉద్రేకపడింది-జ్ఞాపకాలాతో! ఆ వీధిలో దీపాలు తక్కువ...కళ్ళు వెదుకుతున్నాయి అప్రయత్నంగా ... ఇల్లు దొరికింది...

"అమ్మో! ఎంత కాలానికి రాక ... మీరేనా?" అన్నమాటలు విన్పించాయి.

ఆ మాటలు ఎవరివో నాకుతెలుసు. మాటలకు ముందూ వెనకా మల్లెచెండులుగుచ్చి సూటిగా ఒదలటంలో నేర్పరివి...ఒక్క చిన్నమాటతో ఒళ్ళంతా తూట్లుచేసి, ఆ వెంటనే చిన్నచిరునవ్వుతో ఆ గాయాల్ని మాయం చేయగల దిట్టవి ఆ ముత్యాల మాటలు...

"ఎవరు? రజనీ నువ్వేనా?"

"ఇటూ, ఈ గదిలోకి" రజని నవ్వుతోంది...వెన్నెల్ని సవాల్‌చేసే నవ్వు.. చందమామని ఎగతాళిచేసే మెరుపు.

"రమ్మంటావా లేక బేరం..."

"బావుంది...ఏమిటీ వాదన వీధిలో నిలబడి..."

గుమ్మందాటుతూ అన్నాను. "కాళ్ళు కడుక్కొని అవి ఆరేలోపునే మనసు మార్చుకోగలదానివి..."

"రాక రాకవచ్చారు. అదీ ఏళ్ళతర్వాత. మరీ అంతకఠినాత్ములను కానులెండి.."

లోపలికి వెళ్ళాను. ఇల్లు కొంతమారింది. పాత చేవడికర్ర పందిరిమంచం చోటులో డబుల్‌కాట్ వుంది. ఓ ట్యూబ్‌లైట్, ట్రాన్సిస్టర్, ప్రొద్దున్న వుంచిన నలిగిన పూలు-ఫ్లవర్‌వాజ్‌తో, గోడలకు హిందీ తెలుగు సినీతారల బ్లో అప్ చిత్రాలు... ఆ మార్పు చూడగానే నాకు నవ్వు ఆగలేదు. జ్ఞాపకాలు శరీరంలో చోటు చాలక ఆవేశంగానూ, ఆనందంగానూ మార్పు చెందింది వాస్తవంలో వేగంగా రకరకాల అనుభవాల కదలికలతో మిళితం అయ్యే సందర్భం అది...దానికి తుదీ మొదలూ అంటూ వుండవు. సంఘటనలు చక్రాల్లా తిరుగుతాయి. శరీరంలో చక్కని కుదుపు తెస్తాయి.

"మీరు చాలా మారారు..."

"నువ్వేమో గాని, నీగది మాత్రం జవ్వనిలా మిసమిసలాడుతోంది..."

"ఎంత చెట్టుకి అంతగాలి..."
"మాటలుకూడా ముదరపాకాన పడ్డాయి..."
రజని నవ్వేసింది. నాపక్కనే కూర్చుంది... నాకిష్టమైన పూతరేకులు పెట్టింది. ఉల్లిపాయపకోడీలు తెప్పించింది. సువాసనలు వెదజల్లే గంధపత్తుయి వెలిగించింది... పాపుగంటలో పక్కపాపిడి తీసి తలదువ్వి, తెల్లటి చీరకట్టి ఆకాశం మీద నుంచి దిగివచ్చిన అప్సరసాంగనలా మారింది. ఆతర్వాత బుర్రలో నను ఊరుకు ఎందుకొచ్చిందీ డిగింది...విన రాలు తెలుసుకుంది... నేనుమొదట చెప్పలేను "శివజాగరణ చేయిద్దామనా, కబుర్లలో పడేస్తున్నావ్" అన్నాను.
ఆ తర్వాత కబుర్లలో రజని తనని రాఘవ రెండేళ్లు వుంచుకున్నట్టూ, తరాంత నుంచీ మామూలుగా బతుకు వెళ్ళదీస్తున్నట్టూ చెప్పింది.
"ఇప్పటికీ అడపా తడపా వస్తుంటారు కానీ నేనే గుమ్మం ఎక్కనివ్వడం లేదు"
"అదేం..."
"మనిషి బుద్ధి మంచిది కాదు..."
"అంటే..."
రజని మాట్లాడలేదు. ఆ తర్వాత "నా మాటలు నమ్ముతారా" అంటూ చిన్నగా అని.. రాఘవ ఓ రోజు తనమెడలో బంగారపు గొలుసు తెంపుకుపోవడం, అల్లరిచేయడం చెప్పింది.. ఆ కబుర్ల మధ్యే రాఘవ నాకుచేసిన ఉపకారం గురించి నేను చెప్పాను..
"ఆయనగారు ఎంతకైనా తగును.."
కబుర్లకు అంతటితో ఫుల్‌స్టాప్ పెట్టడం జరిగింది....! తెలతెలవారుతు దీపాలిగిన మల్లెచెండులా పక్కనపడుకున్న రజన్ని పదిసార్లు లేపితే లేచి వేడివేడి కాఫీ యిచ్చింది.
కాఫీతాగి "వెళ్ళొస్తాను ..."అన్నాను.
రజని ఏదో ఆలోచిస్తోంది..
"నిన్నే, ఏమిటా పరాకు..."
"తెల్లవారగట్ల రాఘవగారు మనిషి చేత కబురుచేశాడు. వట్లో బాగోలేదని చెప్పాను. ఈ రాత్రికిగానీ దిగుతాడేమో' అంటూ "మీరు మళ్లీ కన్పిస్తారు కదూ" అంది.
"ఎందుకో..."
"ఈ వేళ మీకోసం వచ్చారు!. రేపు నా కోసం రమ్మంటున్నానుకోండి..."
"నిజం."
"సత్యం.."
"మంచి అయితే"
"మరుసహాశము తెలుసా..." నవ్వు నా వెనకే వస్తోంది, రజని బదులుగా!

○ ○ ○

రాఘవ యిచ్చిన రిజిస్టర్ నోటీసు విషయంలో జానకిరామయ్య నాకు చెప్పిన ఉచిత సలహా ఒక్కటే! అది రాఘవతో నేను ఏదో విధంగా రాజీపడాలి.. దానికి కారణం నాజుట్టు అతని చేతిలో చిక్కుకొని పోవడం...జానకిరామయ్య సరోజ యింటికి ఫోన్‌చేశాడు, సరోజ అప్పుడు యింట్లోలేదు. సరోజ భర్త రాజారాం మా ఇద్దరికీ ఆ సాయంత్రం ఏడు పావు అపాయింట్‌మెంట్ యిచ్చాడు.
సాయంకాలం నేనూ జానకిరామయ్యా రాజారాం ఇంటికి వెళ్ళాం. మేం వెళ్ళేసరికి రాజారాం ఇలస్ట్రేటెడ్ వీక్లీ చూస్తున్నాడు. మమ్మల్ని చూసి విష్ చేశాడు. పరిచయాలు పూర్తిఅయ్యాయి. కాసేపు సంభాషణ అటూ యిటూ తిరిగి సమస్యవైపు మళ్లింది అప్పుడు రాజారాం "సరోజా" అంటూ లప్తీగా పిలిచాడు. సరోజ— హేండ్‌లూమ్ తెల్లటి చీర జరీ బోర్డరున్నది కట్టుకుని, నగిషీలున్న నీల జాకెట్ తొడుక్కొని ఎడంచేత్తో డోర్ కర్టెన్ తప్పించి ఎంతో హుందాగా నడిచి హాల్లోకి వచ్చింది....
సరోజని చూసి నేను ఆశ్చర్యపోయాను. మనిషి ఎదిగింపనిపించింది. ఆ ఎదగడం అనే పదం ఆమె అవయవ సౌష్టవానికే కాదు-మాటకీ, చూపుకీ, కంటికదలికకూ కూడా వర్తిస్తుంది! మళ్లీ పరిచయాలు జరిగాయి.
'మీరు నాకు తెలుసు' అనేభావం నా చూపులో ఎక్కడ వ్యక్తీకరణ అవుతుందోనని నేను ఒక విధమైన గిల్టీకాన్షస్‌తో సతమతమవ్వాల్సి వచ్చింది.
సరోజ-జానకిరామయ్య చెప్పే కేసు సారాంశం వింటూనే ఒకటికిరెండుసార్లు నా వైపు చూడాలనే ప్రయత్నాన్ని, నా మాటలను క్రాస్ చెయ్యాలనేవుత్సాహాన్ని ఎందుకో, కావాలని ఆపుకుంటోందని నాకు అన్పించింది. అది నా భ్రమే కావచ్చు!! సరోజ రాఘవగురించి కబురు చేశానని అతగాడు యిహనో, యిప్పుడో రావచ్చునని చెప్పింది. గంట గడిచింది., నలుగురం కలిసి కాఫీలుతాగాం.రాజారాం లీగల్ ప్రొఫెషన్‌లో తాము ఎదురుకుంటూన్న యిబ్బందుల్నీ, క్లయింట్స్ పెట్టే గొడవల్నీ చెప్పుకొచ్చాడు.. ఏ సెషన్ జడ్జి ఏ విధంగా ఏ తీర్పులో పప్పులో కాలేసిందీ వివరణ చేయసాగాడు. చీకటి

పడింది. రాఘవ రాలేదు.రాజీపరిష్కారం మర్నాటికి వాయిదాపడింది..ఆమర్నాడు కలుద్దామని అనుకున్నాం- విడిపోయే ముందు గుడ్‌నైట్‌లు చెప్పుకున్నాం— ఒకరికొకరం! నేను సరోజకు బదులు గోడకు గుడ్‌నైట్ చెబితే సరోజ వీధి తలుపుకు చెప్పింది—గుడ్‌నైట్....

నేను బసచేసే లాడ్జికి వెళ్ళకుండా బజారులో తిరిగాను. రజని ఆహ్వానం గుర్తొచ్చింది. అంతే! నా కాళ్ళు నన్ను రజని యింటివైపు మళ్ళించుకుపోయాయి. నేను వెళ్లేసరికి రజని వంటింట్లో వుంది.

"ఇంట్లో వున్నట్టేనా...."

"ఆ-వంటచేస్తున్నా...."

"ఏమన్నా స్పెషలా...."

"మీరు ఎలాగూ వస్తారని తెలుసుకాబట్టి చేపల పులుసు చేస్తున్నాను...."వెక్కిరింతగా అంది.

"నాకు అవంటే యిష్టం...."

"ఈ అలవాటు కొత్తది.. నేనుఎరగన్ది."

"ఎవరో మహానుభావులు పుణ్యం.కట్టుకున్నారు."

"నాలాంటి వాళ్ళేనా...."

రజని ఆ తర్వాత నీళ్ళ గదిలోకి వెళ్ళి స్నానం చేసి తెల్లటి వాయిల్ చీర కట్టుకుని తెల్ల జాకెట్ వేసుకుని, తల్లోమల్లెలు తురుముకుని జాకెట్ చేతులమీదాగుండెల మీదా కాస్తంత మనోరంజితం పులుపుకుని నా చొక్కాకి కొంత పట్టించింది.

"రాత్రికి మేళంగానీ వుందా..." అన్నా నవ్వుతూ.

వళ్లు సరిగ్గాతుడుచుకోని మూలంగా జాకెట్ చేతుల దగ్గర అతుక్కుపోయినట్లుగా వుంది... సబ్బు తడిలో జుట్టు సిమ్మెంట్ చేసినట్టు నుదిటిమీద నల్లగీతల్లా పరుచుకుంది...పమిట లెఖ్ఖగా వేసుకోకుండా ముద్దలాపరుచుకునిగుండెల మీదుగా ప్రయాణంచేసి భుజాలమీదుగా అలిగి వెడుతోన్నట్టుగా వుంది. మొత్తం చీరకుచ్చెళ్లు ఒకతొడమీదకు వచ్చేటట్లు దోపుకున్న మూలంగా చీర తెరచాటున పొట్టసగం కన్పిస్తోంది. యవ్వనం రజని శరీరాన్ని దాటి వెళ్ళబోయేముందు తుది మెరుగులు దిద్దినట్టు గుమ్మంముందు రంగవల్లులు అల్లినట్టుగా అన్పించింది...

"ఈ రాత్రికి...." అంది కర్రకుర్చీలో కూర్చుని! అలా కూర్చోడంతోయిబ్బంది పడి కాళ్ళు రెండుకుర్చీలమీదకిలాక్కుని మొకాళ్ళమీద గడ్డం ఆనించుకుంది.

"పగలులేదా...."

రజని నవ్వింది. "బహుశా మా దొరగారు రావచ్చు..అదిసరే....మీ దగ్గర పోకెట్ నైఫ్‌లాంటిది ఉందా...లేకపోతే చాపాటి కర్ర మా ఇంట్లో ఉంది.... కర్రసాము తెలుసా..."


"కర్రలూ కత్తులూ అంటున్నావ్ అసలు కథ ఏమిటి....ఈ రాత్రికే నిన్ను ఎత్తుకుపోతానని ఎవడైనాఆకాశరామన్నఉత్తరం గానీ రాశాడా..."

"ఇది..."అంటో రజని చీర అంచున బొడ్డులో దాచిన ఓ కాగితం తీసి నా చేతిలో పెట్టింది.

"సినిమా తారల్లా నీకింకా ప్రేమలేఖలు వస్తున్నాయా...."

"వేళాకోళాలు ఆపండి బాబూ....నవ్వలేక కడుపులో పోట్లువస్తున్నాయ్..." అంది నవ్వుని ఆపుకుంటూ...

"నువ్వు అలాకూర్చుని నవ్వుతూంటే



మధుకలశం తృళ్లినట్టుగా వుంటుంది." అంటూకాగితం విప్పాను. ఆశ్చర్యం!! కాదు రజనిమీద- అనుమానం.... అనుమానం ఒకటే కాదు అందుకుతోడు భయం! బొమ్మలా కూర్చున్న రజనిని చూస్తే నాకు.నోటిమాటరాలేదు-అప్పుడు, నేను మా ఊరు వెళ్ళినపని చాలా తేలిగ్గా ఏ గొడవలతో ముడిపడకుండా అతి సునాయాసంగా పరిష్కారం అవుతుందనుకున్నాను. కానీ ఆ పనికి అడ్డంకులు ఎదురయ్యాయి. గగుర్పాటుతోదయ్యింది. ఉత్కంఠ కూడా పెరిగింది! కథకి ఒళ్ళు గగుర్పాటు చెందే ఉత్కంఠ జమచేసింది రజని!! అందుకే తత్ తాలూకూ, అనుభూతితో ఒకసారి, కాదు- ఆఖరిసారి, రాజారాం ఇంటికి వెళ్ళాలని పించింది. ఆ తర్వాత మా ఊరు నుంచి చిత్తగించడం నేను చేయవల్సిన ఆఖరిపని...నేను వెళ్ళే సరికి రాజారాం ఇంట్లో లేడు... ఆ విషయం సరోజ డ్రాయింగ్ రూమ్ లోకి వస్తూ చెప్పింది... అందుకే "వెళతాను" అనేశాను.

"ఇంతకీ కేసు విషయం ఏం తేల్చారు" అంది సరోజ.

సరోజ అలా అడగడం నాకు ఆశ్చర్యం! ఆ ఆశ్చర్యాన్ని దాచిపెట్టి అన్నాను...

"అది తేల్చివల్సింది మీక్లయింట్ రాఘవ ఎందుకంటే అతగాడు నన్ను ముంచాలని చూస్తున్నాడు కదా ... ఈ విషయం మీకూ అర్థమయ్యిందనుకుంటాను..."

"నాకర్థమవడం సంగతి వదిలేయండి... మీ యిద్దరిలో ఎవరు నిజం చెబుతున్నారన్న దానిబట్టి రాజీ ఆధారపడి వుంటుంది... కాకపోతే కేసు మీ మీ సాక్ష్యాధారాల బట్టి నడుస్తుంది..."


"ఇంతకీ రాఘవ మీతో ఏం చెప్పలేదా"


"చెప్పాడు..."

"ఏమనీ..."

"ఆయనగారు న్యాయంగా మీరు డబ్బు యివ్వాలి అంటున్నాడు. మీరు వాపసు చేశానంటున్న డబ్బు ఏ కారణాన్న ముఖ్యప్రాణరావు గారికి పంపిందీ తనకు తెలియ

దంటున్నాడు ఆ తండ్రి కూడా కొడుక్కి యీ విషయాలేం చెప్పలేదుట..."
నాకు నవ్వొచ్చింది... "అంటే అతని అంతిమ నిర్ణయం కోర్టుకి నన్ను లాగా లనే... అంతేగా..."
"నాకు ఎడ్వాన్స్ కూడా యిచ్చాడు"
"సరే మీ యిష్టం.... రాఘవతో కూడా చెప్పండి, వాడిష్టం అని..."
సరోజ కాసేపు ఆగి "మీరెందుకింత ఎడమెండ్‌గా వుంటున్నారు?" అంటూ సూటిగా ప్రశ్నించింది.
"న్యాయం నావైపు వుంది కాబట్టి..."
సరోజ చాలా తేలిగ్గా నవ్వేసిం -సవాల్‌గా... "మరి...నోటు. అదే మీరు వ్రాసిచ్చిన నోటు మా దగ్గర వుందని మీకు తెలియాలే..."
"మీ దగ్గర అంటే మీ క్లయింట్ దగ్గరా. లేక మీ దగ్గరా..."
"నా దగ్గరే వుంది..."
నేను సరోజవైపు చూశాను. ఒకనాడు సరోజ నా క్లాస్‌మేట్ ... పక్కింటి అమ్మాయి... మేం ఇద్దరం కలిసి చదివాం. ఎదిగాం... ఆ ఎదగడంతో ఆమె నాకన్నా ఎక్కువగా ఎదిగిందనే సంగతి నేను చాలా ఆలస్యంగా తెలుసుకున్నాను. కొందరిది మూగ ప్రేమ అయితే మరి కొందరిని గుడ్డిప్రేమ అవుతుంది సరోజ నన్ను ప్రేమిస్తోందన్న సంగతి తెల్సుకోలేని నేను గుడ్డివాణ్ణే! తెలిసేటప్పటికే చాలా ఆలస్యం అయ్యింది... సరోజని నేనేనాడూ ప్రేమించనూలేదు...ద్వేషించనూలేదు. ఆమె నా భార్యగా మారి మా ఇంటికి వస్తే మంచి భర్తగా నేన్నామెను సుఖపెట్టి వుండేవాణ్ణి... కానీ అలా జరగలేదు. కొందరి ప్రేమలు చరిత్రలు సృష్టిస్తే మరి కొందరి ప్రేమలు కౌగితం ఓవరన నలుపు చుక్కల్ని కూడా గుర్తుగా మిగుల్చుకోలేమేమో!!
సరోజ పెళ్ళి జరిగి ఆమె అత్తవారింటికి వెళ్ళిన నెల తర్వాత వాళ్ళింట్లో జరిగిన గొడవ తెలిసి నేను ఆశ్చర్యపోయాను... నా గురించి మా పక్కింటి అమ్మాయి ప్రాణాలు తీసుకునేటంత దూరం వెళ్ళిందని తెలిసి ఆశ్చర్యపోయాను బాధపడ్డాను, ఆ తరువాతే నాలో ఓ వింత 'ఎగో' కూడా పుట్టింది... అయితే ఆగర్వాన్ని మర్చి ఆలోచిస్తే సరోజ మీద వెర్రి అభిమానం, ఆమె మూగ ప్రేమ మీద ఆక రకమైన వాత్సల్యం నాలో మొగ్గలు తొడిగాయి. అప్పుడప్పుడు సరోజ నా జ్ఞాపకాల్లోకి రావడమే ఆ వాత్సల్యానికి తార్కాణం అనుకుంటాను. నా వస్తువనేది ఒకటి-ఎక్కడో వంచలమైళ్ళ దూరంలో వుందనిపించేది. అలాంటి మళ్ళీ తిరిగి ఆలోచనల అడుగునపడ్డ ఆనాటి అభిమానం లేత కిర





ణంగా మారి నాలో అలజడి రేపసాగింది మొదలయ్యింది ... అలానే సరోజవైపు చూశాను అంతదగ్గరగా యిదివరకెన్నడూ సరోజని నేను చూడలా! సరోజ అంత గత్తే కాదు, అప్సరస! ఆ భావం మూలంగానే సరోజ మాటలు, ఆ మాటల్లోని అబద్ధాలను, ఆ అబద్ధాల ప్రకటనే కొంచి చూస్తున్న కఠినత్వాన్ని నేను లెఖ్ఖ చేయలేదు...
"మీ క్లయింట్ మీద మీకు చాలా ఇంటరెస్ట్ వుంది లావుంది... అఫ్‌కోర్స్... క్లయింట్ల యోగక్షేమాలు లాయర్ వృత్తికి పట్టకొమ్మల్లాంటివి" సరోజేం మాట్లాడలేదు.
"మీకు నా మీద చాలా కోపం వుంటే వుండాలి, ఏ విధంగా చూసినా..."
"నాకెందుకు కోపం, భలేవారేనే... నేను రాఘుగురించి మాట్లాడుతూ వుంటే మీరేమిటి...." సరోజ కంఠం రకరకాల ధ్వనులు చేస్తోంది.. ఆ ధ్వనులు జలతరంగిణులు కావు.. ఉజ్వల తరంగాలు మాత్రమే!!
"నేను కూడా మీ క్లయింట్‌నీ,మిమ్మల్నీ దృష్టిలో పెట్టుకునే మాట్లాడుతున్నా! మరో మాట...లాయర్ అనే మనిషి తన క్లయింట్ తాలూకు లొసుగులు కూడా పూర్తిగా తెలుసుకున్న తర్వాతే అతగాణ్ణి గట్టెక్కించచ్చు.... దాని మీదే లాయర్‌గారి ప్రతిభా, విజయపరంపర ఆధారపడి వుంటాయి."
మీరు నాకు ఎడ్వైజ్ చేస్తున్నారా?"
"హెల్ప్ చేద్దామనుకుంటున్నాను ...."
అన్నాను. అని వూరుకున్నాను. సరోజ నావైపు ఆశ్చర్యంగా చూసింది...
"సరోజా పదేళ్ళనాడు నీకు నేను ఏం యివ్వలేదో ఆ తర్వాత తెల్సుకున్నాను. అయితే దానికి బదులుగా గానీ, ప్రాయశ్చిత్తంగా గానీ ఈ పనిచేయటంలేదు... మనవాళ్ళన్నవాళ్ళు వాళ్ళుగా ముందుకు వచ్చి మనకో చిన్న సహాయం చేస్తే

ఒళ్ళు పులకరిస్తుంది! దానికి మించి మన వాళ్ళన్న వాళ్ళకి వాళ్ళకి తెలియకుండా మనం ఓ చిన్నకానుక యివ్వగల్గితే ఆ థ్రిల్ మరీ బావుంటుంది!! అందుకే...." అంటూ సరోజకో లెక్చెర్ యివ్వాలను కున్నాను. కానీ పెద్దపెద్ద మాటలూ, వాదోపవాదాలకూ బాగా అలవాటు పడ్డ లాయర్లకు ఆ మాటల్లో సొబగూ సొగసూ గుర్తించే నైజం హరించుకు పోయివుం టుంది.. అది ఆవృత్తుల్లో వీక్‌నెస్!! సడె న్‌గా వచ్చిన ఫోన్‌కాల్ కోసం సరోజ దూరంగా వెళ్లింది. కార్య సూరుడిలా నేను చేయవల్సిన పనిపూర్తి చేసి నాలోనేనే నవ్వుకుంటూ వీధిలోకి అడుగులువేశాను.

○ ○ ○

నేను హైదరాబాద్ తిరిగివచ్చాను. వచ్చి చాలా రోజులయిందికూడా!, ప్రతిరోజూ లాయర్ సరోజనుంచి అందవల్సినఆఖరి కోర్టునోటీసు గురించి ఎదురు చూస్తూనే వున్నాను.. అదేనాకు అర్థంకాలేదు ..... మరోనెల గడిచింది.....నాలోచిన్న అను మానం మొదలయ్యింది. అదేమిటంటే రజనిలా సరోజకూడా తన ప్రొఫెషన్ మాత్రమే ప్రేమించే గుణం ఒక్కటే లేదని!! లేకపోతే సరోజ తన వృత్తి ధర్మంగా నాకు నోటీసు యిచ్చి కోర్టుకు లాగీ రాఘవ బాకీపనూలు చేసి వుండ వచ్చు .ఎందుకంటే నాకుగా నేను రాఘవ తాలూకు నోటుని సరోజ యింట్లోటేబిల్ మీద వదిలిపెట్టివచ్చాను. అది నామీద అభిమానంతో రజని రాఘవదగ్గర దొంగి లించి నా చేతిలో పెట్టింది .... ఆ పైన అందికూడా...." దీనితో గట్టునపడింది స్వామీ, సపాదనలో ఎలాగూ వెనక వేయడంలేదంటున్నారు. పైగా మాలాంటి వాళ్ళ మూలంగా డబ్బునష్టపోయారన్న అపవాదయినా దీ.తోకొంతతగ్గుతుంది." రజని యిచ్చిన ఆ నోటు నేను సరాసరి సరోజచేతిలో పెట్టలేదు. చేతికి యిచ్చి వుంటే సరోజ ఏమని వుండేదో?? మళ్ళీ మా ఊరు వెళ్ళడం జరిగి సరోజని కలుసుకోవడం జరిగితే, ఆమె ఏమనేదీ తెలుస్తుంది... ఆమె "ఇలా అంటుంది" "అలా అంటుంది" అంటూ రకరకాల వాఖ్యల్ని నాలో నేను ఊహించుకుంటు న్నాను, నేను పరాకుగా ఉండడం చూసి "ఏమిటి బాబూ, మీ ఊరు వెళ్ళి వచ్చి నప్పటి నుంచీ చూస్తున్నాను. ఒకటే పరా కుగా వుంటున్నారు..." అంది విసుగ్గా అరుణ....

"ఈ పరాకు పోవాలంటే మళ్ళీ ఓ సారి మాఊరు పోయిరావాలి...."


"చాలు, చాలు వద్దులెండి...."

అరుణతో నేను మా ఊరు వెడతానని చెటీ పడలేదు. వాదన చేయలేను. ఎందు కంటే...ఏంలేదు....అందుకే....!!

♦ ♦ ♦

రావ్ ఫైల్ చూస్తున్నాడేగాని అందు లోని విషయం ఏమాత్రం బుర్రకి ఎక్కడం లేదు.

రైల్వే జంక్షన్



మనసంతా గందరగోళంగాఉంది, ఆలో చనలు క్రిక్కిరిసి పోయినయ్. గతఅయి దేళ్ళగా నిద్రపోయిన శరీరం, దాని తాలూకు కోరికలు హఠాత్తుగా ఆరోజు ఉదయం చందకళను చూసేసరికి నిద్ర మేల్కొన్నాయ్.


ఆ క్షణంనుంచే అశాంతి మొదలయింది.

నూతన సీరియల్! నూతన సీరియల్!! నూతన సీరియల్!!!

రావ్ టేబుల్‌కి ఎదురుగ్గా నిలబడి ఉన్న చీఫ్ కంట్రోలర్ శామ్యూల్ తనొచ్చి నిల బడి ఉన్న విషయం రావ్‌కి తెలియజేయడానికన్నట్లు చిన్నగా దగ్గాడు.
అయినా రావ్‌లో చలనం కలగలేదు.
ఆలోచనల ఒత్తిడి మరింత ఎక్కువయిపోయింది.
సరిగ్గా ఇరవై గంటల టైముంది. ఈ ఇరవై గంటలే చంద్రకళ తన ఊళ్లో ఉంటుంది.
ఆ తరువాత-అంతే! ఇంకేమీ లేదు. మళ్ళీ తనూ-తన తొమ్మిదేళ్ళపాప సుస్మిత—
ఏమిటి చేయడం? చంద్రకళ తనక్కావాలి! శాశ్వతంగా తనదవాలి! ఎలా?
పిచ్చి ఆలోచనలు! ఎలా కుదురుతుందది! ఇంపాజిబుల్! తనవన్నీ పగటి కలలు!
చంద్రకళ మర్నాడు మధ్యాహ్నం తమిళనాడు ఎక్స్‌ప్రెస్‌కి ఢిల్లీ బయల్దేరుతుంది.
మర్నాడు మధ్యాహ్నం ఢిల్లీ చేరుకుంటుంది. ఆ మర్నాడు ఉదయం ఆమె కాబో డాక్టర్‌గా ఉన్న జస్వంత్‌తో వివాహం అయిపోతుంది. ఆ రోజే ఇద్దరూ అమెరికా వెళ్ళిపోతున్నారు. అక్కడితో కథ కంచికి, తను మళ్లీ తనింటికి! రావ్ అసహనంగా ఫైల్ మూసి టేబుల్ చివరకు విసిరి కొట్టాడు. నో! అలా జరగడానికి వీల్లేదు!
చంద్రకళ తనక్కావాలి! ఎలాగోలా ఆమెను తను దక్కించుకోవాలి! అంతే!

కానీ "ఎలా?" అనేదే ప్రాణం తీసేస్తోన్న ప్రశ్న!

ఎలాగేముందీ? చంద్రకళతో తన మనసులోని ఆవేదనంతా స్పష్టంగా చెప్పేస్తాడు.
ఆమె తనను చేసుకోడానికి అంగీకరించకపోతే తన పరిస్థితి దారుణం అయిపోతుందని బ్రతిమాల్తాడు. ఇంకేమేమో చేస్తాడు. తనక్కావలసింది ఆమెమనసుమార్చడం.
అదికష్టమా? కష్టమా? సాధ్యం కాదా? అవ్వొచ్చు! అవకపోవచ్చు!
టేబుల్ మీదున్న రైల్వేఫోన్ మోగేసరికి ఆలోచనల్లో నుంచి బయట పడ్డాడు రావ్.
వెంటనే ఫోన్ అందుకున్నాడు.
"డివిజనల్ రైల్వే మేనేజర్ రావ్ హియర్!"
"రావ్స్ బాస్ సుస్మితా హియర్!"
రావ్‌కి అంత ఆవేదనలోనూ నవ్వాగలేదు.
"సుస్మీ! అప్పుడే స్కూలునుంచి వచ్చేశావా?"
"అయ్యో! ఇప్పుడేమిటి డాడీ! వచ్చి గంటయి పోయింది! ఇప్పుడు టైమెంత అయిందనుకుంటున్నారు?"
"ఎంతయిందిట?" తెలీనట్టు అడిగాడు.
"ఫోర్‌థర్టీ-"
"అరె-అప్పుడే ఫోర్‌థర్టీ అయిందా?"
"మీరు వాచీ చూడరని నాకు ముందే తెలుసు! అందుకే ఫోన్ చేశాను! అర్జంటుగా బయల్దేరుతున్నారా లేదా?"
"వచ్చేస్తున్నాను సుస్మీ! ఇంకో అరగంట! అంతే!"
"అరగంటంటే రైల్వే భాషలో గంటకదు డాడీ?"



"నో-నో-నో-అరగంటంటే అరగంటే-లేదా ఇంకో పావు గంట! అంతే!"
"ప్రామిస్?"
"ప్రామిస్!"
"ఇదిగో డాడీ! ఇప్పుడే చెప్తున్నాను. మనంవెళ్ళేప్పటికే సినిమా మొదలయిందంటే నేను సినిమా చూడను—"
"ఓకే! ఎగ్రీడ్"
"కిందటి సారికూడా ఇలాగే చెప్పి ఆ 'జాస్' పిక్చర్ సగం అయిపోయాక తీసుకెళ్ళారు-"
"అప్పటి సంగతివేరమ్మా! ఆరోజు..."
"అయ్యో ఇప్పుడేమీ చెప్పకండి! లేపోతే ఈ పిక్చర్‌కూడాసగం అయిపోతుంది."
"సరే-ఫోన్ పెట్టేస్తున్నాను-"
"ఓ కే. డాడీ-"
ఫోన్ పెట్టేశాడు రావ్.
ఇదే అదననుకుని సార్ అంటూ పిలిచాడు శామ్యూల్!
"యస్ శామ్యూల్?" అతనివంక ప్రశ్నార్థకంగా చూస్తూ అడిగాడు రావ్.
"వెదర్ వార్నింగ్ మెసేజ్ వచ్చిందిసార్!"
"ఏమిటి ఫోర్ కాస్ట్?"
"సైక్లోనిక్ వెదర్-నెక్స్ట్ ఫార్టీ ఎయిట్ అవర్స్-"
రావ్ కొంచెం కలవరపడ్డాడు.
"జోన్ నంబర్లేమిటి?"
"అన్నీ విజయవాడ డివిజన్లోవేసార్!"

రావ్ ఆలోచనలో పడ్డాడు.

సైక్లోన్ అంటే ప్రమాదమే!-దాని ప్రభావం వల్ల తప్పక రైళ్ళ రాకపోకలు దెబ్బ తింటాయ్. విజయవాడ రైల్వే డివిజన్ పూర్తిగాసముద్ర తీరాన్ని ఆనుకుని ఉండడం వల్ల తరచుగా కుంభవృష్టి, తుఫానులు, ఉప్పెనల తాకిడికి గురవుతూ ం డ డ ం మామూలే! వాటివల్ల ఎన్నో రైలు ప్రమాదాలు జరిగాయ్. ఎన్నో రైళ్ళు కాల నిర్ణీతం అంటూ లేకుండా ఆలస్యం కావడం, మరెన్నో రైళ్ళు కొన్నిరోజులపాటు రద్దుకావడం-మరికొన్ని వేరే రూటుల్లోకి మళ్ళింపబడడం-జరుగుతూంటుంది.అంచేత అలాంటి అవాంతరాలు ముంచుకు రాకముందే తగిన జాగ్రత్తలు తీసుకుంటే వీటన్నిటినీ చాలావరకు నివారించవచ్చు.

అందుకే వాతావరణంలో కలగబోయే విపరీతమయినమార్పుల్ని మెటీరియోలాజికల్ స్టేషన్ వాళ్లు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు జిల్లా కలెక్టర్లతో పాటు రైల్వే అధికారులకు ఇతర ముఖ్యమైన శాఖలన్నింటికీ తెలియజేస్తుంటారు.

"ఓ కే. శ్యామూల్" అన్నాడు రావ్.

శ్యామూల్ ఆఫీస్ గది తలుపు తెరచుకుని బయటికెళ్ళిపోయాడు.

రావ్ గదిలోనుంచి బయటికొచ్చాడు.

బయట స్టూల్‌మీద కూర్చున్న ప్యూన్ వినయంగా లేచి నిలబడ్డాడు.

"స్టెనోని పిలు"

స్టెనో వెంటనే షార్ట్‌హాండ్ పుస్తకంతో వచ్చాడు.

"నేను ఇంటికెళుతున్నాను; ఆ పేపర్స్ టైప్ చేశాక ఫైల్ ఇంటికి పంపించు-"

"అలాగేసార్-"

రావ్ కారు పోర్టికో దగ్గర సిద్ధంగా ఉందికాని అందులో డ్రైవర్ లేడు.

సాధారణంగా తను ఆఫీస్ వదిలేసరికి సాయంత్రం ఆరు దాటిపోతుంది. అందుకని డ్రైవర్ ఆరింటివరకూ ఏదోమూల కూర్చుని ఎవరితోనో హస్కు కొడుతుంటాడు. రావ్ కార్లో కూర్చోడం గమనించి ప్యూన్ పరుగుతో వెళ్ళి డ్రైవర్ని తీసుకొచ్చాడు.

ఉండుండి గాలి వేగంగా కదులుతోంది.

కారు ఇంటికి చేరుకునే సరికి ఆరయిపోయింది.

అప్పటికే బయట మబ్బులు మూసుకొచ్చేసినయ్. ఏ క్షణంలో నయినా కుంభవృష్టి కురవవచ్చు.


"డాడీ" అంటూ సుస్మిత పరుగుతో ఎదురు వచ్చిందతనికి

అమాంతం ఆమెను ఎత్తుకుని ముద్దులు పెట్టుకున్నాడు రావ్.

"చూశావా! అర్థగంట అంటే అర్థగంటలోనే వచ్చేశాను.." అన్నాడు నవ్వుతూ.

"ఏంకాదు-గంట..." అందామె తన వాచీ అతనికి చూపుతూ.

చంద్రకళ కర్టెన్ తొలగించుకుని వరండాలోకొచ్చింది.



"నీ కోసం గంటసేపటినుంచీ ముస్తాబయి కూర్చుందది! తెలుసా?"

అందామె చిరునవ్వుతో.

రావ్ చంద్రకళవంకే నిశ్చేష్టుడయి చూస్తుండిపోయాడు. పొద్దున్న చూసినప్పటి కంటే ఆమె అందం ఎన్నోరెట్లు పెరిగిపోయిందిప్పుడు! ఎలా జరిగిందది?

ఆమె కట్టుకున్న చీరవల్లా? లేక అలంకరణేమయినా మారిందా?

అతనలా తనవంకే చూడడం గమనించి చంద్రకళ గట్టిగా నవ్వేసింది.

"ఏమిటలా చూస్తున్నావ్?"

"పొద్దున్న కంటె ఇప్పుడు ఇంకా అందంగా కనబడుతున్నావ్? ఎలా మేనేజ్ చేశావ్?" తనూ నవ్వుతూ అన్నాడు

"ఓ! నో ఫ్లాటరీ ప్లీజ్– టీ తెస్తానుండు" అంటూ లోపలికెళ్ళిందామె. ఆ మాట అంటున్నప్పుడు ఆమె మొఖంతో మెరుస్తోన్న 'సిగ్గు'స్పష్టంగా కనబడుతూనేఉంది.

అందాల దేవతను వదులుకోవడమా?

నో! అలా జరగడానికి వీల్లేదు! ఆమె తనదవకపోతే తనకి పిచ్చెక్కిపోవడంఖాయం

కానీ ఆమె కేవలం ఇంకా పద్దెనిమిది గంటలు మాత్రమే తనింట్లో ఉంటుంది.


రావ్ కసిగా తన చేతిని టీపాయ్‌కేసి కొట్టాడు.

అసలు ఎందుకిలా అయిపోతున్నాడు తను?

రజని చనిపోయి ఐదేళ్ళయినా, ఎప్పుడూ మరో స్త్రీ మీదకు గానీ, మరోపెళ్ళి మీదకుగానీ పోని ధ్యాస ఇప్పుడెందుకిలా మళ్ళింది? ఎందుకింతగా చంద్రకళకు లోబడిపోతున్నాడు?

చంద్రకళకూ తనకూ దగ్గరబంధుత్వం లేదు. బంధుత్వం కన్నా రెండు కుటుంబాలమధ్యా స్నేహం అధికం. తను ఢిల్లీలో రైల్వే ఆఫీసరుగా పోస్ట్ అయినప్పుడు

వాళ్ళింట్లోనే ఓ గదిలో ఆరునెలలున్నాడు. అప్పుడు చంద్రకళ వయసు మహా అయితే పదిహేనేళ్ళు దేదేమో! ఆమెకు లెక్కలు, సైన్స్ సబ్జెక్ట్స్‌లో తనే కోచింగ్ ఇచ్చేవాడు. అందువల్ల ఇద్దరిమధ్యా చాలా చనువుంది. తనకు సదరన్ రైల్వేకి ట్రాన్స్‌ఫర్ అయ్యాక ఇద్దరిమధ్యా దూరం పెరిగింది.
తన పెళ్ళికి చూడటమే ఆమెను మళ్ళీ!
ఎందుకో అంతవరకూ ఆమెమీద అలాంటి అభిప్రాయం కలగలేదు. బహుశా తామిద్దరిమధ్యా ఎక్కువగా ఉన్న వయసుతేడా వల్లనేమో!
ఆ తరువాత తను బెంగుళూరులో ఉన్న సమయంలో ఓసారి ఆమె తనింటికి వచ్చింది యూనివర్సిటీ పనిమీద. ఓ రోజంతా శెలవుపెట్టి ఆమెకు గైడ్‌గా పనిచేశాడు తను. అంతే–అదే ఆఖరు ఆమెను చూడడం-
రజని చనిపోయినప్పుడు మాత్రం చంద్రకళ చాలా పెద్దఉత్తరం రాసింది తనకు ఆ ఉత్తరంలోని ఫిలాసాఫికల్ టచ్‌కి తను చాలా ఆశ్చర్యపోయాడు. ఆమె అంత లోతుగా ఆలోచించగలదని ఎప్పుడూ అనుకోలేదు.
అంతవరకూ ఆమె గుర్తుకొచ్చినప్పుడల్లా తను ఢిల్లీలో ఉన్నప్పటి హైస్కూలు విద్యార్థిని రూపమే కళ్ళముందు కనిపించేది.
కానీ ఆ ఉత్తరం చదివిన తర్వాత ఆమె ఎంతో ఎదిగిపోయిందని తెలుస్తూనే ఉంది. తననూ, సుస్మితనూ కొద్దికాలం వచ్చి ఢిల్లీలోని తమ ఇంట్లో గడపమని సూచించింది. అప్పుడు ఆ దుఃఖం కొంతవరకూ సమసిపోతుందట.
తను ఆమెకు జవాబు కూడా రాశాడు.
అయిదేళ్ళు గడచిపోయాయ్!
ఇన్నేళ్ళతర్వాత ఇప్పుడు హఠాత్తుగా తల్లిదండ్రులతో పాటు ఊడిపడిందామె.
"నా పెళ్ళికి పిలవడానికని వచ్చాను..." అంది ఇంట్లో అడుగుపెడుతూనే.
"పెళ్ళా?"
"అవును! అతను స్టేట్స్‌లో డాక్టర్!"
"అంటే నువ్వు అమెరికా వెళ్ళిపోతావన్నమాట!" అప్పటికే ఆమె రూపం తనలో సంచలనం కలిగించసాగింది.
"బాగుంది–వెళ్ళకుండా ఇక్కడుండి ఏంచేయను?" నవ్వుతూ అందామె.
తన మనసు మరింత దిగులుతో నిండిపోయింది.
'ఇదిగో-టీ' తను ఆలోచనల్లో మునిగిపోయి ఉండడం గమనించి గట్టిగా మాట్లాడిందామె.
రావ్ ఆలోచనల్లోనుంచి తేరుకుని 'సారీ' అన్నాడు.
ఆమె అతనికో కప్పు 'టీ' ఇచ్చి తనో కప్పు తీసుకుని అతనికెదురుగ్గా కూర్చుంది.
"మీ అమ్మా, నాన్నా ఏరీ?" అడిగాడు రావ్.



"మా బంధువులు కృష్ణలంకలో ఉంటున్నారు-వాళ్ళింటి కెళ్ళారు!"- రావ్‌లో హఠాత్తుగా చలనం కలిగింది.
అంటే ఇంట్లో-చంద్రకళ ఒక్కత్తే ఉందన్నమాట!
ఆమెతో ఏకాంతంగా మాట్లాడ్డానికి మంచి సమయం ఇది.
"పద డాడీ-టైమయిపోయింది" సుస్మిత అసహనంగా అంది.
"ఆ..అప్పట్లు–నాకొంచెం పనిఉందోయ్-నిన్ను డ్రైవర్‌కిచ్చి పంపిస్తాను. వెళ్ళి వస్తావా"
"సుస్మిత మొఖం ముడుచుకుంది.
"యూ ఆర్ ఆల్వేస్ లైక్ దిస్..."
"సారీ డియర్! ప్లీజ్-ఈ ఒక్కసారికి డ్రైవర్‌తో వెళ్ళిరా! మరోసారి తప్పకుండా వస్తాగా" ఆమెను ఎత్తుకుని కారుదగ్గరకు తీసుకెళ్ళాడతను.
అప్పుడే విసురుగా గాలివీచి దుమ్మంతా ఎత్తుగా మేఘంలా లేచింది. రావ్ ఓ క్షణం తటపటాయించాడు.
ఆకాశంవేపు చూశాడు మళ్ళీ.
మేఘాలు వేగంగా పరిగెడుతున్నాయ్. "ప్రళయం ముంచుకొస్తున్నట్లే ఉంది" అనుకున్నాడతను. క్రమేపీ గాలులు, వర్షం కూడా మొదలయేట్లున్నయ్
"సుస్మి! వెదర్ బావుండలేదమ్మా! పోనీ సినిమాకు రేపు వెళ్ళకూడదూ?"
సుస్మిత కోపంగా చూసింది.
"నాకేం-ఇవాళే వెళ్తాను..." అంది మొండిగా.
రావ్ ఇంకేమీ అనలేకపోయాడు.

రజని పోయిన దగ్గర్నుంచీ సుస్మితను మరింత గారంగా పెంచుకుంటున్నాడు తను. ఆమె ఏ పరిస్థితిలోనూ ఏడవడం చూడలేదు.

"ఓ కే, ఓ కే-వెళ్ళు!" అని "విలియమ్స్!" అంటూ డ్రైవర్ని పిలిచాడతను.

"స్సార్!"

"సుస్మితను జాగ్రత్తగా తీసుకెళ్ళి, తీసుకురా! ఒకవేళ గాలీ, వానా ఎక్కువయి పోతే సినిమా పూర్తవకుండానే తీసుకొచ్చేయ్! తెల్సిందా?"

"అలాగే సార్!"

చంద్రకళ వరండాలోనే కూర్చుని వాళ్ళవంక చూస్తోంది.

"టాటా డాడీ-టాటా ఆంటీ!" చేయి వూపింది సుస్మిత.

కారు వెళ్ళిపోయింది.

రావ్ వెనక్కు వచ్చి తనూ చంద్రకళ పక్కనే కుర్చీలో కూర్చున్నాడు.

"మీరెందుకని వెళ్ళలేదు సుస్మితతో?" అడిగింది చంద్రకళ

"నీలాంటి అతి ముఖ్యమైన అతిథిని ఇంట్లోవదలి- నేను వెళ్ళిసినిమా చూడాలా?"

ఆమె నవ్వింది.

"నేను అతిథేమిటి నా మొఖం"

ఆమె నవ్వుతున్నప్పుడు అందం మరింత విజృంభించినట్లనిపించి అలాగే చూస్తుండి పోయాడతను.

తనకు ఆమె అందం ఓ పక్క మతి పోగొడుతోంది. మరోపక్క తన నిస్సహాయత ఆమెకు కొద్ది గంటల్లో వివాహం జరుగుతోందని, ఆమెమీద ఆశలు పెంచుకోవడం అనవసరమని తెలిసినా- అందుకు విరుద్ధంగా ఆమె మీద ప్రేమ పెరిగిపోతోంది.

హఠాత్తుగా గాలిలో వేగం ఎక్కువయిపోయింది. ఆగాలికి లోపల ఏదో గాజువస్తువు కిందపడి పగిలిన శబ్దం వినిపించేసరికి రావ్, చంద్రకళా ఇద్దరూ లోపలికి నడిచారు. కర్టెన్లూ, కాలెండర్లూ అన్నీ ఎగిరిపడుతున్నాయి.

"నర్సయ్యా!" ప్యూన్ని పిలిచాడు రావ్.

"వస్తున్నాసార్-" పరుగుతో వచ్చాడు నర్సయ్య.

"గాలి ఎక్కువయి పోతోంది. కిటికీలన్నీ మూసేసెయ్-"


అతను కిటికీలన్నీ మూసేశాడు.

బయట ఉండుండి హెచ్చి పోతున్న గాలి శబ్దం వింటూంటే ఆందోళనగా ఉంది రావ్‌కి-ఒకవేళ సైక్లోన్ ఇప్పుడే మొదలవలేదుకదా!

"ఊహూ! వెదర్ బులెటిన్ ప్రకారం రేపుదయం గానీ డిప్రెషన్ తీరాన్ని తాకదు. అదీ ఏ తీరం తాకుతుందో తెలీదు."

"నిన్నో విషయం అడగనా రావ్?" కిటికీలోంచి బయట ఉవ్వెత్తున పొగలా గాలిలోకి లేస్తున్న దుమ్మువంక చూస్తూ అంది చంద్రకళ.

"ఒకటేమిటి? లక్ష అడుగు! చెప్పేస్తాను-"



"నువ్వు మళ్ళీ పెళ్ళెందుకు చేసుకోలేదు?"

రావ్ ఉక్కిరిబిక్కిరయ్యాడు.

ఈటాపిక్‌లోకి ఆమెను ఎలా దించటమా అని తను నానా హైరానా పడుతున్నాడు. ఆమే- ఇంత హఠాత్తుగా తననిందులోకి లాగేస్తుందని అనుకోక పోవడం వల్ల ఓ క్షణం ఏంమాట్లాడాలో తోచలేదు.

"ఎందుకంటే... ఇంతకాలం- ఎందుకనో అలాంటి ఆలోచన కలుగలేదు. కానీ... ఇప్పుడు... ఇప్పుడు..."

సరిగ్గా అప్పుడే ఫోన్ మోగటం మొదలు పెట్టింది.

గది మూలకు నడిచి ఫోన్ అందుకున్నాడతను విసుగ్గా.

"రావ్ హియర్..."

"గుడీవినింగ్ సార్! నేను శామ్యూల్‌ని మాట్లాడుతున్నాను-"

"యస్. శామ్యూల్! వాటీజ్ ది మేటర్?"

"డిస్ట్రిక్ట్ కలెక్టర్ మీతో మాట్లాడాలంటున్నారు. కనెక్ట్ చేస్తాను, లైన్లో ఉండండి.."

"ఒకే..."

రెండు క్షణాలల్లో కలెక్టర్ గొంతు వినిపించింది


"హలో మిస్టర్ రావ్..."

"గుడీవినింగ్-"

"గుడీవినింగ్"


"చాలా రోజుల తర్వాత నేను గుర్తు కొచ్చానను కుంటాను-" నవ్వుతూ అన్నాడు రావు.

"మీకు తెలుసుగదా- రా[్రానుమా రెస్పాన్సిబులిటీస్ ఎంత పెరిగి పోతున్నాయో! హరిజన్ హస్టల్స్ దగ్గర్నుంచీ ప్రళయాల వరకూ అన్నీ మా బాధ్యతే!"
"అఫ్‌కోర్స్! మీరన్నది నిజమే!"
"ఇంతకూ ఇప్పుడు సంగతేమిటంటే బే ఆఫ్ బెంగాల్ డిప్రెషన్ చీరాల-బందరు మధ్యలో క్రాస్ చేయవచ్చని ఇన్‌ఫర్మేషన్ వచ్చింది. అది రాత్రికిగానీ, లేదా తెల్లవారు జామున గానీ జరగవచ్చు. కాబట్టి మీ ట్రైన్స్, పాసింజర్స్ విషయంలో అవసరమయిన జాగ్రత్తలు తీసుకోవాలి. మీకేదయినా సహాయం కావాలంటే నన్ను కాంటాక్ట్ చేయండి!"
"అలాగేనండీ!"
"ఓకే.- ఉంటాను మిస్టర్ రావ్-"
"థాంక్యూ..." రిసీవర్ పెట్టేశాడతను. అతని మొఖంలో కలవరం కనబడుతోంది.
చంద్రకళ అతని వంకే చూస్తోంది.
"కలెక్టర్ ఫోన్ చేశాడు-" అన్నాడతను ఆమెతో.
"ఐసీ-" కుతూహలంగా అందామె.
"ఈ రాత్రికే సైక్లోన్ తాకిడి ప్రారంభమవుతుందట..."
"మైగాడ్! సైక్లోనా?" ఆశ్చర్యంగా అడిగిందామె.
"ఓసారీ! నీకు చెప్పనే లేదకదూ! మధ్యాహ్నమే మెసేజ్ వచ్చింది ఆఫీసుకి. సీలో డిప్రెషన్ ఆంధ్రా కోస్ట్‌వేపు మూవ్ అవుతుందని ఇప్పుడు కలెక్టర్ చెప్తున్నారు- అది చీరాల-బందరు మధ్యలో క్రాస్ అవుతుందని-"
ఆమె మొఖంలో ఆందోళన స్పష్టంగా కనబడుతోందిప్పుడు.
"అంటే-ట్రైన్స్ అన్నీ చాలా లేట్ అవుతాయేమో!"
"లేట్ రన్నింగే కాదు-కొన్ని కాన్సిల్ అయేందుకు కూడా అవకాశాలున్నాయ్- అదంతా సైక్లోన్ సీరియస్‌నెస్ మీద ఆధారపడి ఉంటుంది-"
ఆమె ఆలోచనలో పడింది.
రావ్ మనసంతా చికాకుగా తయారయింది. చంద్రకళతో తను మనసువిప్పి మాట్లాడబోయే సమయంలో కలెక్టర్ ఫోన్‌రావడం, తన మూడ్‌నంతా చిత్రవధచేసే సైక్లోన్ తాలూకూ తాజావార్త చెప్పడం-అతనికి అశాంతి కలుగజేసింది.
ఇప్పుడింక-తను చంద్రకళతో తీరిగ్గా మాట్లాడే సమయం, అవకాశం రెండూ ఉండవు.
ఏ ఉపద్రవమూ లేని రోజుల్లోనే విజయవాడ డివిజన్‌కి డివిజనల్ రైల్వేమేనేజరుగా పనిచేయడం తలనొప్పి వ్యవహారం. ఎందుకంటే ఈ డివిజన్ దేశంలో అతి కీలకమయిన ప్రాంతంలో ఉంది. ఉత్తర దేశానికీ, దక్షిణ దేశానికీ లింక్ లాంటిదది. దేశంలోని అతి ముఖ్యమయిన సూపర్‌ఫాస్ట్ రైళ్లూ, ఎక్స్‌ప్రెస్‌లూ అన్నీ ఈ డివిజన్ గుండా ప్రయాణం చేయాల్సిందే!



అందుకే వాటి రాకపోకలకు ఏ కొంచెం అంతరాయం కలిగినా మొత్తం రైళ్ళన్నీ అస్తవ్యస్తం అయిపోతాయ్.
అందులోనూ ఇక్కడే సైక్లోన్ల తాకిడి కూడా ఎక్కువ. ప్రతిసారీ ఈ సైక్లోన్ వల్ల ట్రాక్ కొట్టుకు పోవడం, బ్రిడ్జీలు కూలిపోవడం, టెలిగ్రాఫ్‌పోల్స్, సిగ్నల్స్- అన్నీ పనికిరాకుండా పోవడం- మామూలే! సైక్లోన్ తరువాత తిరిగి పరిస్థితినంతా చక్కబర్చే సరికి రైల్వే ఆఫీసర్లూ, కార్మికులూ పునర్జన్మ ఎత్తినట్లే అనిపిస్తుంది.
గాలి ఉధృతం ఎక్కువయినట్లు తెలుస్తూనే ఉంది.
"అయితే... ఇన్ దట్ కేస్... మారేజ్ పోస్ట్‌పోన్ అవుతుందేమో!" అంది చంద్రకళ ఆలోచనల్లోనుంచి తేరుకుంటూ.
ఆమాట రావ్‌లో చాలా సంచలనం కలిగించింది.
అవును! చంద్రకళ పెళ్ళి పోస్ట్‌పోన్ అయే అవకాశం ఉంది. అతనికి ఒక్కసారిగా ఎక్కడలేని ఉత్సాహం పుట్టుకొచ్చింది.
"అవునోయ్! పోస్ట్‌పోన్ అవక తప్పదు-" ఆమెవంక ఆనందంగా చూస్తూ అన్నాడు. "ట్రైన్స్ అన్నీ బాగా బిహైండ్ షెడ్యూల్-నడుస్తాయ్-"
"నేను నాన్నగారితో చెప్తూనే ఉన్నాను-ఇలా టైట్ ప్రోగ్రామ్ వద్దని! ఆయన వింటేనా?" చిరాకుగా అందామె.
"పెళ్ళి పోస్ట్‌పోన్ అవుతున్నందుకు నీకు బాధగా ఉంది కదూ?" చిరునవ్వుతో అడిగాడతను.
ఆమె సిగ్గుపడి నవ్వేసింది.


"నోనో! అదేం కాదు-కానీ ఈ పెళ్ళి ఏర్పాట్లు, హనీమూన్‌కి జర్నీ ఏర్పాట్లూ అన్నీ పూర్తయాక—పోస్ట్‌పోన్‌మెంట్ అంటే అందరికీ ఇబ్బంది కదూ?"
"అఫ్‌కోర్స్! అది నిజమేననుకో! కానీ నేనడిగింది అదికాదు— పోస్ట్‌పోన్ అవడం నీకు బాధగా ఉందా అని—"
ఆమె తల అడ్డంగా ఊపింది.
"ఇందులో బాధపడాల్సిన అవసరం ఏముందనీ"
"పోనీ 'నిరాశ' లాంటిది-"
ఆమె చిరుకోపంతో అతని వంక చూసింది. "నిరాశ మాత్రం ఎందుకు కలగాలి? అదేంలేదు-"
"నేన్నమ్మను-" అన్నాడు రావ్
అతనికి ఆమె సమాధానాలు ఎంతో సంతృప్తిని కలిగిస్తున్నాయ్. ఆశలు చిగురింపజేస్తున్నాయ్.
"ఓ, కే- నమ్మవద్దులే!"
"అతనూ, నువ్వూ అంతగా మనసుపడి పెళ్ళి చేసుకోబోతుంటే-సడెన్‌గా ఈ సైక్లోన్ వల్ల పెళ్ళి-ఇలా జరగడం-నీకు బాధ కలిగించడం లేదంటే ఎవరయినా నమ్ముతారా?" ఆమె మనసు పూర్తిగా తెలుసుకోడానికి విశ్వప్రయత్నం చేయసాగాడతను.
"మేమిద్దరం మనసుపడి చేసుకుంటున్నామని ఎవరు చెప్పారు నీకు?"
నవ్వుతూ అడిగిందామె.
"నేనే అనుకున్నాను-"
"ప్లీజ్ స్టాప్ దట్ ఇమేజినేషన్-మేము ఒకేసారి కలుసుకున్నాం-అంతే-అదీ జస్ట్ ఎక్వెంటెన్స్ కోసం-"
"దాన్నే నేను ప్రేమ అంటున్నాను-"
"గాలిమరీ ఎక్కువయి పోయినట్లుందే-" అందామె లేచి గడప దగ్గర కెళ్ళి నిలబడి అద్దాలోనుంచి బయటకు చూస్తూ
ఆ టాపిక్ మార్చడానికని ఆమె ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తూనే ఉంది.
"నువ్వు అందమయిన అమ్మాయివేనని ఒప్పుకుంటాను గానీ- మన దేశంలో నీకుతగ్గ వరుడు దొరక లేదంటే నే నమ్మను-" నవ్వుతూ అన్నాడతను.
"అలా అని నేనేం చెప్పలేదు-అంతా అనుకోకుండా సడెన్‌గా జరిగిపోయింది. నాన్నగారి ఫ్రెండ్ తాలూకూ అబ్బాయికి చదువుకున్న ముప్ఫయ్ ఏళ్ళ అమ్మాయ్ కావాలని చెప్పారుట. నా క్వాలిఫికేషనూ, వయసూ మాచ్ అవడంతో నన్ను ఎన్నుకున్నారు. అంతే!"
"మీ అమ్మానాన్నలకు నువ్వొక్కతివే కూతురివి కదామరి! మనవాళ్ళకి దూరంగా ఫారిన్‌లో ఉంటే ఎలా?"



"అదే నేనూ అన్నాను నాన్నగారితో! కానీ ఆయన ఒప్పుకోవటంలేదు. మేము ఇండియాకు తిరిగి వచ్చాక అప్పుడు కలసి ఉండొచ్చుట-"
"నాకేం నచ్చలేదిది-"
"ఇంతకూ ని సంగతి చెప్పవేమిటి? సుస్మిత నీలా తల్లిలేని పిల్లగానే పెంచేస్తావా?" అడిగిందామె.
"ఇంకేం చేయను మరి?"
"యూ కెన్ ఆల్వేస్ మారీ ఎనదర్ గాళ్! నీ వయసేం ఎక్కువకాదు-" రావ్ ఈ అవకాశాన్ని వదల దల్చుకోలేదు.
"చేసుకుందామనే ఉంది చంద్రా! కానీ నాకూ, సుస్మితకూ ఇద్దరికీ అంగీకారమయిన అమ్మాయ్ దొరకాలంటే కొంచెం కష్టం!"
"అంటే మనదేశంలో అలాంటి అమ్మాయిలే లేరా?" అతనిని టీజ్ చేస్తూ అడిగింది
"ఒకే ఒక్క అమ్మాయ్ ఉంది! కానీ......"
ఆమె ఆశ్చర్యంగా అతనివైపు చూసింది.
"ఎవరామ్మాయ్?" అంది అమితమయిన కుతూహలంతో.
రావ్ ఓ క్షణం తటపటాయించాడు. ఇంక ముసుగులో గుద్దులాట అనవసరం! మనసు విప్పి చెప్పేయాలి. ఆ తరువాత ఆమె ఇష్టం!
"చెప్పెయ్యనా?"
"అనేగా అడిగేది?"
"నువ్వే!"
ఆమె ఉలిక్కిపడింది. అంతవరకూ నవ్వుతోన్న ఆమె మొఖంలో నవ్వు మాయమయింది.

సోఫాలో వెనక్కు వాలిపోయి కిందకు చూడసాగింది.
హఠాత్తుగా పెద్దఎత్తున వర్షం మొదలయ్యింది. మరుక్షణం కరెంట్ పోయింది.అంతా అంధకారం!
"నర్సయ్యా!" గట్టిగా పిలిచాడు రావ్
"సార్-" లోపల్నుంచే జవాబిచ్చాడతను
"కాండిల్స్ వెలిగించు."
"వెలిగిస్తున్నా సార్-"
మరో నిమిషం తర్వాత కాండిల్స్, ఓ దీపం వెలిగించుకొచ్చి హాల్లో పెట్టాడతను.
వర్షం విసురు ఎక్కువయిపోయిందిప్పుడు.
"అయ్యో-అమ్మా, నాన్నా వాళ్ళింట్లోనే ఉండి పోయారో ఏమో-" స్వగతంగా అంది చంద్రకళ
"వాళ్ళకు ఫోన్ ఉందా" అడిగాడు రావ్.
"ఉండే ఉంటుంది-"
"అయితే డైరెక్టరీ చూసి ఫోన్‌చెయ్-"
ఆమె డైరెక్టరీ అందుకుని దీపం వెలుగులోకి వెళ్ళి నెంబర్ వెతికి డయల్ చేసింది.
"హలో! నేను చంద్రకళని మాట్లాడుతున్నాను-" రావ్ లేచి అటూ ఇటూ పచార్లు చేయసాగాడు.
ఆమెతో తన మనసులోని విషయం చెప్పాక ఇప్పుడు మనశ్శాంతిగా ఉంది. ఆమె అంగీకరించకపోయినా ఫర్వాలేదు.
కానీ ఆ విషయం లోపల దాచుకోవడంవల్ల చాలా ఇబ్బందిగా ఉందింతసేపూ!
అయితే ఇప్పుడామె ముఖంలోకి చూడలేకపోతున్నాడు. మాట్లాడాలన్నా ఏదోగానే ఉంది.

చంద్రకళ ఫోన్‌లో మాట్లాడివచ్చి సోఫాలో కూర్చుంది మళ్ళీ.
"నాన్నా, అమ్మా అక్కడే ఉన్నారట ఈ గాలీ వానకు భయపడి-రేపొద్దున్న వస్తామంటున్నారు-"
"అదే మంచిది-" అన్నాడతను. "గాలి మరీ ఎక్కువయిపోయింది. ఎలక్ట్రిక్ పోల్స్, చెట్లూకూలి రోడ్లు బ్లాక్‌అయ్యే అవకాశం ఉంది-"
ఇద్దరూ నిశ్శబ్దంగా ఉండిపోయారు కొద్దిక్షణాలు. రావ్ భరించలేక పోతున్నాడా నిశ్శబ్దాన్ని.
ఆమె మనసులో ఆలోచనలేమిటో తెలీటం లేదు. ఆమెకు కోపం వచ్చిందా, లేక తన మాటలు పరిహాసంగా భావించిందా? ఏం ఆలోచిస్తోందో తెలుసుకోవాలి.
గాలి ఉండుండి విపరీతమయిన వేగంతో వీయడం వినబడుతూనే ఉంది.....గుండె అదిరిపోయే గాలి!



"చంద్రా!" పచార్లుచేస్తూనే పిలిచాడతను.
"ఊఁ!"
"నేనన్నమాటకు-కోపం రాలేదుగదా?"
ఆమె మాట్లాడలేదు. లేచి కిటికీ దగ్గర నిలబడి అద్దాల్లోనుంచి బయటి తుఫాను భీభత్సం చూడసాగింది.
"మాట్లాడవేం చంద్రా?"
"ఇంకో విషయమేదయినా మాట్లాడకూడదూ?"అతనివేపు చూడకుండానే అందామె.
సరిగ్గా అప్పుడే ఫోన్ మోగింది. రావ్ రిసీవర్ అందుకున్నాడు.
"రావ్ హియర్-"
"గుడీవినింగ్ సర్! నేను డెప్యూటీ కంట్రోలర్ గణేష్‌ను మాట్లాడుతున్నాను సార్!"
"ఎనీ ట్రబుల్?"
"యస్సార్! సింగరాయకొండ, ఉలవపాడులమధ్య పట్టాలమీద నీళ్ళు ఓవర్‌ఫ్లో అవుతున్నాయట! సింగరాయకొండ స్టేషన్‌మాస్టర్ చెప్తున్నాడు-"
రావ్‌లో ఆందోళన మొదలయింది. తన్ను చంద్రకళ వ్యవహారంలో మునిగిపోయి మిగతా ప్రపంచాన్నే మర్చిపోయాడు.
సైక్లోన్ ప్రభావం అప్పుడే కనబడుతోందన్నమాట! తను వెంటనే కంట్రోల్ ఆఫీస్ చేరుకోవడం మంచిది. రాత్రానాను గాలివేగం హెచ్చిందంటే తను ఇంట్లో నుంచి బయటకు అడుగుపెట్టటమే కష్టమయిపోతుంది.
"గణేష్! ఈ విషయం వెంటనే డి.ఇ.యస్. (డివిజనల్ ఇంజనీర్)కి తెలియజేయ్! సీనియర్ డి.వో.యస్.(డివిజనల్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్) ఎక్కడున్నారు?"
"కంట్రోల్ ఫోన్లో మాట్లాడుతున్నారు సార్!"

"ఓ.కే! ఇప్పుడు ఆ రెండుస్టేషన్ల దగ్గర ట్రైన్స్ ఏమయినా ఆగి ఉన్నాయా?
"ఆయిల్‌టాంక్ స్పెషల్ ఉలవలపాడు వస్తోంది-ఇటుపక్క కోల్‌బ్లాక్ సింగరాయ కొండలో ఆపారు-"
"ఆల్‌రైట్! నేనిప్పుడే వస్తున్నాను-" అనేసి ఫోన్ పెట్టేశాడతను.
"ఎక్కడికి?" అడిగింది చంద్రకళ ఆశ్చర్యంగా.
"ఆఫీస్‌కెళ్ళాలి!"
"ఇంత గాలీ వానలోనా?"
"ఇప్పుడే మా అవసరం ఎక్కువ! ట్రైన్ సర్వీసెస్ మేము కంట్రోల్ ఆఫీస్‌లో ఉండి రెగ్యులేట్ చేసుకోపోతే-చాలా గొడవలు జరిగిపోతాయ్!..." అంటూ తన గదిలోకెళ్ళి డ్రెస్‌మార్చుకుని వచ్చాడతను.
అప్పుడుగానీ అతనికి గుర్తురాలేదు. తన కారులో సుస్మిత సినిమా కెళ్ళింది.
అతని గుండెలు ఒక్కసారిగా వేగంగా కొట్టుకోసాగినయ్. సుస్మిత సంగతే మర్చిపోయాడు తను. ఈ గాలీ వానలో ఇంటికెలా చేరుకుంటుంది? ఈ వాతావరణంలో కారు డ్రైవ్‌చేయడం చాలా కష్టం! అలాంటి రిస్క్ తనకిష్టంలేదు కూడా!
టైమ్ చూచుకున్నాడతను! ఎనిమిదిన్నర! సరిగ్గా సినిమా వదిలే టైమయింది.
త్వరత్వరగా లీలామహల్‌కి ఫోన్ చేశాడతను.
కానీ ఎన్నిసార్లు ప్రయత్నించినా రింగ్ అవకపోయే సరికి అసిస్టెన్స్‌కి రింగ్ చేశాడు.
"ఆ ఎక్సేంజ్ అవుటాఫ్ ఆర్డర్ సర్..." అంది ఆపరేటర్.
"సుస్మిత ఇంటికి రావటం కష్టమవుతుందేమో-" అంది చంద్రకళ.
"అవును! నేనూ అదే ఆలోచిస్తున్నాను-"
"పోనీ నువ్వే హాలుకెళ్ళి తీసుకురాకూడదూ?"
"నేను ముందు కంట్రోల్ ఆఫీస్‌కి వెళ్ళాలి చంద్రా! అక్కడకెళ్ళాక నీకు ఫోన్ చేస్తాను. ఒక వేళ అప్పటికీ రాకపోతే నేను వెళ్ళడమో, ఎవరయినా పంపడమో చేస్తాను-"
అతను కంట్రోల్ ఆఫీస్‌కి ఫోన్ చేసి స్టాఫ్ కార్ పంపమని చెప్పాడు.
పది నిమిషాల్లో వచ్చింది కారు,
రెయిన్‌కోట్ తొడుక్కుని బయల్దేరాడతను.
"మళ్ళీ ఎన్ని గంటల కొస్తావ్?" అడిగింది చంద్రకళ అతని వెనుకే తలుపు దగ్గర కొచ్చి
"బహుశా పన్నెండో ఒంటిగంటో అవ్వచ్చు-"
"అమ్మో! అంత వరకూ ఒక్కర్తెనూ ఉండాలా?"
"ఏం ఫరవాలేదు. తోడు కావాలంటే నర్సయ్య భార్యను పిలిపించుకో-"
"సరే..."



రావ్ తలుపు తెరిచే సరికి గాలితో పాటు వర్షపు జల్లు కూడా విసురుగా లోపలకు జొరబడింది.
తక్కున బయటికొచ్చి ఆమెను తలుపు మూసుకోమనిచెప్పి, కార్లో కూర్చున్నాడతను.
కారు నెమ్మదిగా రోడ్డుమీదకొచ్చింది. అంతా కటిక చీకటి!
ఎదురుగ్గా ఏమీ కనబడడం లేదు. రోడ్డుమీద నీళ్ళు ప్రవాహంలా నిండిపోయాయ్.
గాలివేగానికి వర్షం జల్లు ఉయ్యాలలా ఊగుతోంది.
కారు అతి నెమ్మదిగా నడుపుతున్నాడు డ్రైవర్. రోడ్డంతా నిర్మానుష్యంగా ఉంది.
ఉండుండి ఓ కారు కనబడుతోంది ఎదురువస్తూ. రావ్‌కి కొంచెం ధైర్యం వచ్చింది.
సుస్మితను ఇంటికి తీసుకొస్తూండి ఉంటాడు విలియమ్స్. కారు ఇంచుమించుగా నడుస్తున్న వేగంతో రావాలి గనుక ఎక్కువ టైమే పట్టవచ్చు.
కారు కంట్రోల్ ఆఫీస్ చేరుకుంది.
లోపలకు వెళ్ళగానే కోటు ఓ కుర్చీమీద పడేసి గ్లాస్ చాంబర్‌లోకెళ్ళి కూర్చున్నాడతను.
సీనియర్ డి.వో.యస్ మహీధర్ కూడా అక్కడికి చేరుకుని రావ్‌ని విష్ చేశాడు.
"యస్ మహీధర్! ఎలా వుంది పరిస్థితి?"
"డివిజనంతా సైక్లోనిక్ ఎఫెక్ట్ వుందండీ! హెవీ విండ్స్, హెవీ రెయిన్- చాలా చోట్ల కమ్యూనికేషన్స్ పోయినయ్- కంట్రోల్ ఫోన్స్ కూడా కొన్ని స్టేషన్ల వరకే పని చేస్తున్నాయ్......"
రావ్‌కి అర్థమయి పోయింది.
సైక్లోన్ ఉధృతం చాలా ఎక్కువగానే ఉంది, మొదలయిన కొద్ది గంటలకే పరిస్థితి ఇలా ఉంటే, తెల్లారేసరికి నానా బీభత్సం జరిగి పోతుంది. అంటే మరో రెండు మూడు రోజుల వరకూ తనసలు ఇంటి మొఖం చూచేందుకు కూడా వీలుండదు.
అతనికి చికాకు కలిగింది.
ఏమిటీ నాన్సెన్స్? ఇవాళ తన జీవితంలో చాలా ముఖ్యమయిన రోజు. తన జీవితం ఓ దారిన పడబోయే.రోజుచంద్రకళ రావడం, అంతవరకూ తిరిగి పెళ్ళిచేసుకోకూడదనుకున్న తను హఠాత్తుగా ఆమె అందానికి దాసుడయి పోవడం, పెళ్ళి చేసుకోవాలను కోవడం- ఆమెతో తన మనసులోని సంఘర్షణనంతా తెలీచేయాలను కోవడం-
ఇంత ప్రాముఖ్యత ఉన్న ఈరోజే సైక్లోన్ రావాలా? ఈరోజే తనను ఇంటి దగ్గర ఉండనీకుండా ఇక్కడికి తరిమేయాలా?
"సింగరాయకొండ- ఉలవపాడు' ట్రాక్ పొజిషనేమిటి?" ఆలోచనల్లో నుంచి బలవంతంగా బయటపడి మహీధర్‌ని అడిగాడతను.
"అటూఇటూ గూడ్స్ ట్రైన్స్ రేగ్యులేట్ అయి వున్నాయిసార్! వాటర్ ఫ్లో ఇంకా ఎక్కువయిందట!"
"వేరీజ్ డి. ఇ. యన్.?"



"కంట్రోల్ ఫోన్లో పి. డబ్ల్యూ. ఐ. తో మాట్లాడుతున్నారు-"
డిప్యూటీ కంట్రోలర్ హడావుడిగా వచ్చాడు ఛాంబర్‌లోకి.
"సార్!"
"యస్?"
"మనుటోలు - వెంకటాచలం స్టేషన్ల మధ్య టోటల్ ఇంటరప్షన్ ఆఫ్ కమ్యూనికేషన్స్ అయింది-"
మహీధర్ రెండు చేతుల్తో తల పట్టుకున్నాడు. ఆస్టేషన్లు గూడూరుకు దగ్గరగా ఉన్నాయ్.
"మనకు వెంకటాచలం దొరుకు తుందా?" అడిగాడు రావ్.
"దొరుకుతుందిసార్!"
"అక్కడలైన్ క్లియర్ కోసం ట్రైనేమయినా ఆగి ఉందా?"
"జనతా ఎక్స్‌ప్రెస్ ఇప్పుడే వెంకటాచలం చేరుకుంటోందండీ-"
"మహీధర్!" పిలిచాడతను
"యస్సర్"
"వెంకటాచలం ఏ.ఎస్సెమ్‌తో మాట్లాడి- ఆట్రైన్ పంపించేముందు ట్రాక్ సెక్యూరిటీ గురించి పి. డబ్ల్యూ. అయ్ కన్సల్ట్ చేయమని చెప్పండి!"
"ఓ. కే..." అతను కంట్రోలర్ కాబిన్ వేపు వెళ్ళాడు.
హఠాత్తుగా రావ్‌కి సుస్మిత గుర్తు కొచ్చింది.
వెంటనే ఫోన్ చేశాడు ఇంటికి.
"హలో..." అంది చంద్రకళ.
"సుస్మిత వచ్చిందా చంద్రా?"

''ఇంతవరకూ రాలేదు. నేను సుస్మిత కోసమే ఎదురు చూస్తున్నాను-''
రావ్‌కి ఆందోళన అధిక మయిపోయింది.
తప్పకుండా కారెక్కడో ఆగిపోయి ఉంటుంది. ఇప్పుడేమిటి చేయడం?
హఠాత్తుగా అతనికి ఖాదర్ గుర్తుకొచ్చాడు.
ఖాదర్ తనను తీసుకొచ్చిన స్టాఫ్ కార్ డ్రైవర్.
సుస్మితను వెతకడానికి అతనిని పంపిస్తే?
''ఓ కే చంద్రా! నేను మాస్టాఫ్ కారు పంపిస్తాను లీలా మహల్‌కి...''
''వెంటనే పంపించు. ఇప్పటికే చాలా ఆలస్యం అయిపోయింది-''
''సరే- ఉంటాను-''
''గుడ్‌నైట్-''
''గుడ్‌నైట్-''
ఫోన్ పెట్టేశాడతను.
''రాజయ్యా!'' ప్యూన్‌ని పిలిచాడతను
''యస్సార్!''
''స్టాఫ్ కార్ డ్రైవర్ ఖాదర్‌ని పిలుచుకురా!''
''సరే సార్''
నిమిషంలో ఖాదర్ వచ్చాడక్కడికి.
''ఖాదర్! మాపాప లీలామహల్లో సినిమాకెళ్ళింది. నా కార్లో తీసుకెళ్ళాడు విలియమ్స్. ఇంతవరకూ కారు ఇంటికి చేరుకోలేదు. నువ్వు స్టాఫ్ కార్లో ఓసారి లీలా మహల్ కెళ్ళి ఆమెను తీసుకొస్తావా? ఒకవేళ దోవలో కారు చెడిపోయిందేమోనని అనుమానంగా ఉందినాకు...''
ఖాదర్ మాట్లాడలేదు. నిశ్శబ్దంగా ఉండిపోయాడు.
రావ్ ఆశ్చర్యంగా అతనివేపు చూశాడు. "అలాగే సార్" అనే జవాబుకోసం తను ఎదురుచూస్తున్నాడు. అతనేమీ మాట్లాడడేమిటి మరి?
"వెళ్ళరా త్వరగా! నిలబడ్డావెందుకు." అసహనంగా అన్నాడు రావ్.
"సారీసార్! ఇది అఫీషియల్ పనికాదు! నేను వెళ్ళను-"
రావ్ ఉలిక్కి పడ్డాడు. అతనికి కోపం, ఆశ్చర్యం రెండూ కలిగినయ్. ఆఫ్టరాల్ ఓ స్టాఫ్ కార్ డ్రైవర్-డివిజన్ కంతటికీ పెద్ద అధికారి అయిన తనను ధిక్కరించడమా? అంతే కాదు! "ఇది అఫీషియల్ పనికాదు" అన్న మాట తనను ఎంతో అవమానె పరిచేదిగాకూడా ఉంది. ఇంతవరకూ ఎప్పుడూ ఎవరూ తనకిలాంటి సమాధానం చెప్పలేదు.
"ఒసీ! అయితే నువ్వు అఫీషియల్ పనే చేస్తావన్న మాట!- ఓకే! నువ్వింక వెళ్ళవచ్చు--" కోపం అణచుకుంటూ అన్నాడు రావ్.
అతను బయటికి వెళ్ళిపోయాడు.


"హలో-గుడీవినింగ్ సర్..." అంటూ ఛాంబర్‌కి వచ్చాడు డివిజనల్ ఇంజనీర్ రాధాకృష్ణ.
"గుడీవినింగ్! మీ జీప్ కాసేపు స్పేర్ చేస్తారా?" అడిగాడు రావ్
"బై ఆల్ మీన్స్!"
"అయితే జీప్ డ్రైవర్ని పిలిపించండి.!"
జీప్‌డ్రైవర్ వచ్చి చేతులు కట్టుకుని వినయంగా నిలబడ్డాడు.
"నీ పేరేమిటి?" అడిగాడు రావ్
"కన్నారావ్ సర్—"
"నువ్ అర్జంటుగా లీలా మహల్ కెళ్ళి రావాలోయ్. లీలామహల్ దగ్గర గానీ, లేక దోవలో గానీ నా కారు కనబడుతుందేమో చూచి ఒకవేళ కారుకేమయినా ట్రబులుంటే మా బేబీని జీప్‌లో ఇంటికి తీసుకొచ్చే సెయ్. సరేనా?"
"ఈ గాలీ వానలో ఇప్పుడు డ్రైవ్ చేయటం కష్టం సార్! బంగళానుంచీఇక్కడకి రావడానికే ఇరవయి నిమిషాలు పట్టిందిప్పుడు-"
"ఫరవాలేదు. ఎంత టైమయినా తీసుకో! కానీ వెళ్ళిరావాలి..."
"నేను వెళ్ళలేను సార్! నా ప్రాణానికి కూడా రిస్క్- ఇప్పుడు డ్రైవ్ చేయడం-"
రావ్ నివ్వెరపోయాడు. ఏం మాట్లాడ్డానికీ తోచలేదు. ఎర్రబారిన మొఖంతో డి.ఇ.యన్ రాధాకృష్ణవేపు చూశాడు.
రాధాకృష్ణ డ్రైవర్తో అనునయంగా మాట్లాడ సాగాడు.
"కన్నారావ్! అక్కడికి వెళ్లడం కొంచెం రిస్కీలే అనుకో! అయినా పాపం ఆ చిన్నపిల్ల ఏం అవస్థలు పడుతుందో తెలీదుకదా! ఎలాగోలా వెళ్ళిరా!"
"ఇప్పుడు మీ పాపకోసం నేను రిస్క్ తీసుకుంటాను సార్! నా కేదయినా జరిగితే నా ఫామిలీని పోషించే రిస్క్ ఎవరు తీసుకుంటారు?"
"డి.ఆర్.ఎమ్ గారిపనే కదుట్రా ఇది! ఆయన తల్చుకుంటే ఏంకాదు?"
"ఎవరు తల్చుకున్నా ఏమీకాదు సార్! వాళ్ళు ముష్టెత్తుకోవలసిందే!
ఆన్ డ్యూటీలో దెబ్బ తగుల్తే నే వర్కర్‌కి దిక్కులేదు సార్! కాంపెన్సేషన్‌కీ, మరో తేలిక ఉద్యోగానికీ తిరిగి తిరిగి అడుక్కుతినే పరిస్థితి వచ్చినా ఎవరూ పట్టించుకోరు. ఇప్పుడిక నాలాంటి వాడి నెవరు పట్టించుకుంటారు? ఈ ఆఫీస్ మనింటిదగ్గర కాబట్టి ఇక్కడి కయినా బండి తీసుకొచ్చాను-"
వాళ్ల జవాబు కోసం కూడా ఎదురు చూడకుండా అక్కడినుంచి వెళ్ళి పోయాడతను.
రాధాకృష్ణ జేవురించిన మొఖంతో రావ్‌వేపు చూసి "సారీసార్! ఈ వెధవకు బాగా పొగరెక్కువయింది" అన్నాడు నొచ్చుకుంటూ
"దట్సాల్‌రైట్!" అన్నాడు రావ్. "ఎవరి ప్రాణభయం వాళ్ళది!"
డెప్యూటీ కంట్రోలర్ గణేష్ హడావుడిగా వచ్చాడు.
"సార్! మీ కారుడ్రైవర్ విలియమ్స్ ఫోన్లో ఉన్నాడు-మాట్లాడతారా?"

రావ్ ఒక్కఉదుటున లేచి ఛాంబర్ బయటకు పరుగెత్తి ఫోన్ అందుకున్నాడు...
"ఎక్కడనుంచి మాట్లాడుతున్నావ్ విలియమ్స్?" ఆదుర్దాగా అడిగాడతను.
"గవర్నరుపేటనుంచండీ! కారుకి ఇక్కడే సెంటర్‌దగ్గర యాక్సిడెంట్ అయిందీ—"
రావ్ గుండెలు ఝల్లుమన్నాయ్.
"ఆఁ! యాక్సిడెంటా? సుస్మిత ఎలావుంది?"
"బాగానే ఉన్నారు సార్! దెబ్బలేమీ తగల్లేదు...కానీ భయపడి ఏడుస్తున్నారు. కారులోనే ఉన్నాం ఇద్దరం! గాలీ వానా మరీ ఎక్కువగా ఉన్నాయ్-మీరు ఏదయినా ఏర్పాటు చేస్తే బాగుంటుంది..."
"కారెక్కడ ఉందిప్పుడు?"
"బ్రిడ్జిదగ్గర...!"
"సరే—నేనిప్పుడే వస్తున్నాను..."
రావ్ ఫోన్ పెట్టేసి మళ్ళీ ఛాంబర్‌లో కొచ్చాడు.
"హైదరాబాద్, మెడ్రాస్ ఎక్స్‌ప్రెస్ కొండపల్లి దాటుతోంది! విజయవాడలో రెగ్యులేట్ చేద్దామంటారా?" హడావుడిగా వస్తూ అడిగాడు మహీధర్.
"ఇంకా అనుమానమేమిటి? డోంట్ స్టార్ట్ ఎనీ ట్రైన్ ఫ్రమ్ విజయవాడ!"
మహీధర్ టేబిల్ మీదున్న ఫోన్‌తీసి విజయవాడ స్టేషన్‌మాస్టర్‌కి డయల్ చేశాడు.
"హలో—సీనియర్ డి.వో.యస్. హియర్! ఎవరు మాట్లాడుతున్నారు?"

"గుడీవినింగ్ సర్! నేను ఏ ఎస్సెమ్ వెంకటేశ్వర్రావుని మాట్లాడుతున్నాను!"
"సిగ్నల్స్, ట్రాక్స్ కండిషన్ ఎలావుంది? ఎనీ ప్రాబ్లెమ్?"
"కొన్ని ట్రాక్స్ ఫెయిలయ్యాయ్ సార్! అందుకని సిగ్నల్ సరిగ్గా ఆపరేట్ కావటం లేదు..."
"ఎస్ అండ్ టీ (సిగ్నల్ అండ్ టెలీ కమ్యూనికేషన్) స్టాఫ్ ఎటెండ్ అవుతున్నారా?"
"ఉన్నారు గానీ వాటర్ యార్డంతా నిండి పోవటం వల్ల ఏమీ చేయలేక పోతున్నారండీ!"
"ఆల్ రైట్! నైట్‌కి మద్రాస్ డైరక్షన్ ట్రైన్సన్నీ ఇక్కడే రెగ్యులేట్ చేయాలని డిసైడ్ చేశాము. కనుక కన్వీనియెంట్ ప్లాట్‌ఫారమ్స్ మీద వాటిని ఎడ్మిట్ చేయండి...."
"అలాగే సార్..."
"డోంట్ స్టార్ట్ ఎనీ ట్రయిన్ వితవుట్ మై పర్మిషన్!"
"ఓ. కే. సార్!"
"ఇంకో విషయం- ట్రైన్స్ ఇక్కడ రెగ్యులేట్ అవుతున్న విషయం తరచుగా ఎనౌన్స్ చేయించు."
"అలాగే సార్...."
ఫోన్ పెట్టి కూర్చున్నాడు మహీధర్.
"మహీధర్!" పిలిచాడు రావ్
"యస్సార్!"
"స్టేషన్ సూపరింటెండెంట్‌కి ఫోన్ చేసి వెంటనే స్టేషన్‌కెళ్లమని చెప్పండి!"
మహీధర్ ఎస్.ఎస్ ఇంటికి రింగ్ చేశాడు.
"హలో! సీనియర్ డి.ఓ.యస్ స్పీకింగ్!...."
"గుడీవినింగ్ సర్.." కంగారుగా అన్నాడు రంగనాయకులు
"గుడీవినింగ్ రంగనాయకులూ! వెంటనే స్టేషన్‌కెళ్ళాలి నువ్వు! చాలా ట్రైన్స్ రెగ్యులేట్ అవబోతున్నాయ్- సైక్లోన్ తగ్గే వరకూ!"
"ఆల్ రైట్ సర్...!"
రావ్ ధ్యాస అంతా సుస్మితమీదే ఉంది. ఆమెనెలా రక్షించుకోవడం?!

(ఇంకా వుంది)

Edited & Published by V. Leelavathy Raghavaiah at 1-8-519/11 Chikkadapalli, Hyd-20. & Printed by P. Ramakrishna at Raghava Printers 1-8-4/1/1, Chikkadapalli, Hyderabad-20.


JYOTI MARCH '84 H/S 7
With a new exclusive Super Silky finish
VIMAL
A RELIANCE PRODUCT
Mudra/RTV 1524 TEL
స్త్రీ మనోభావాలకు అందమైన భాషలు ఎన్నెన్నో.
చీరలు
జార్జెట్ • షిఫాన్